WWW.nindam.co.in
తెలుగు దినపత్రిక
నినాదం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం, ఆగస్టు 25, 2024 | సంపుటి - 20 | సంచిక 345 | వెల - 6 | పేజీలు - 12
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## మహిళల పట్ల యధాలాపంగా వ్యాఖ్యలు



- ఇప్పటికే విచారం వ్యక్తం చేస్తూ ప్రకటన
- మహిళా కమిషన్ ముందు హాజరైన కెటిఆర్
- రాష్ట్రంలో మహిళల సమస్యలపై కమిషన్‌కు ఫిర్యాదు
- రాఖీలు కట్టి పెద్ద మనసు చాటుకున్న మహిళా కమిషన్ సభ్యులు

02

# హడలెత్తిస్తున్న హైడ్రా

## అక్రమార్కుల గుండెల్లో దడ

- హైడ్రా కూల్చివేతల్లో అతిపెద్దది ఎన్ కన్వెన్షన్..
- అది పట్టాభూమి అంటూ నటుడు నాగార్జున వాదన

**శేరిలింగంపల్లి, ఆగస్టు 24(నినాదం):**

ఎన్ కన్వెన్షన్ పై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. గత కొన్నేళ్లుగా ఈ అక్రమ కట్టడంపై అనేక ఆరోపణలు వచ్చినా ఏ ప్రభుత్వం కూడా చర్యలు తీసుకోలేకపోయింది. అందుకు కారణం ఆయా ప్రభుత్వ నేతలతో నాగార్జునకు ఉన్న సన్నిహిత సంబంధాలే అనే వాదన గట్టిగా వినిపించింది. అయితే తాజాగా హైడ్రా చేపట్టిన కూల్చివేతలో భాగంగా నాగార్జునకు చెందిన కన్వెన్షన్‌పై చర్యలు చేపట్టారు. ఆ వివాదాస్పద కట్టడం వివరాల్లోకి వెళితే..సినీ హీరో నాగార్జున మాదాపూర్ ఖానామెట్ తమ్మిడికుంట చెరువును ఆక్రమించి ఎన్ కన్వెన్షన్ నిర్మించారు అనే ఆరోపణలు అప్పట్లో హరీశ్ రావుతో సహా ఇతర టీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. అయితే ఆ సమయంలో కూల్చివేతకు సిద్ధం కావడంతో పార్టీలోని కీలక నేతతో ఉన్న సన్నిహిత రిలేషన్స్ వల్ల ఆగిపోయిందనే ▶2లో..



### కొన్ని ఏళ్లుగా వివాదం..

మాదాపూర్ ఖానమెట్ సమీపంలోని తమ్మిడి చెరువు వద్ద ఎన్3 రియాల్టీ ఎంటర్ ప్రైజెస్ కింద ఈ ఎన్ కన్వెన్షన్ ను ఏర్పాటు చేశారు. దీనికి టాలీవుడ్ హీరో అక్కినేని నాగార్జున వ్యవస్థాపక భాగ స్వామిగా ఉన్నారు. మొత్తం 10 ఎకరాలలో విస్తీర్ణంలో దీన్ని నిర్మించారు. పిల్లర్లు లేకుండా హై సీలింగ్తో 2–3 వేల మంది కూర్చునేందుకు వీలుగా దీన్ని ఏర్పాటు చేశారు.మెయిన్ హాల్, 300–400 సీట్ల సామర్థ్యంతో డైమండ్ హాల్, 500–750 సీట్ల సామర్థ్యంతో బనయన్ హాల్,ఔట్ డోర్లో ఈవెంట్లు, ప్రీ వెడ్డింగ్, వెడ్డింగ్స్ తో పాటు ప్రైవేట్ ఈవెంట్లు చేసుకునేలా అందమైన లాన్, అధునాతనమైన కట్టడాలతో సుందరంగా నిర్మించారు.2015 ఆగస్టు 20 నుంచి ఈ హాల్ కార్యకలాపాలు కొనసాతున్నాయి. అయితే ఎస్టీఎల్, బఫర్ జోన్లోని 3 ఎకరాల చెరువు స్థలాన్ని కబ్జా చేసి దీన్ని నిర్మించారనే ఆరోపణలు చాలా కాలంగా ఉన్నాయి.

## ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలపై స్టే

### హైకోర్టును ఆశ్రయించిన నాగార్జున

**హైదరాబాద్:**

టాలీవుడ్ నటుడు నాగార్జుకు సంబంధించిన ఎన్ కన్వెన్షన్ కూల్చివేత వ్యవహారంలో బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలపై తెలంగాణ హైకోర్టు సింగిల్ బెంచ్ స్టే విధించింది. కూల్చివేతలను ఆపేయాలని హైకోర్టు శనివారం నాడు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. గండిపేట ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలోని అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా ఝుళిపిస్తోంది. అక్రమ కట్టాలను నేలమట్టం చేస్తోంది. ఈ క్రమంలోనే తమ్మిడి చెరువును ఆక్రమించి ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను నిర్మించారని ఆరోపణలు, ఫిర్యాదులు వెల్లువెత్తాయి. వీటిని పరిశీలించిన హైడ్రా..శనివారం ఉదయాన్నే ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను నేలమట్టం చేసింది.

2లో..

## పదేళ్ల కాలంలో ఆక్రమణలపై దృష్టి పెట్టాం

- ఆక్రమణ కూల్చివేతలకే హైడ్రా ఏర్పాటు
- ప్రజలు ఆక్రమణల కూల్చివేతలను హర్షిస్తున్నారు
- ఎన్ కన్వెన్షన్ ఘటనపై డిప్యూటీ సీఎం భట్టి



**న్యూఢిల్లీ, నినాదం:**

హైదరాబాద్‌లో హైడ్రా కూల్చివేతలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమర్థించారు. గత కొన్నేళ్లుగా రాజధానిలో చెరువులను, ప్రభుత్వ స్థలాలను కబ్జాలు చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టారని అన్నారు. వీటిని కూల్చేయడం సరైందేనని అంటూ..ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ...హైదరాబాద్ నగరం అంటేనే లేక్స్, రాక్స్ అని.. వీటిని కాపాడుకోవాలంటూ పర్యావరణవేత్తలు పెద్ద ఎత్తున ఆందోళనలు కూడా చేశారన్నారు.

## పని చేయడు.. మర్యాద ఈయడు..

### ప్రజలంటే లెక్కే లేదు

### అక్షింతలు పడినా తీరు మారదాయే

### గోల్లపాడు కార్యదర్శి రూటే సెపరేటు..!



ఖమ్మం రూరల్, ఆగస్టు23(నినాదం):

మండలంలోని గోల్లపాడు కార్యదర్శి ఎవరికీ జవాబుతనంగా ఉండకుండా నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా ఉన్నారు. మండల అధికారులు మందలించినా తీరు మారలేదు. సమస్యలతో కార్యాలయానికి వస్తున్న ప్రజానీకంపై ఈసడింపులు ప్రతిరోజు కనిపిస్తున్నాయి. వయస్సు పైబడిన వారు వచ్చినా మర్యాద పాటించకుండా వారిపై నిర్లక్ష్య ధోరణి కనబరుస్తున్నారని ప్రజలు వాపోతున్నారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఆ గ్రామ కార్యదర్శి స్థానంలో మరో అధికారిని నియమించాలని ప్రజలు కోరుకుంటున్నారు. ▶2లో..



## పూర్తిస్థాయిలో 2లక్షలు మాఫీ చేయాలి

### ఆర్మూర్‌లో రైతుల మహాధర్నా

**నిజామాబాద్, నినాదం:**

ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణాలు మాఫీచేయాలని డిమాండ్ చేస్తూ ఇందూరు రైతాంగం పోరుబాట పట్టింది. ఇచ్చిన మాట ప్రకారం ఆంక్షలు లేకుండా రుణాలు మాఫీ చేయాలంటూ నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో మహాధర్నా నిర్వహిస్తున్నారు. రైతు ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాకు ఆర్మూర్, బాల్కొండ, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ▶▶తరువాయి2లో..

## ప్రజాస్వామ్యానికి సవాలుగా మావోయిస్టుల హింస

### కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా వెల్లడి

**రాయ్‌పుర్, నినాదం:**

మావోయిస్టుల హింస ప్రజాస్వామ్యానికి సవాలుగా మారిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఇప్పటివరకు 17 వేలమంది దీనికి బలయ్యారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే నక్సల్స్ అంతానికి బలమైన, పకడ్బందీ వ్యూహం అవసరమన్నారు. ఈ అంశంపై ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పుర్‌లో శుక్రవారం నిర్వహించిన అంతర్రాష్ట్ర సమన్వయ సమావేశంలో కేంద్ర మంత్రి పాల్గొని మాట్లాడారు. ▶2లో..

### ఇప్పటివరకు 17 వేలమంది తీవ్రవాదానికి బలి






## దేశవ్యాప్తంగా సైబర్ నేరాలతో దోపిడీ

- 36మంది సైబర్ క్రిమినల్స్ పట్టివేత
- ప్రత్యేక ఆపరేషన్ ద్వారా గుజరాత్‌లో అరెస్ట్
- హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, నినాదం:** 02

దేశవ్యాప్తంగా సైబర్ నేరాలకు పాల్పడుతూ ప్రజల నుంచి కోట్లు కొల్లగొట్టిన 36మంది సైబర్ క్రిమినల్స్‌ని అరెస్టు చేసినట్లు హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఏడు బృందాలుగా విడిపోయిన సైబర్ క్రైమ్‌పోలీసులు.. నిందితులను ప్రత్యేక ఆపరేషన్ ద్వారా గుజరాత్‌లో అరెస్టు చేసినట్లు ఆయన వెల్లడిరచారు. వీరంతా అక్కడ్నుంచే అమాయకులను అధిక లాభాల పేరిట మోసం చేస్తున్నట్లు సీపీ పేర్కొన్నారు. దీంతో వల పన్ని నిందితులను అరెస్టు చేసినట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ 36మంది నిందితులపై సుమారు వెయ్యి కేసులు ఉన్నాయి.




## ఎన్ కన్వెన్షన్ తరహాలో ముగ్గురు మంత్రుల ఆక్రమణలు

వాటిని కూడా కూల్చేస్తేనే ప్రజలు హర్షిస్తారు: ▶2లో.. - కెఏ పాల్



# హడలెత్తిస్తున్న హైడ్రా



**మొదటిపేజీ తరువాయి**

వార్తలు వచ్చాయి. సర్వే నెంబరు 37లోని 29.24 ఎకరాలలో తమ్ముడికుంట చెరువు విస్తరించి ఉండేది ఇందులో సుమారుగా 3 ఎకరాలకు పైగా ఎన్ కన్వన్షన్ కోసం ఆక్రమించారు అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ చెరువులో నాగార్జున పెద్ద ఎత్తున కబ్జాలకు పాల్పడి ఎన్ కన్వెన్షన్ నిర్మాణం చేపట్టడం పట్ల సర్వత్రా నిరసనలు వ్యక్తమయ్యాయి. అయితే 3.5 ఎకరాల ఆక్రమిత భూమిలో నిర్మించిన ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేయాలని పలు ఫిర్యాదులు వచ్చాయి.కానీ గత ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని చూసి చూడనట్టు వ్యవహరించింది. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాగానే భూకబ్జాలు, ఆక్రమణలపై దృష్టిపెట్టింది. జీహెచ్ఎంసీ పరిధిలోని ఆక్రమణలపై హైడ్రా కొరడా ఝులిపించింది.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రముఖులు ఆక్రమించిన స్థలాల్లో నిర్మించిన భవనాలు,ఇతర కన్వెన్షన్లపై దృష్టి పెట్టి కూల్చివేసింది. ప్రస్తుతం కూల్చివేతల వ్యవహారం సినీ,రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.గతంలో ఎన్నో ప్రభుత్వాలు నోటీసులు ఇవ్వడం.. చివరకు లాబీయింగ్‌తో లొంగిపోయి వదిలేయడం జరిగింది. కానీ రేవంత్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపడంపై హర్షం వ్యక్తమవుతున్నది.

**రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారిన ఎన్కన్వెన్షన్ వివాదం...**


కన్వెన్షన్ వివాదం రాజకీయాల్లో చాలాకాలంగా దుమారం రేపుతూనే ఉన్నది. వైఎస్సార్ హయాం నుంచి కొనసాగుతున్న 'ఓ వివాదంపై గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోగా రేవంత్ సర్కార్ పాలనలో హైడ్రా అధికారులు ఎన్ కన్వెన్షన్ హాల్ను నేలమట్టం చేశారు. ఇప్పటివరకు చేపట్టిన కూల్చివేతల్లో ఎన్ కన్వెన్షన్ హాల్ అతిపెద్దది కావడం గమనార్హం.అయితె ఈ వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథుకు ఈ నెల 21న లేఖను రాశారు. గూగుల్ మ్యాప్, ఎఫ్ఎల్ ఆధారంగా ఎన్ కన్వెన్షన్ కట్టడం ఆక్రమిత భూమితో కట్టినట్టు ఫిర్యాదులో మంత్రి పేర్కొన్నారు. అలాగే కన్వెన్షన్ అక్రమాలపై చాలా కాలంగా పోరాటం చేస్తున్న 'జనం కోసం' సంస్థ ప్రతినిధి కసిరెడ్డి భాస్కర్ రెడ్డి సైతం రంగనాథ్కు ఫిర్యాదు చేశారు. తమకు అందిన ఫిర్యాదులతో విచారణ జరిపిన హైడ్రా.. తాజాగా అక్కినేని నాగార్జునకు షాక్ ఇచ్చింది. కన్వెన్షన్ సెంటర్పై కొరడా ఝులిపించింది.

**బడా బాబుల రాజభవనం N కన్వెన్షన్...**

హైటెక్ సిటీ సైబర్ టవర్స్ తెలియని వారు ఉండరు. ఆ సైబర్ టవర్స్ ఎదురుగానే ఉంటుంది హీరో నాగార్జున ఎన్ కన్వెన్షన్.. హైటెక్ సిటీ జంక్షన్ లో వేల కోట్ల విలువైన 10 ఎకరాల విస్తర్ణంలో ఉంటుంది హీరో నాగార్జున ఎన్ కన్వెన్షన్.ఇందులో వందలు,వేల కోట్ల డబ్బున్నోళ్ల ఫంక్షన్స్ అన్నీ ఇక్కడే జరుగుతుంటాయి.భారీ ఎత్తున సెట్టింగ్స్ వేస్తూ విలాసవంతమైన వేడుకలకు అడ్డా ఈ ఎన్ కన్వెన్షన్.. మొత్తం 10 ఎకరాల్లో విస్తరించి ఉంది ఈ సెంటర్.. ఇప్పుడు హైడ్రా.. హైదరాబాద్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అండ్ ఎసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ.. తన విశ్వరూపం చూపించింది. 2015 నుంచి ఎన్ కన్వెన్షన్ సెంటర్ ఆక్రమణలో ఉన్న తమ్మిడీకుంట చెరువును రక్షించింది. అసలు ఎన్ కన్వెన్షన్ ఎంత.. ఇందులో నాగార్జున స్థలం ఎంత.. ఆక్రమించింది ఎంత అనేది పూర్తి తెలుసుకుందాం..హీరో నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ మొత్తం 10 ఎకరాల్లో విస్తరించి ఉంది.ఈ 10 ఎకరాల్లో తమ్మిడి కుంట చెరువు ఆక్రమణ భూమి 3.5 ఎకరాలు.ఇందులో ఒక ఎకరా 12 సెంట్లు ( ఎఫ్ టి ఎల్) మరో రెండు ఎకరాలు బఫర్ జోన్. చెరువు భూమి. తమ్మిడి కుంట చెరువు మొత్తం విస్తీర్ణం 29 ఎకరాలు. ఇందులో హీరో నాగార్జున ఆక్రమించింది 3.5 ఎకరాలు. ఇప్పుడు ఆ చెరువు ఆక్రమణలో ఉన్న నిర్మాణాలనే హైడ్రా కూలగొట్టింది.2015లో నాగార్జున ఎన్ కన్వెన్షన్ నిర్మాణం జరిగింది. అప్పటి నుంచి ఈ వివాదం నడుస్తుంది.ఎన్ కన్వెన్షన్.. తమ్మిడి కుంట చెరువు ఏప్ టి యల్ కు 25 మీటర్ల లోనే కట్టారు.. నిబంధనల ప్రకారం 30 మీటర్ల ఎత్తులో ఉండాలి.తమ్మిడికుంట చెరువు ఆక్రమణలో రెండు పెద్ద హాల్స్, ఇతర శాశ్వత నిర్మాణాలు చేపట్టింది ఎన్ కన్వెన్షన్.ఇప్పుడు వాటిని పూర్తిగా నేల మట్టం చేశారు హైడ్రా అధికారులు. అయితే ఇప్పుడు ఎన్ కన్వెన్షన్ పరిధిలో కేవలం 6.5 ఎకరాలు మాత్రమే.

### ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలపై స్టే

అయితే, ఈ అంశంపై ఎన్ కన్వెన్షన్ సెంటర్ భాగస్వామ్య యజమాని అయిన అక్కినేని నాగార్జున తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. పట్టా భూమిలో కన్వెన్షన్ సెంటర్ నిర్మించామని, ఎలాంటి ఆక్రమణలకు పాల్పడలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు నాగార్జున. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా కూల్చివేతలు చేపట్టారని పిటిషన్‌లో పేర్కొన్నారు. 200 మంది పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేసి మరీ కూల్చివేశారన్నారు. 2014లో అప్పటి ఇరిగేషన్, జిహెచ్ఎంసి అధికారులు బిల్డింగ్‌ని కొలుస్తామని హెచ్చరించారని.. ఎఫ్‌టిఎల్‌లో బిల్డింగ్ ఉందని అప్పటి అధికారులు కూల్చేందుకు వచ్చారని గుర్తు చేశారు. అప్పటికి ఇంకా ఎఫ్‌టిఎల్‌ను నోటిఫై చేయలేదు కాబట్టి కూల్చే ముందు నోటీసులు జారీ చేయాలని హైకోర్టు





## పూర్తిస్థాయిలో 2లక్షలు మాఫీ చేయాలి

మామిడిపల్లి రోడ్డుపై బైఠాయించారు. ఎలాంటి షరతులు లేకుండా ఏకకాలంలో రూ.2 లక్షలు రుణమాఫీ మాఫీచేయాలని డిమాండ్ చేస్తున్నారు. తక్షణమే ఎకరానికి రూ.7500 చొప్పున రైతు భరోసా నిధులు విడుదల చేయాలన్నారు. రైతు జేఏసీ నిర్వహిస్తున్న ధర్నాకు బీఆర్ఎస్, బీజేపీ, వామపక్షాలు సంపూర్ణ మద్దతు తెలిపాయి. కాగా, మహాధర్నా నేపథ్యంలో ఆర్మూర్ పట్టణంలో పోలీసులు పెద్ద సంఖ్యలో మోహరించారు. బీఆర్ఎస్‌తోపాటు విపక్షాలకు నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. రైతులు మామిడిపల్లికి రాకుండా ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారు. రైతులు రోడ్లపైకి వస్తే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. ఈ నెల 25 వరకు ఆర్మూర్, బాల్కొండ సెగ్మెంట్లలో ఆంక్షలు విధించారు. ఆర్మూర్ ధర్నాకు భారీగా రైతులు సతరలి వచ్చారు. బిఆర్ఎస్ నేతలు జీవన్ రెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్, వేమలు ప్రశాంత్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ప్రజలకు ఆశలు చూపి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నదని, రైతుబంధు డబ్బులనే రుణమాఫీకి వాడారని, అయినా సంపూర్ణంగా మాఫీ చేయలేదని ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు రైతులంతా బ్యాంకులకు వెళ్లి రుణాలు తీసుకోవాలని, అందరికీ మాఫీ చేస్తామని చెప్పి.. ఇప్పుడేమో నిబంధనల పేరుతో రైతులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు.రైతుధర్నాలో పాల్గొని ఆయన మాట్లాడారు. అమలుకు నోచుకోని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిన రేవంత్ సర్కారుకు ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. రైతు రుణమాఫీకి ఏడున్నర వేలు కోట్లు మాత్రమే విడుదలయ్యాయని, అవి కూడా రైతుబంధు డబ్బులేనని తెలిపారు. రుణమాఫీ విషయంలో సీఎం సంపూర్ణంగా చేశామని చెబితే, ఒక మంత్రి ఏడున్నర వేల కోట్లు అయ్యాయని చెప్పడాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.

## చెరువులోనే ఎన్ కన్వెన్షన్ నిర్మాణం

**నిర్మాణానికి జిహెచ్ఎంసి అనుమతి లేదు**
**స్టే ఉన్నట్లు బుకాయిస్తున్నారు**
**ఇంతకాలం మేనేజ్ చేస్తూ వచ్చారు**
**క్రమబద్దీకరణ యత్నాలను అడ్డుకున్న అధికారులు**
**కూల్చివేతపై స్పందించిన హైడ్రా కమిషనలర్**

హైదరాబాద్:

మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలపై హైడ్రా స్పందించింది. చట్ట ప్రకారమే ఎన్ కన్వెన్షన్‌లోని కట్టడాలను కూల్చివేశామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. ఎన్ కన్వెన్షన్‌పై ఎలాంటి స్టే లేదని.. హైకోర్టులో స్టే ఇచ్చినట్టుగా చెప్తుంది పూర్తిగా అవాస్తవమన్నారు. ఎఫ్టీఎల్‌లో కట్టడాలు ఉన్నందునే కూల్చి వేయడం జరిగిందన్నారు. చెరువుని పూర్తిగా కబ్జా చేసి నిర్మాణాలు చేశారని.. చట్ట ప్రకారమే హైడ్రా వ్యవహరించి కట్టడాలను కూల్చివేసిందని ఆయన వెల్లడిరచారు. కట్టడాలను క్రమబద్ధీ కరించుకునేందుకు ఎన్ కన్వెన్షన్ యాజమాన్యం ప్రయత్నించిందని.. ఎన్ కన్వెన్షన్ రిక్వెస్ట్‌ను అధికారులు గతంలోనే తిరస్కరించారని తెలిపారు. ఎన్ కన్వెన్షన్ పైన ఇప్పటికే లోకాయుక్తతో పాటు హైకోర్టు తీర్పులు ఉన్నాయన్నారు. ఎన్ కన్వెన్షన్‌లో పూర్తిగా అన్ని కట్టడాలను నేలమట్టం చేశామని.. ఎన్ కన్వెన్షన్ ప్రస్తుతం జీరోగా మారిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. ఇదెలా ఉండగా.. తమ్మిడికుంట చెరువు ఖానామెట్ గ్రామం, మాదాపూర్‌లోని ఎఫ్‌టీఎల్‌లో ఉన్న ఆక్రమణలను జీహెచ్ఎంసీ, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు తొలగించారని హైడ్రా ఓ ప్రకటనలో పేర్కొంది.

## ఎన్ కన్వెన్షన్ తరహాలో ముగ్గురు మంత్రుల ఆక్రమణలు

హైదరాబాద్:

హైడ్రా పని తీరుపై ప్రజాశాంతి పార్టీ చీఫ్ కేఏ పాల్ స్పందించారు. ఎన్ కన్వెన్షన్ తరహాలో ముగ్గురు మంత్రుల ఆక్రమణలు జరిపి నిర్మాణాలు చేపట్టారని, వాటిని కూడా కూల్చేయాలని పాల్ అన్నారు. మంచినీటి సరస్సులు, చెరువులను రక్షించేందుకు హైడ్రా ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన కూల్చివేతలను స్వాగతిస్తూనే...పారదర్శకంగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హీరో నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను కూల్చిన తరహాలోనే.. ఎంతటి వారినైనా వదలకుండా అక్రమ కట్టడాలను నేలమట్టం చేయాలన్నారు. తన, మన బేధం లేకుండా చెరువులను రక్షించినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.. కాంగ్రెస్ ప్రభుత్వంలో కొనసాగుతున్న ముగ్గురు మంత్రులు కూడా ఎన్ కన్వెన్షన్ తరహాలోనే చెరువులను కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టారని.. వారివి కూడా కూల్చివేయాలని డిమాండ్ చేశారు. ఇందుకు ప్రభుత్వానికి నెల రోజులు టైం ఇస్తున్నామని కూల్చివేతలు జరపకపోతే తానే స్వయంగా హైకోర్టును ఆశ్రయించి కూల్చివేతలు జరిగేలా చూస్తారని కీలక వ్యాఖ్యలు చేశారు.

# పని చేయడు.. మర్యాద ఈయడు..

**మొదటిపేజీ తరువాయి**

గ్రామ కార్యదర్శులే ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటారు. అలాంటి గ్రామ కార్యదర్శులు ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలతో పాటు ప్రజా సమస్యలను పరిష్కరించవలసి ఉంటుంది. కానీ ఖమ్మం రూరల్ మండలం గోళ్ళపాడు కార్యదర్శి అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ నా రూటే సప "రేటు" అంటూ వ్యవహరిస్తున్నారు. ఇతనిపై అనేక ఫిర్యాదులు రావడంతో మండల అధికారులు మందలింపు ధరణితో అక్షింతలు వేశారు. అయినప్పటికీ ఆ కార్యదర్శి తీరు మారలేదు. గ్రామంలో ఉన్న సమస్యలు చెప్పుకోవడానికి స్థానిక ప్రజలు కార్యాలయానికి వస్తే కనీసం సమస్యను కూడా వినకుండా తిప్పి పంపిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఈ కోవలోనే వయస్సు పైబడిన వ్యక్తులు సైతం తమ సమస్య కోసం వస్తే కనీసం వారి వయసుకు కూడా గౌరవం ఇవ్వకుండా, నిలబడి సమస్యలను చెప్పుకోవాల్సిన దుస్థితి ఈ పంచాయతీ కార్యాలయంలో కనిపిస్తుంది. ఇది ఇలా ఉండగా ప్రభుత్వ ఫలాలను కూడా ప్రజలకు అందించే విధంగా చర్యలు చేపట్టకపోవడం శోచనీయం . గ్రామ కార్యదర్శి స్థానికంగా ఉండాలని ఆదేశాలు ఉన్నప్పటికీ ఈ సారు ఉదయం 11 తర్వాతనే కార్యాలయానికి వచ్చి మమ అనిపించి మండల కార్యాలయానికి వెళ్లాలనే సాకుతో కార్యాలయానికి తాళాలు వేస్తారు. ఇది ఇలా నిత్య ప్రక్రియగా మారుతోంది. ఆయన వ్యవహార శైలి మారకపోవడంతో మాజీ ప్రజా ప్రతినిధులు తలలు పట్టుకుంటున్నారు.

### తీరు మారని గ్రామ కార్యదర్శులు

మండలంలో గ్రామ కార్యదర్శుల తీరు సరిగ్గా లేదని స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి స్వయంగా తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన మంత్రి ఆగమేఘాల మీద నెలరోజుల క్రితం గ్రామ కార్యదర్శులతో సమీక్షా సమావేశాన్ని డిపిఓ ( జిల్లా పంచాయతీ రాజ్ అధికారి) తో నిర్వహించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న 8 మంది గ్రామ కార్యదర్శులను ఆ సమావేశంలోనే బదిలీ వేటు వేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కోవలోనే మరి కొంతమంది గ్రామ కార్యదర్శులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై కూడా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అయినప్పటికీ అదే బాటలో కార్యదర్శులు కొనసాగుతున్నారు ముఖ్యంగా గొళ్ళపాడు కార్యదర్శి అందులో తక్కువేమీ కాదు. అధికారులు ఎన్నోసార్లు మందలించినా ఆయన తీరు మారకపోవడం ప్రజలకు శాపంగా మారింది. ఓ మాజీ ప్రజా ప్రతినిధికి ఈ కార్యదర్శికి సత్సంబంధాలు ఎక్కువగా ఉండడంతో 'నన్ను ఎవరు ఏమీ చేయలేరు' అనే తీరుతో వ్యవహరిస్తూ ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తున్నారు. ఇలాంటి కార్యదర్శిపై మండల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



## పదేళ్ల కాలంలో ఆక్రమణలపై దృష్టి పెట్టాం



చెరువులను ఆక్రమించి నిర్మాణాలు చేయడం వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. చెరువులు ఏవీ ఆక్రమణకు గురికాకుండా పరిరక్షించడం కోసం ఏర్పాటు చేసిందే హైడ్రా అని చెప్పుకొచ్చారు. దీన్ని ప్రజలందరూ ఆహ్వానిస్తున్నారన్నారు. ప్రతి పనికి నోటీసులు ఇచ్చి ఆపై చర్యలు తీసుకుంటున్నారన్నారు. బఫర్ జోన్‌లో కాదు, నేరుగా చెరువులోనే కట్టిన నిర్మాణాలను కూల్చేస్తున్నారన్నారు. సాటిలైట్ ఫోటోల ద్వారా విభజనకు ముందు, విభజన తర్వాత ఈ 10 ఏళ్లలో చెరువులు ఎంత మేర ఆక్రమణకు గురయ్యాయి తెలుసుకుంటున్నామని తెలిపారు. రిమోట్ సెన్సింగ్ సాటిలైట్ ఫోటోలను తీసి, అంతకుముందు ఎన్ని చెరువులు ఉండేవి, ఇప్పుడు ఎన్ని ఉన్నాయి అన్నది ప్రజల ముందు పెడతామన్నారు. చట్ట ప్రకారం, చట్టానికి లోబడి మాత్రమే చర్యలు చేపడతున్నామన్నారు. అన్నీ లెక్కలతో సహా ప్రజల ముందు పెడతామన్నారు. ప్రజల ఆస్తులను కాపాడడం ప్రభుత్వ బాధ్యత అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## ప్రజాస్వామ్యానికి సవాలుగా మావోయిస్టుల హింస



ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్రలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 2004`14 వ్యవధితో పోలిస్తే 2014`24 మధ్యకాలంలో నక్సల్స్ సంబంధిత ఘటనల్లో 53 శాతం తగ్గుదల నమోదైనట్లు కేంద్రమంత్రి తెలిపారు. 2026 మార్చి నాటికి వామపక్ష తీవ్రవాదం నుంచి దేశాన్ని విముక్తి చేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు కేంద్రం కృషి చేస్తోందన్నారు. ఏకకాలంలో భద్రతా కార్యకలాపాలు, అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్ఐఏ, ఈడీ వంటి కేంద్ర సంస్థలు మావోయిస్టు హింస నిర్మూలనకు కృషి చేస్తున్నాయని తెలిపారు.

## దేశవ్యాప్తంగా సైబర్ నేరాలతో దోపిడీ

తెలంగాణ వ్యాప్తంగా వీరిపై సుమారు 150కేసులు ఉన్నాయి. వీటిలో హైదరాబాద్ పరిధిలో 20కేసులు నమోదు అయ్యాయి. ఈ 20 కేసుల్లోనే వీరు సుమారు రూ.12కోట్లకు పైగా ఫ్రాడ్ చేశారు. వీరు దోచుకున్న నగదులో ఇప్పటికే రూ. 4.4 కోట్లు ఫ్రీజ్ చేశాం. ఫ్రీజ్ చేసిన డబ్బులో రూ.1.5కోట్లు బాధితులకు తిరిగి ఇచ్చాం. వీరిని అరెస్టు చేసిన సమయంలో నిందితుల నుంచి రూ.38లక్షలు, బంగారం, ల్యాప్ ట్యాప్స్, బ్యాంక్ చెక్ బుక్స్, పాస్ బుక్స్ సీజ్ చేశాం. సెల్ కంపెనీలకు చెందిన నకిలీ స్టాంపులనూ సీజ్ చేశాం.హైదరాబాద్ నగరంలో ట్రేడిరగ్ పేరిట మోసాలు చేసిన ముగ్గురిని అరెస్టు చేశాం. కనాని, నికుంజ్ సహా కిషోర్ భాయ్ అనే చార్టెడ్ అకౌంటెంట్‌ని అదుపులోకి తీసుకున్నాం. ముందుగా నిందితులు మోతీలాల్ ఓస్వాల్ సెక్యూరిటీ పేరుతో టెలిగ్రాంలో లింక్ సెండ్ చేస్తారు. అందులో ఇన్వెస్ట్మెంట్, ట్రేడిరగ్ చేస్తే లాభాలు వస్తాయని నమ్మించి మోసం చేస్తు?న్నారు. రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగిని ట్రేడిరగ్ పేరుతో నమ్మించి రూ.61లక్షలు కాజేశారు. బాధితుడు డబ్బులు పంపిన అకౌంట్ ఆధారంగా దర్యాప్తు చేశాం. ఈ ముగ్గురిపై 142ఫిర్యాదులు ఔఅఖీఖలో నమోదు అయినట్లు గుర్తించాం. వీరిని అరెస్టు చేసి మొబైల్, బ్యాంక్ డెబిట్ కార్డ్స్, పాస్ బుక్ స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడిరచారు. మరో కేసులో నిందితులు ఫెడ్ ఎక్స్ పేరిట మోసాలకు పాల్పడ్డారు. ఈ మోసంలో బాధితులను రకరకాలుగా బెదిరించి డబ్బులు వసూలు చేశారు. నగరానికి చెందిన వృద్ధురాలైన డాక్టర్‌ని నిందితులు మోసం చేశారు. మనీ ల్యాండరింగ్ కేసు నమోదు చేశామంటూ ఆమెకు ఫోన్ చేసి బెదిరించారు. విచారణకు రావాలని ఫేక్ ఎఫ్ఐఆర్, నకిలీ ఆర్బీఐ లెటర్, సీబీఐ లెటర్లు పంపించారు. అరెస్టు కాకుండా ఉండాలంటే అడిగినంత డబ్బు పంపాలంటూ భయపెట్టారు. దీంతో ఆమె రూ.1.6కోట్లు నిందితుల ఖాతాకు పంపారు. మోసపోయానని తెలుసుకుని ఫిర్యాదు చేశారు. జులైలో నమోదైన ఈ కేసులో ఇద్దరిని అరెస్టు చేశాం. సాగర్ ప్రజాపతి, నాథో భాయ్ అరెస్టు కాగా.. మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. వీరి నుంచి రూ.10లక్షలు, పాస్ బుక్‌లు, నకిలీ షెల్ కంపెనీల స్టాంపులు స్వాధీనం చేసుకున్నామన్నారు. మరో కేసులో ఇన్వెస్ట్మెంట్ పేరుతో కేటుగాళ్లు మోసానికి తెరతీశారు. తాము చెప్పినట్టు పెట్టుబడి పెడితే లాభాలు వస్తాయని నమ్మించి కోట్లు కాజేశారు. ముందుగా ఆరు, ఏడు సార్లు కొంత లాభాలు ఇచ్చి ఆపై పెద్ద మొత్తంలో డబ్బులు పెట్టగానే బాధితుడిని మోసం చేశారు. ఈ కేసులో రామ్ కోటికి చెందిన వ్యాపారి నుంచి ఏకంగా రూ.2కోట్లు కొట్టేశారు. ఈ కేసులో గుజరాత్‌కు చెందిన ముగ్గురిని అరెస్ట్ చేశాం' అని తెలిపారు.

## మహిళల పట్ల యధాలాపంగా వ్యాఖ్యలు

హైదరాబాద్:



తాను యధాలాపంగా చేసిన వ్యాఖ్యల పట్ల ఇప్పటికే విచారం వ్యక్తం చేశానని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. మహిళా కమిషన్ ముందు విచారణకు హాజరైన అనంతరం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు కమిషన్ కార్యాలయం వద్దకు వచ్చి రాజకీయం చేశారన్నారు. భారాస మహిళా నేతలపై దాడి చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ అనుసరిస్తున్న వైఖరిపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలను గౌరవించాలని విచారణకు వచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలోని సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు, వసతి గృహాల్లో పిల్లల సమస్యలపై ప్రస్తావించినట్లు కేటీఆర్ తెలిపారు. అంతకుముందు విచారణ సందర్భంగా కేటీఆర్‌కు మహిళా కమిషన్ సభ్యులు రాఖీలు కట్టారు. మహిళలపై తాను చేసిన వ్యాఖ్యలకు వివరణ ఇచ్చేందుకు ఈరోజు మహిళ కమిషన్ ముందు కేటీఆర్ హాజరయ్యారు. వివరణ ఇచ్చేందుకని ఆయన వస్తే.. మహిళా కమిషన్ సభ్యులు పోటీలు పడి మరీ రాఖీలు కట్టడం ఒకింత ఆశ్చర్యంగా అనిపించింది. విచారణకు పిలిచి కేటీఆర్‌కు రాఖీ కట్టి సోదర అనుబంధాన్ని మహిళా కమిషన్ సభ్యులు చాటుకున్నారు. అనంతరం ఉచిత బస్సు ప్రయాణ విషయంలో మహిళలపై తాను చేసిన కామెంట్స్ యథాలాపంగా చేసినవేనని కేటీఆర్ వివరణ ఇచ్చారు. మహిళలంటే తనకు ఎంతో గౌరవం ఉందని చెప్పారు. రాష్ట్రంలో మహిళలపై ఇటీవల జరిగిన దాడులపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ కోరారు. నెల 15వ తేదీన తెలంగాణ భవన్‌లో స్టేషన్ ఘన్‌పూర్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న కేటీఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంలో మంత్రి సీతక్క ఆర్టీసీ ఉచిత ప్రయాణంపై కొంతమంది చేసిన వ్యాఖ్యలకు కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. బస్సుల్లో మహిళలు బ్రేక్ డాన్స్, రికార్డింగ్ డాన్సులు చేసినా తాము ఏమంటామని అంటూ వ్యంగ్యంగా కేటీఆర్ మాట్లాడారు. ఈ వ్యాఖ్యలపై పెద్ద ఎత్తున రచ్చ జరిగింది. హిళలు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. మహిళల గురించి వివాదాస్పద కామెంట్స్ చేశారని మహిళా కమిషన్ సుమోటోగా స్వీకరించి నోటీస్ ఇచ్చింది. ఈ క్రమంలోనే ఇవాళ కేటీఆర్ మహిళ కమిషన్ ఎదుట హాజరై వివరణ ఇచ్చారు. అయితే ఈ వ్యాఖ్యలపై ఇప్పటికే ఆయన క్షమాపణ చెప్పారు. యథాలాపంగా అన్నవే తప్పా మహిళలను అవమానించే ఉద్దేశం తనకు లేదని కేటీఆర్ స్పష్టం చేశారు.

## సంపాదకీయం

# పదునెక్కుతున్న హైడ్రా కోరలు !

హైడ్రాకు అభినందనలు..ఆక్రమణ కూల్చివేతలు అభినందనీయం. హైదరాబాద్ రూపు రేఖలు మార్చి, అక్రమంగా చెరువులు ఆక్రమించిన వారిని ఊచలు లెక్కపెట్టేలా చేయాలి. కేవలం ఆక్రమణలు కూల్చడం కాదు...ఆక్రమించిన వారికి జరిమానాలు వేయాలి. ఈ క్రమంలో మైడ్రా కూల్చివేతలపై సర్వత్రా హర్షాతి రేకాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే సినిమా హీరోలంటే చట్టానికి అతీతులమని అనుకుంటారు. డబ్బులు, పలుకుబడి ఉండడంతో ఏదైనా చేయొచ్చని భావిస్తుంటారు. అనేకమంది హీరోలు, సినిమా వాళ్లు అలాగే చేస్తూ వస్తున్నారు. డ్రగ్స్ విషయంలో అనేకమందికి సంబంధాలు ఉన్నట్లుగా బయట పడుతూనే ఉంది. కానీ ఇటీవలే ఉక్కుపాదం మోపడంతో మెల్లగా అక్రమాలు బయటపడుతున్నారు. అలాగే భూ ఆక్రమణల విషయంలోనూ గతంలోనే ఆరోపణలు వచ్చినా..గత కెసిఆర్ ప్రభుత్వ కక్కుర్తి కారణంగా అంతా సేఫ్‌గా ఉన్నారు. ఇందులో నటుడు నాగార్జున ఎన్ కన్వెన్షన్ కూడా ఉంది. అయితే అప్పట్లో నాగార్జున కెసిఆర్‌ను కలవడంతో ఆ వ్యవహారం అప్పటితో ఆగిపోయింది. ఇదంతా ఎలా జరిగిందన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. కెసిఆర్ తీరుపైనా విమర్శలు వచ్చాయి. ఆ తరవాత నాగార్జుల సైలెంట్ అయ్యారు. కెసిఆర్ హయాంలో అక్రమ కట్టడాల కూల్చివేత అన్నది కేవలం బెదరింపులకే అని తేలిపో యింది. అలాగే రామోజీ ఫిల్మ్ సిటీని వెయ్యి నాగళ్లతో దున్నిస్తానని ఆనాడు కెసిఆర్ సవాల్ చేశారు. అధికారంలోకి వచ్చాక....రామోజీ నేరుగా సచివాలయానికి వచ్చారు. కెసిఆర్‌ను కలిశారు... వెళ్లారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో అసైన్ట్ భూముల ఆక్రమణలపై కెసిఆర్ ఏనాడూ నోరు మెదపలేదు. గత ప్రభుత్వ హయాంలో అన్నీ ఆక్రమణలే. రైతులను బెదిరించి భూములు గుంజుకున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. కబ్జాలు అనేకం ఉన్నాయి. అక్రమాలు అనేకం ఉన్నాయి. అందుకే రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక హైడ్రా ఏర్పాటు చేసి కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఆక్రమణలను తొలగించడం, అక్రమ నిర్మాణాలను కూల్చడం వంటివి చేపట్టారు. డ్రగ్స్, గంజాయిపై ఉక్కు పాదం మోపారు. దీంతో ఒడ్డునపడ్డ చేపల్లా ఆక్రమణదారులు గిలాగిలా కొట్టుకుంటున్నారు. అందుకే రూల్ ఫర్ ఆల్ అంటోంది రేవంత్ సర్కార్. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించమని తేల్చి చెబుతోంది. అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేస్తామని ప్రకటించింది. ఆ మేరకు చర్యలు తీసుకుంటుంది. అక్రమ నిర్మాణాల జాబితాను హైడ్రా అధికారులు ఇప్పటికే సిద్ధం చేశారు. మాదాపూర్‌లో ఉన్న ఎన్ కన్వెన్షన్‌లో కొంతభాగం ఆక్రమించిందే. దాంతో ఆ నిర్మాణాలను అధికారులు కూల్చి వేసారు. హీరో నాగార్జున నల్ల ప్రీతమ్ రెడ్డితో కలిసి మాదాపూర్‌లో ఎన్3 ఎంటర్ ప్రైజెస్ పేరుతో ఎన్ కన్వెన్షన్‌ను నిర్మించారు. మొత్తం 10 ఎకరాల్లో 2015లో ఎన్ కన్వెన్షన్ నిర్మాణం జరిగింది. ఇందులో 1.12 ఎకరాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయి. 2 ఎకరాలు బఫర్ జోన్‌ను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు. ఇదే అంశంపై ప్రభుత్వానికి ఫిర్యాదులు వచ్చాయి. దాంతో హైడ్రా అధికారులు చర్యలు తీసుకున్నారు. చెరువు లేదంటే జలాశయంలో పూర్తిస్థాయి నిల్వ సామర్థ్య పరిధిని ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్) అంటారు. వర్షాకాలంలో నీటితో నిండితే లేదంటే వరద నీటితో నిండితే ఎఫ్‌టీఎల్ నిర్ధారిస్తారు. హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ ఎఫ్‌టీఎల్‌ను నిర్మాణ సమయంలో నిర్ధారించారు. వర్షం లేకున్నా ఆ ప్రాంతం ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వస్తోంది. ఎఫ్‌టీఎల్ పరిధిలో పట్టా భూములు ఉన్నా సరే.. నీళ్లు లేని సమయంలో వ్యవసాయం చేసుకోవచ్చు. నీరు ఉంటే ఆ భూములను వదిలేయాల్సి ఉంటుంది. ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు చేపట్టొద్దనే కఠిన నిబంధన ఉంది. నది పరీవాహక ప్రాంతంలోకి వరదనీరు సక్రమంగా వస్తూనే.. కలుషితం కాకుండా ఉండాలి. ప్రతి నీటి వనరును, విస్తీర్ణం ఆధారంగా బఫర్‌జోన్‌గా నిర్ధారిస్తారు. 25 హెక్టార్లు, అంతకుమించి విస్తీర్ణంలో ఉన్న చెరువు,జలాశయాలు బఫర్‌జోన్ నిర్ధారణకు 30 మీటర్లను ప్రామాణికంగా తీసుకుంటారు. జంట జలాశయాల పరిధి చుట్టూ ఎఫ్‌టీఎల్‌ను ఆనుకొని 30 మీటర్లు అంటే వంద ఫీట్లు బఫర్‌జోన్‌గా ఉంది. ఇక్కడ సాగు సంబంధిత కార్యకలాపాలు మాత్రమే చేపట్టాలి. ఎట్టి పరిస్థితుల్లో నిర్మాణాలు చేపట్టొద్దని నిబంధనల్లో స్పష్టంగా ఉంది. నాగార్జున ఎన్ కన్వెక్షన్‌లో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ రెండు ఉన్నాయి. ఆ క్రమంలోనే హైడ్రా అధికారులు చర్యలు తీసుకున్నారు. హీరో నాగార్జున నిర్మించిన ఎన్ కన్వెన్షన్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారు. 1.12 ఎకరాలు, బఫర్ జోన్‌లో 2 రెండు ఎకరాల భూమి ఉంది. మొత్తం 3.12 ఎకరాల భూమిని ఆక్రమించి నిర్మాణం చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించడంతో అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చి వేయడంతో ఇప్పుడు అంతటా హర్షాతేరకాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ చర్యలను సామాన్యులు అభినందిస్తున్నారు. హైదరాబాద్ లో హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ.. హైడ్రా అధికారులు దూకుడుగా వ్యవహరిస్తున్నారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్నారు. ఈ క్రమంలో మాదాపూర్‌లోని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను హైడ్రా అధికారులు కూల్చివేశారు. ఇది అక్రమ కట్టడమని.. చెరువు స్థలంలో నిర్మించారంటూ ఫిర్యాదులు రావడంతో.. తెల్లవారుజామున.. అక్కడకి చేరుకుని... ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేశారు. నామరూపాలు లేకుండా... నిర్మాణాలను నేలమట్టం చేశారు. నోటీసులను గోడకు అంటించి.. వెంటనే కూల్చివేతలు ప్రారంభించారు. నిర్మాహకులకు కూల్చివేతలను అడ్డుకునే అవకాశం కూడా ఇవ్వలేదని తెలుస్తోంది. ముందస్తుగా నోటీసులు ఇచ్చి ఉంటే.. కోర్టుకు వెళ్లే స్టే తెచ్చుకునే అవకాశం ఉండేది. కానీ.. హైడ్రా అధికారులు ముందస్తు సమాచారం లేకుండా... ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేశారు. ఎన్ కన్వెన్షన్ సెంటర్..హైదరాబాద్ మాదాపూర్ సమీపంలోని తుమ్మడికుంట ప్రాంతంలో ఉంది. ఇది టాలీవుడ్ హీరో అక్కినేని నాగార్జునకు చెందినది. 2010లో ఎన్.కన్వెన్షన్ సెంటర్ నిర్మించారు. ఈ ఎన్.కన్వెన్షన్ తుమ్మిడి చెరువును ఆనుకునే ఉంటుంది. తుమ్మిడి చెరువు స్థలాన్ని ఆక్రమించి ఎన్ కన్వెన్షన్ నిర్మించారని ఆరోపణలు ఉన్నాయి. చెరువుకు సంబంధించిన మూడు ఎకరాల 30 గుంటల భూమిని ఆక్రమించారు. ఇందులో రెండు ఎకరాలు బఫర్ జోన్ ఉండగా... మరో 1.12 ఎకరాలు ఫుల్ ట్యాంక్ లెవల్ చెరువు శిఖం కిందకు వస్తుంది. చెరువును ఎవరూ ఆక్రమించకుండా... రెండు ఎకరాలను బఫర్ జోన్‌గా పెడతారు. కానీ.. నిర్వాహకులు ఆ ప్రాంతాన్ని కూడా ఆక్రమించి ఎన్ కన్వెన్షన్‌ను నిర్మించినట్టు తెలుస్తోంది. చెరువుగట్టుపై ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదు. కానీ... ఎన్ కన్వెన్షన్ ఏకంగా చెరువలోనే నిర్మించారు. ఈ కన్వెన్షన్ సెంటర్‌లోని డైనింగ్ హాల్ గోడ.. చెరువుకు ఆనుకునే ఉంటుంది. అంటే... చెరువుకు అడ్డుకట్టగా.. ఆ గోడ కట్టారని స్పష్టంగా తెలుస్తోంది. మొత్తంగా హైడ్రా హైదరాబాద్‌ను రక్షించే పనిలో పడిరది. ఇలాంటి చర్యలను స్వాగతించాలి. నటుడు నాగార్జున కూడా స్వాగతించి ఉంటే ఆయన గౌనరవం పెరిగేది. కానీ కోర్టుకు వెళతానని ప్రకటించడం సిగ్గుచేటు.

## తెలుగు ప్రజలకు

# వరం సురవరం



### ఆగస్టు 25... సురవరం ప్రతాపరెడ్డి వర్ధంతి

అవి తెలుగు భాషను గుర్తించని, స్థానిక ప్రాంతీయ భాషకు విలువలేని, తెలుగు భాషలో చదువు కోవడానికి కూడా సౌకర్యాలు అంతగా లేని రోజులు. నిజాం పాలకుల నిరంకుశ పాలనలో సామాజిక చైతన్యం దాదాపు శూన్య స్థితిలో స్తబ్ధంగా ఉన్న సమయం. తెలంగాణ ప్రాంతంలో అధికార భాష ఉర్దూ మాధ్యమంలో చదువులు సాగడం, ఉర్దూ లోనే ప్రభుత్వ, వ్యావహారిక కార్యక్రమాలు కొనసాగడం, చదువుకున్న వారు ఉర్దూ చదవటం ఒక హోదా చిహ్నంగా ప్రజలు భావించే కాలం. అప్పుడు రాజభాషగా, పాలనా భాషగా, వ్యవహారభాషగా ఉర్దూ ఉండగా, ఉర్దూ భాషలోనే మీజాన్, జామీన్, రయ్యత్ పత్రికలు వచ్చేవి. అప్పటికి రెండు తెలుగు వార పత్రికలు మాత్రమే 'నీలగిరి' నల్లగొండ జిల్లా నుండి, 'తెలుగు' వరంగల్ జిల్లా నుంచి వెలువడు తుండేవి. అలాంటి నిజాం రాజ్యంలో, ప్రతికూల వాతావరణంలో తెలుగు పత్రికని స్థాపించడమే ఓ సాహసం. ఉర్దూ, సంస్కృతం, మరాఠీ భాషలు రాజ్యమేలుతున్న నిజాం రాజ్యంలో తెలుగు సాహిత్యం నిలదొక్కుకునేందుకు 'గోలకొండ పత్రిక' బీజం వేసింది.

హైదరాబాద్ సంస్థానంలోని తెలుగు ప్రజల విజ్ఞానానికి తెలుగులో పత్రికను ప్రారంభించాలని నిశ్చయించారు. అంధకార బంధుర మైన నాటి పరిస్థితులలో గోలకొండ పత్రిక అనే చిరుదివ్వెను వెలిగించి తన బహుముఖ ప్రజ్ఞతో సంస్థలను, ఉద్యమాలను నిర్మించి, ప్రజల చైతన్యాన్ని తట్టిలేపే బృహత్తర కార్యక్రమం ప్రారంభించారు సురవరం ప్రతాపరెడ్డి. మాతృ భాషలో చదువుకొనే అవకాశాలు లేక అంతా ఉర్దూమయమై, నిజాం నిరంకుశ పరిపాలనలో, నిద్రాణ స్థితిలో ఉన్న తెలంగాణను జాగృతం చేయాలన్న సురవరం దీక్ష ఫలితమే...1926 మే 19న గోలకొండ పత్రిక ప్రారంభ నేపథ్యం. ఆ పత్రిక వారానికి రెండు మార్లు వెలువడు తుండేది. పత్రిక నిర్వహణలో ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారు. జాతీయ భావాలను ధైర్యంగా ప్రచారం చేశారు. 1947 లో అది దినపత్రికగా మారింది.

నిజాంను తన పత్రికలలో ఏకిపారేస్తూ దూకుడుగా వ్యవహరించేవారు సురవరం. ఒక దశలో నిజాం రాజు గోలకొండ సంపాదకీయాలకు భయపడ్డారంటే... ఆయన కలం నిజాం ను ఎంత కలవర పరిచిందో అర్థం చేసుకో వచ్చు.

పత్రిక ఆదర్శాలను గురించి వివరిస్తూ ప్రతాపరెడ్డి ఒక సంపాదకీయంలో... "మేము మా పత్రిక స్థాపన కాలం నుండియు రెండంశములు దృష్టి పథ మందుంచు కొని దేశీయులకు సేవ చేయు చున్నాము. మొదటిది ఆంధ్రాభాషా సేవ, రెండవది జాతి, మత, కుల వివక్షత లేక ఆంధ్రులలో సర్వశాఖల వారి యొక్క సత్వరాభి వృద్ధికై పాటు పడుట".

ఈ ఆశయాన్ని నెరవేర్చేందుకే ప్రతాపరెడ్డి క్షణం విశ్రాంతి లేకుండా ఎనలేని కృషి చేశారు. గోలకొండ పత్రికకి సురవరమే సర్వస్వంగా ఉండేవారు. సంపాదకుడి దగ్గర నుంచి ప్రూఫ్ రీడరు వరకూ అన్ని బాధ్యతలూ నెత్తిన వేసుకుని పత్రికను నడిపించే వారు. గోలకొండ ప్రతాపరెడ్డి ప్రతిభకు అద్దం పట్టింది. తెలంగాణ ప్రజానీకాన్ని జాగృత పరచటంలో అద్భుత పాత్రను నిర్వహించింది. గోల్కొండ పత్రిక, దానికి అనుబంధంగా భారతి సాహిత్య పత్రిక, ప్రజావాణి పత్రికలను స్థాపించి పత్రికా సంపాదకుడిగా,రచయితగా సేవలు అందించారు. ఆయన రాసిన వ్యాసాలూ, పద్యాలూ, విమర్శలూ, సంపాదకీయాలూ 1000కి మించి ఉంటాయి. ఇతర పత్రికల్లో 100కు పైగా వ్యాసాలు రాసి ఉంటారు. కథానికలూ, కవితలూ రాశారు. పత్రికలో కొన్ని శీర్షికలని స్వయంగా నిర్వహించారు. చిత్రగుప్త, భావకవి, రామ్మూర్తి, యుగపతి సింహ, సంగ్రామసింహ మొదలైన ఎన్నో మారు పేర్లతో ఆయన అసంఖ్యాక రచనలు చేశారు.

1896 మే 28 తేదీన జన్మించిన సురవరం కర్నూలులో ప్రాథమిక విద్యాభ్యాసం చేశారు. వెల్లాల శంకర శాస్త్రి వద్ద సంస్కృత కావ్యాలు, వ్యాకరణం చదువు కొన్నారు. నిజాం కాలేజీలో ఎఫ్.ఎ. మద్రాసు ప్రెసిడెన్సి కాలేజిలో బి.ఏ. చదివిన తర్వాత బి.ఎల్. చదివి న్యాయవాద వృత్తిని చేపట్టారు. కాని ఎంతో కాలం ఆ వృత్తిలో ఉండలేక పోయారు.

గాంధీజీ నాయకత్వంలో సాగుతున్న స్వాతంత్ర్య పోరాటం ఆయనను ఆకర్షించింది. తెలంగాణ ప్రజల దైన్యం, దారిద్ర్యం, ప్రాథమిక హక్కులను కూడా నోచుకోని దుస్థితి చూచి చలించి పోయారు. భావుకుడైన రచయితగా, సురవరం కథలు నిజాం కాలం నాటి ప్రజల జీవితాన్ని ఉన్నదున్నట్లుగా చిత్రించినవి.

1924లో హైదరాబాద్ లోని రెడ్డి హాస్టల్ కార్యదర్శిగా నియమితులై, ప్రతాపరెడ్డి హాస్టల్ విద్యార్థులలో క్రమశిక్షణ నెలకొల్పి వారిని చైతన్య వంతులను కావించి, నాటి కొత్వాల్ అయిన రాజా బహదూర్ ఆశీస్సులతో 1926 మే 10వ తేదీన 'గోలకొండ' పత్రికను ప్రారంభించారు. పోలీస్ చర్య వరకు ప్రతాపరెడ్డి 'గోలకొండ' పత్రికా సంపాదకులుగా పనిచేసారు. 1930లో మెదక్ జిల్లా జోగిపేటలో జరిగిన మొట్టమొదటి 'ఆంధ్ర మహాసభ'కు అధ్యక్షత వహించారు. కార్యాకలాపాలన్ని తెలుగులోనే జరగాలంటూ తీర్మానం చేయించారు.

1951 లో ప్రతాపరెడ్డి పులిజాల హనుమంతరావు తో కలిసి 'ప్రజావాణి' దినపత్రికను స్థాపించి రెండేళ్ళు నడిపారు. ఆంధ్రుల చరిత్ర, సంస్కృతి పట్ల ప్రగాఢమైన అభిమానం ఉండేది. ప్రజలలో విజ్ఞాన వికాసానికి గొప్ప రచనలు చేశారు. తెలంగాణా ప్రజల భాషనుకాని, సంస్కృతినిగాని తక్కువ చేసి మాట్లాడితే సహించేవారు కాదు. తెలంగాణలో తెలుగు కవులు లేరన్న ముడుంబ వెంకట రాఘవాచార్య వ్యాఖ్యలకు స్పందించి, 354 మంది తెలంగాణ కవుల పరిచయాలతో కూడిన 'గోల్కొండ కవుల సంచిక'ను విడుదల చేశారు సురవరం. ఆయన నిజాం రాష్ట్ర పాలన, మొగలాయి కథలు, సంఘోద్ధరణ, ఉచ్చల విషాదము, గ్రంథాలయము, హిందువుల పండుగలు, హైందవ ధర్మవీరులు, యువజన విజ్ఞానం మొదలైన రచనలు, దాదాపు 40 గ్రంథాలు రచించారు. సురవరం రచించిన 'ఆంధ్రుల సాంఘిక చరిత్ర'కు 'కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు' లభించింది. దానిలో దాదాపు వెయ్యేళ్ల ఆంధ్రుల చరిత్రను నమోదు చేశారు. తెలంగాణలో గ్రంథాలయోద్యమంలో ప్రతాపరెడ్డి ప్రముఖపాత్ర వహించారు. 1942లో ఆంధ్ర గ్రంథాలయ మహాసభకు అధ్యక్షత వహించారు. 1943లో ఖమ్మంలో జరిగిన గ్రంథాలయ మహాసభకు, 1944లో జరిగిన ఆంధ్ర సారస్వత పరిషత్తుకు ఆయనే అధ్యక్షులు.

1952 లో జరిగిన శాసన సభ ఎన్నికల్లో, మిత్రుల ఒత్తిడిపై వనపర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పక్షాన పోటీచేసి విజయం సాధించారు. కాని రాజకీయాలు ఆయనకంతగా రుచించ లేదు. త్యాగము, దేశభక్తి, భాషాభిమానం ప్రజా శ్రేయస్సు పరమార్థంగా జీవించిన సురవరం ప్రతాపరెడ్డి 1953 ఆగష్టు 25న దివంగతులయ్యారు. అయన సేవలు అందుకొనని సంస్థ తెలంగాణలో లేదంటే అతిశయోక్తి కాదు. ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులుగా పనిచేశారు. శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం, వేమన ఆంధ్ర భాషా నిలయం, హిందీ ప్రచారసభ తదితర సంస్థల ప్రగతికి ఎంతో కృషి చేశారు. తెలుగు జాతికి అయన చేసిన సేవలకు గుర్తింపుగా హైదరాబాదు లోని ట్యాంక్ బండ్ పై ప్రతిష్ఠించిన విగ్రహాలలో సురవరం విగ్రహం ఉంది. తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం, ఫారసీ, ఆంగ్ల భాషలలో నిష్ణాతులుగా, పత్రికా సంపాదకుడుగా, న్యాయవాదిగా, రచయితగా, సంఘ సంస్కర్తగా, ప్రజా ప్రతినిధిగా, చరిత్ర కారునిగా, పరిశోధకుడుగా, పండితుడుగా, క్రియాశీల ఉద్యమ కారుడుగా బహుముఖాలుగా సాగిన సురవరం ప్రతాపరెడ్డి ప్రతిభ, కృషి అనన్యమైనవి. తెలంగాణ సాంస్కృతిక చరిత్రలో సురవరం ఒక అధ్యాయం. ఆయన తెలుగు ప్రజలకు వరం...

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# జువైనల్ హోమ్ బాలికపై లైంగిక దాడి..

## ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

తిరుపతి:

ఇటీవలే కోల్‌కోతాలో జరిగిన అత్యాచార, హత్య సంఘటన మరువకముందే ఏపీలో మరో దారుణం చోటు చేసుకుంది.. తిరుపతిలోని ఓ జువైనల్ హోంలో 14ఏళ్ళ బాలికపై అత్యాచార ఘటన కలకలం రేపింది. తిరుపతి పరిసర ప్రాంతంలోని జువైనల్ హోమ్ నందు ఓ బాలిక ఉంటోంది. అయితే ఈ బాలిక స్థానికంగా ఉన్న నెహ్రూ మున్సిపల్ పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. కాగా ఈ మధ్యకాలంలో రిషి అనే ఓ యువకుడు బాలిక రాకపోకలను గమనిస్తూ ఆమెపై కన్నేశాడు. ఈ క్రమంలో బాలిక ఒంటరిగా ఉన్న సమయంలో ఆమెపై దారుణంగా అత్యాచారానికి పాల్పడ్డాడు. అలాగే ఈ విషయం గురించి ఎవరికైనా చెబితే తనని హత్య చేస్తానని బెదిరించాడు. దీంతో బాలిక కిక్కురుమనకుండా ఉండిపోయింది. కానీ బాలిక ప్రవర్తనలో మార్పు గమనించిన కొందరు తోటి విద్యార్థులు ఏమైందని బాలికను అడగ్గా అసలు నిజం చెప్పింది. దీంతో విద్యార్థులు జువైనల్ సూపర్నెంట్ నయోమికి తెలియ జేశారు. అయితే నయోమి ఈ విషయం బయటికిపొక్కితే ఉద్యోగానికి ముప్పు వస్తుందని భావించి పై అధికారులకి తెలియకుండా దాచే ప్రయత్నం చేసింది. కానీ జువైనల్ హోమ్ లో వైద్య చికిత్సలు నిర్వహించే డాక్టర్ ద్వారా ఈ విషయం బయటికి తెలియడంతో అధికారులు నయోమి పై మండిపడ్డారు. అలాగే మైనర్ బాలికపై ఇంతటి దారుణానికి ఒడిగట్టిన యువకుడిపై పలు సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేసి కటకటాల్లోకి నెట్టాలని ఆదేశాలు జారీ చేసారు.

## నిర్ధిష్ట ప్రదేశాల్లోనే

# గణేశ్ మండపాలు

**స్థానిక ప్రజలకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు**
**వివరాలను పోలీసు శాఖకు అంద చేయాలి**
**కోర్టు ఆదేశాల మేరకు నడుచుకోవాలి**
**ఉత్సవాల సమన్వయ సమితి సమావేశంలో సిపి**

హైదరాబాద్:

వచ్చే నెల సెప్టెంబర్ 7వ తేదీ నుండి దేశ వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలు అట్టహాసంగా ప్రారంభంకానున్నాయి. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగాపెద్ద ఎత్తున గణెళిష్ ఉత్సవాలు జరగనున్నాయి. ఇప్పటికే విగ్రహాల తయారీ పూర్తయి అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి. మరోవైపు వినాయక మండపాల ఏర్పాటు సైతం స్టార్ట్ అయ్యింది. వినాయక చవితికి మరో రెండు వారాల సమయం మాత్రమే ఉంటడంతో హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి శనివారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ మీటింగ్‌కు సంబంధిత అధికారులతో పాటు భాగ్యనగర్ గణెళిష్ ఉత్సవ సమితి, ఖైరతాబాద్ గణెళిష్ ఉత్సవ సమితి ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ శ్రీనివాస్ రెడ్డి పలు కీలక సూచనలు చేశారు. నిర్ధిష్ట ప్రదేశాల్లోనే గణెళిషుడి మండపాలు ఏర్పాటు చేయాలని, స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగుండా చూడాలని నిర్వహకులకు సూచించారు. మండపం ఏర్పాటుతో పాటు నిమజ్జనం వేళ కోర్టు ఆదేశాలు పాటించాలని చెప్పారు. మండపాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. నిమజ్జనానికి తగిన సంఖ్యలో క్రేన్లు ఏర్పాటు చేయాలని, రోడ్ల మరమ్మతు పనులు, లైట్ల ఏర్పాటు, విద్యుదాఘాత నివారణ చర్యలు చేపట్టాలని.. భారీ వాహనాలు సులువుగా వెళ్లేందుకు చెట్లు కత్తిరించడం వంటి పనులు చేపట్టాలని సంబంధిత శాఖలకు సూచించారు. ఇంటిమేషన్ ఫారమ్‌లను సక్రమంగా పూరించాలని ఉత్సవ సమితిలకు ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా పకడ్బందీ ప్రణాళికతో వినాయక ఉత్సవాలను నిర్వహించాలని అన్నారు. భాగ్యనగర్ గణెళిష్ ఉత్సవ సమితి సభ్యులతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో గణెళిష్ ఉత్సవ సమితి , ఖైరతాబాద్ గణెళిష్ సమితి ప్రతినిధులు పండుగకు సంబంధించిన గుంతలు, నిర్ధిష్ట ప్రదేశాలలో తగినంత వెలుతురు ఆవశ్యకత, మండపం నిర్వాహకులకు వాహనాల లభ్యత, రాత్రి నిమజ్జన సమయంలో ఆహారం , నీటి ఏర్పాట్లు తదితర సమస్యలను లేవనెత్తారు. మెటీరియల్ , సిబ్బంది, తగిన సంఖ్యలో క్రేన్లు, రోడ్ల మరమ్మతు పనులు, లైట్ల ఏర్పాటు, విద్యుదాఘాత నివారణ చర్యలు, ఏనుగులు , ఇతర భారీ వాహనాలు , చెట్లకు అవసరమైన వనరులను కేటాయించాలని చేసిన అభ్యర్థనలకు సంబంధిత అధికారులు హామీ ఇచ్చారు. కోర్టు ఆదేశాలను పాటించాలని నిర్వాహకులను కమిషనర్ కోరారు , ఉత్సవ సమితిలు ఇంటిమేషన్ ఫారమ్‌లను సక్రమంగా నింపాలని విజ్ఞప్తి చేశారు , గణెళిష్ ఉత్సవాలకు ఎటువంటి ఇబ్బంది లేదా అసౌకర్యం కలగకుండా పోలీసు శాఖ విస్తృత ఏర్పాట్లు చేస్తుందని హామీ ఇచ్చారు. ఉత్సవాల సమయంలో భక్తులకు , ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేయడానికి , 2024 గణెళిష్ ఉత్సవాన్ని విజయవంతంగా పూర్తి చేయడానికి వివిధ శాఖల నుండి సహకారాన్ని కోరింది.

# మైనార్టీలు లక్ష్యంగా బుల్‌డోజ్ చర్యలు

## అధికార బిజెపిపై మండిపడ్డ ఖర్గే

న్యూఢిల్లీ:

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బుల్డోజర్ యాక్షన్‌ను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తప్పుపట్టారు. మైనారిటీలను లక్ష్యంగా చేసుకుని, బుల్డోజర్ చర్యలతో పౌరుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారంటూ బీజేపీపై మండిపడ్డారు. ఒక వ్యక్తి ఇంటిని కూల్చేయడం, అతని కుటుంబానికి నిలువ నీడ లేకుండా చేయడం రెండూ కూడా అమానవీయం, అన్యాయం. బీజేపీ పాలిత రాష్ట్రాలు పదేపదే మైనారిటీలను లక్ష్యంగా చేసుకుని ఇలాంటి చర్యలకు పాల్పడటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. 'రూల్ ఆఫ్ లా' ప్రకారం పాలన సాగే సమాజంలో ఇలాంటి చర్యలకు తావులేదని ఖర్గే సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. సహజన్యాయం స్థానంలో అరాచకం చోటుచేసుకోరాదని, నేరాలను పరిష్కరించాల్సింది కోర్టులే కానీ, రాష్ట్ర ప్రభుత్వాల బలప్రయోగాలు కాదని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలు రాజ్యాంగాన్ని ఏమాత్రం ఖాతరు చేయకపోవడం, బుల్డోజర్ చర్యలతో ప్రజల్లో భయాందోళనలు సృష్టించడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. కాంగ్రెస్ నేత హాజి షెహజాద్ అలీ బంగ్లాను మధ్యప్రదేశ్ ప్రభుత్వం బుల్డోజర్‌తో కూల్చివేసిన నేపథ్యంలో ఖర్గే తాజా వ్యాఖ్యలు చేశారు. భోపాల్‌లో ఇటీవల పోలీసు అధికారులపై రాళ్లు రువ్విన ఘటనలో హాజీ షెహజాద్ అలీ ప్రధాన నిందితుడిగా ఉన్నారు.




## బచ్పన్ ప్లే స్కూల్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 24 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్, వెంకటేశ్వర నగర్‌లోని బచ్పన్ ప్లే స్కూల్‌లో శనివారం పాఠశాల చైర్మన్ టివిఆర్ కోటిరెడ్డి ఆధ్వర్యంలో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల లో భాగంగా పాఠశాల చిన్నారులు భక్తి శ్రద్ధలతో పూజలో పాల్గొన్న చిన్నారులకు కోటిరెడ్డి కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులు చిన్ని కృష్ణుడు, గోపికల వేష ధారణలో విచ్చేసి బాలకృష్ణుని ఉయ్యాల లూపి, ఉట్టి కొట్టి సందడి చేశారు. పాఠశాల ఆవరణంతా పండుగ వాతావరణం నెలకొన్నది. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్టు - కామినేని హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం



**మహేశ్వరం, ఆగస్టు 24 (నినాదం న్యూస్)**

ఉప్పల చారిటబుల్ ట్రస్టు - కామినేని హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం శనివారం నిర్వహించారు. వర్షకాలం సీజనల్ వ్యాధులు గ్రామాలలో వ్యాపిస్తున్నాయని గ్రహించి ప్రజలందరూ బాగుండాలని రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం గట్టు ఇప్పలపల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ అఖిల్ డాక్టర్ అనిల్, కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో గట్టు ఇప్పలపల్లి గ్రామంలో బిపి, షుగర్ టెస్టులు చేసి 416 మందికి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ జలుబు దగ్గు వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల బారిన వారికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మందులు పంపిణీ చేసి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ , గ్రామ మాజీ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య గౌడ సంఘం తాలూకా కన్వీనర్ అశోక్ గౌడ్, నూనె రాఘవేందర్, బొల్లి కృష్ణ, ఆంజనేయులు గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, కిషన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసయ్య, పాపి రెడ్డి, మండల్ కృష్ణయ్య, రేణు రెడ్డి, నాగరాజు, చెన్నయ్య, బుచ్చిబాబు, అంజయ్య, భాస్కర్, శ్రీశైలం, గ్రామ పెద్దలు యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ తోటలను పరిశీలించిన ఏడిఏ



**ఆళ్లపల్లి ఆగస్టు 24 నినాదం న్యూస్**

మండల కేంద్రంలోని ప్రకృతి వ్యవసాయం సాగు అవలంబిస్తున్న పెండకట్ల పాపారావు వరి పంట, మద్దెల వెంకటేశ్వర్లు పామాయిల్ తోటలను మణుగూరు ఏడిఏ తాతారావు, కొత్తగూడెం కోఆర్డినేటర్ లక్ష్మీనారాయణమ్మ, సైంటిస్ట్ శివ పకృతి వ్యవసాయ పంటలను శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏవో అనిల్ కుమార్, ఏఈఓలు విజయ వంశీ, విజయ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కృషి హైస్కూల్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

- రాధా కృష్ణ వేషధారణలో చిన్నారులు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 26 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం కాలనీ కృషి హైస్కూల్‌లో కరస్పాండెంట్ పి. శ్యామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు చిన్ని కృష్ణులు ముద్దులొలికే గోపికమ్మల వేషధారణలో ఆకట్టుకున్నారు. పాఠశాలలో చిన్ని కృష్ణులు ఉట్టి కొడుతూ సందడి చేశారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ పిల్లల కల నైపుణ్యాలను అభినందిస్తూ రానున్న రోజుల్లో విద్యార్థులు పై చదువులు చదువుకోని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సంఘం స్థలంపై కబ్జాదారుల కన్ను..



- నిర్మాణాల కోసం పునాది తవ్వకాలు
- పట్టించుకోని అధికారులు,రాజకీయ నాయకులు

**అల్వాల్, ఆగస్టు 24 (నినాదం న్యూస్) :**

అల్వాల్ సర్కిల్లో ప్రభుత్వ స్థలాలను కొందరు అక్రమన దారులు కబ్జా చేస్తున్న అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై ప్రజల్లో తీవ్ర రేకెత్తిస్తున్నాయి. చెరువులు,కుంటలు, నాళా,ప్రభుత్వ స్తలమంటు సూచికలు ఉన్న స్థలాలను కూడా బోర్డ్ తొలగిస్తూ కబ్జా పాల్పడుతూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. విహెచ్.ఏం.సి అనుమతులు లేకున్నా నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మాణాలు చేపడుతున్నారు. అల్వాల్‌లో వర్షం వచ్చినప్పుడు దిగువ నన్ను కాలనీలో వర్షాలు పడినప్పుడు ముంపుకు గురికావడానికి కారణాలు నాళాలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టడం వల్లనే కాలనీలు ముంపుకు గురై ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. అధికారుల అండదండలతోనే భుకాబ్జాలకు పాల్పడుతూఅక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ప్రజలు ఆర్పిస్తున్నారు. పబ్లిక్ పార్కులను సహితం వదలటం లేదని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే అల్వాల్ లో మహిళా భవన్ స్థలంపై కబ్జాదారుల కన్ను పడ్డాయని, దానిని తమ ఆధీనం లోకి తీసుకునేందుకు నకిలీ పత్రాలు సృష్టించి, చుట్టూ ప్రహరీ గోడను నిర్మించి ప్రైవేట్ స్థలంగా చిత్రీకరించేందుకు ప్రయత్నం జరుగుతుందని, విషయం తెలుసుకున్న స్థానికులు జి.హెచ్.ఏం.సి అల్వాల్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అల్వాల్ జే. ఏ.సి.,అధ్యక్షులు, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమకారులు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రభుత్వ ఖాళీ స్థలం మహిళా భవన్ కు సంబంధించినదిగా చెప్పుకోవడం జరుగుతుందని,2000 సంవత్సరంలో ఇక్కడ సామూహిక మరుగుదొడ్లను ఉండేవని సురేందర్ రెడ్డి అన్నారు. ఆ తర్వాతి కాలంలో ఇంటింటికీ మరుగుదొడ్డి కార్యక్రమం వచ్చినాక ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి నిర్మించుకోవడంతో మరుగుదొడ్లను తొలగించడం జరిగిందన్నారు. ఒక వైపు నవ కళా కేంద్ర ప్రాంగణం ,మరోవైపుమహిళా మండలి,ఇంకోవైపు జనార్ధన్ రెడ్డి ప్రారంభించిన కమిటీ హాల్ ఉన్నాయని, తర్వాత కాలంలో పాఠశాల నిర్మించడం జరిగిందని వివరించారు. గతంలో కిషన్ ప్రసాద్‌కు సంభందించిన స్థలాలేనని ఇదే కాదు,పోలీస్ స్టేషన్,మున్సిపల్ కార్యాలయం, శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఈ చుట్టు ప్రక్కల స్థలాలన్నీ వారి ఆధీ నంలో ఉన్నవేని, వీటికి సంబంధించి ఈ ఆస్తు లను ఎవరెవరికి దానాలు చేశారు అనే పూర్తి వివరాలు వ్వారి ముని మనుమడు కిషన్ ప్రసాద్ వారసులు అయిన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు రాజ్ గోపాల్ సంచార్ వద్ద ఉండే ఉంటాయని అభిప్రాయం వ్యక్తం పరిచారు. కోట్ల విలువ చేసే ఈ స్థలాన్ని,అల్వాల్‌లో ఉన్న ప్రభుత్వ స్థలాలను కాపాడాలని,ఈ స్థలం అన్యాక్రాంతం కాకుండా చూచి మహిళలకు సంబంధించి ఏదైనా నిర్మాణం చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. అధికారులు ఇట్టి అక్రమ ప్రహరిని కూల్చి వేసి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని, లేనిచో స్థానికులతో కలసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఇంత జరుగుతున్న మహిళా సంఘం నేతలు రాజకీయ నాయకులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అల్వాల్‌లో ప్రభుత్వ స్థలాలు అక్రమనకు గురి అవుతున్నాయి.ఎమ్మార్వో ఆఫీసు గత కొన్ని ఏళ్లుగా అద్దె భవనంలో కొనసాగుతుంది. రాజకీయ నాయకులు అధికారులు ఇప్పటికైనా కళ్ళు తెరువారని అల్వాల్ పట్టణవాసులు కోరుతున్నారు.

## బెంగాల్లో అభయ కేసులో అసలు దోషులను కఠినంగా శిక్షించాలి

**అల్వాల్, ఆగస్టు 24( నినాదం న్యూస్)**




బెంగాల్‌లోని అభయ కేసులో అసలు దోషులను కఠినంగా శిక్షించాలని టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థి సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. చేస్తూ భారతదేశంలోని ప్రతి పౌరుడు తన స్వరం పెంచుతున్నారు. ఈ దేశంలోని తోటి జీవులు పౌరులుగా విద్యార్థి సంఘానికి తమ బాధ్యతలను తెలియజేసేందుకు గుర్తు చేయడానికి, విద్యార్థి మండలి లయోలా అకాడమీ మహిళా సాధికారత సెల్ కలిసి కళాశాల ప్రాంగణంలో "బద్లావ్, టుగెదర్ వి రైజ్, టుగెదర్ వి డిమాండ్" కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యాజమాన్యం, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థి సంఘం సభ్యులు నల్ల రిబ్బన్‌లు ధరించి క్యాంపస్ చుట్టూ తిరుగుతూ మెడికోపై జరిగిన దారుణమైన నేరానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నాశనమైన కుటుంబం వ్యాధిగ్రస్తులైన బాధితుడు. నిరసన నిశ్శబ్దంగా ఉంది, కానీ స్వరం. ఇలాంటి అనాగరిక చర్యలను ఖండించాల్సిందేనని సిబ్బంది, ముక్తకంఠంతో ఖండించారు. మహిళలపై జరుగుతున్న అకృత్యాలపై గుల్షన్ వైష్ణవ్, హెడ్ బాయ్ నవ్య రాజేష్ మాట్లాడుతూ, అన్యాయానికి వ్యతిరేకంగా గళం విప్పి న్యాయం కోసం పోరాడాలని ఉపాధ్యాయులు విద్యార్థులు పిలుపునిచ్చారు.



## చదువుతోనే బంగారు భవిష్యత్తు

- అల్వాల్ సీఐ రాజేందర్ గౌడ్
- వివేకానంద కళాశాలలో జూనియర్, డిగ్రీ ఫ్రెషర్స్ పార్టీ




**చేవెళ్ల ఆగస్టు 24 (నినాదం న్యూస్):**

చదివే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు అని విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చుని అని వివేకానంద కళాశాల పూర్వ విద్యార్థి), అల్వాల్ సీఐ రాజేందర్ గౌడ్ అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్‌లో వివేకానంద జూనియర్, డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ పార్టీని కళాశాల ప్రిన్సిపాల్ సి. జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా అల్వాల్ సీఐ (వివేకానంద కళాశాల పూర్వ విద్యార్థి) రాజేందర్ గౌడ్, చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్, కళాశాల చైర్మన్ దేవర వెంకట్ రెడ్డిలు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ ఇష్టంతో విద్య నభ్యసిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చున్నారు. లక్ష్య సాధనలో విద్యార్థులు నిరంతరం కృషి చేయాలన్నారు. విద్యార్థులు శ్రద్దగా, క్రమ శిక్షణతో చదువుకొని కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని పేర్కొన్నారు. అనంతరం కళాశాల చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రానించాలని తెలిపారు. కళాశాలకు తన స్వంత భూమిని క్రీడా మైదానం ఏర్పాటుకు ఇస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ భూపాల్ శ్రీధర్, రాఘవేందర్ రెడ్డి, కళాశాల ఎగ్జిక్యూటివ్ సభ్యులు రాజు, కళాశాల డైరెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌ను కలిసిన నంది కంటి

**అల్వాల్, ఆగస్టు 24( నినాదం న్యూస్)**

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావును శనివారం ఆయన నివాసంలో తెలంగాణ బీసీ డెవలప్ మెంట్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిశారు.



## న్యూ ప్రజ్ఞాలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

**మునగాల,ఆగస్టు 24 (నినాదం న్యూస్):**

మునగాల మండల కేంద్రంలో ఉన్న న్యూ ప్రజ్ఞ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు శనివారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు గోపిక, కృష్ణుని వేషధారణలో చిన్నారులు ఆటలు,పాటలు డాన్స్ లతో పాటు సాంస్కృతిక కార్యక్రమములతో అలరించారు. అనంతరం పిల్లలు, ఉపాధ్యాయ బృందం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఆహ్లాదకరమైన వాతావరణంలో సరదాగా నిర్వహించారు. ఉట్టి కొట్టేందుకు పిల్లలతోపాటు ఉపాధ్యాయులు పోటీపడ్డారు.రాధాకృష్ణుల జీవిత చరిత్రను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. వెన్నకుండలతో బాలబాలికల హడావుడి ముచ్చటగొలిపింది. పిల్లనగ్రోవితో చిన్నారులు ఆటా పాటలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా న్యూ ప్రజ్ఞా హై స్కూల్ కరస్పాండెంట్ కే కృష్ణమూర్తి మాట్లాడుతూ ఒక మనిషి తన జీవితంలోని ప్రతీ దశలోనూ విజయాన్ని సాధించడం అంత తేలికైన పని కాదు కానీ నిర్వహించిన ప్రతి బాధ్యతలోనూ శ్రీకృష్ణుడు తనదైన ముద్ర వేసుకున్నాడన్నారు. శ్రీకృష్ణుని లీలలు ఒక ఎత్తైతే, వాటికి ఏమాత్రం తీసిపోని ఆయన పరిణతి మరో ఎత్తు అన్నారు. అందుకే పరంలో మోక్షాన్ని అందించే భగవంతునిగానే కాదు, ఇహంలో విజయాలను సాధించేందుకు మార్గం చూపే గురువుగా కూడా భావిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ సతీష్ ఉపాధ్యాయులు గాయం శ్రీనివాసరెడ్డి, సతీష్, నెహ్రు, రమేష్,అంజి, మహేష్ లతోపాటు మహిళా ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## టివిఆర్ విద్యాసంస్థల్లో కృష్ణాష్టమి వేడుకలు

- అలరించిన చిన్నారుల వేషధారణ, నృత్యాలు



**కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 24 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని టీవీఆర్ విద్యాసంస్థల్లో భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు కనులు పండుగ నిర్వహించారు. అందులో భాగంగా సుభాష్ నగర్ డివిజన్ ఎస్ఆర్ నాయక్ నగర్ "సత్యవాణి విద్యా నికేతన్"లో అపురూప కాలనీలోని టివిఆర్ మోడల్ హైస్కూల్‌లో టివిఆర్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా కృష్ణాష్టమి ఈ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో ఎల్‌కేజి, యూకెజి, నర్సరీ తరగతుల చిన్నారులు పాల్గొని బుడిబుడి నడకలతో ముద్దులొలికే బాలకృష్ణుడు, చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు. ప్రేమానురాగాలకు ప్రతి రూపంగా అవతార పురుషుడు శ్రీకృష్ణుడికి బాల్యం నుండి స్నేహమంటే మితిమీరిన ప్రేమ, స్నేహితులతో అల్లరి, చిలిపి పనులతో అందరి మనసులు దోచుకోవడం శ్రీకృష్ణుడి అవతారానికి ప్రత్యేకత చాటుకున్నా రు. దైవాంశ సంభూతుడైన శ్రీవిష్ణువు మరో అవతారం శ్రీకృష్ణుడు అలాంటి కృష్ణుడి రూపంలో జన్మించి లోక కళ్యాణార్థం తాను చేసిన లీలను స్మరించుకుంటూ వేడుకల్ని ఘనంగా జరుపుకున్నారు. అనంతరం టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టి కోటి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ సూర రవిచంద్ర రెడ్డిలు చిన్నారులకు పాఠశాల విద్యార్థులకు అధ్యాపక బృందానికి "శ్రీ కృష్ణాష్టమి"శుభాకాంక్షలు తెలిపారు.




## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

- గోపిక వేషధారణతో ఆకట్టుకున్న చిన్నారులు

**చేవెళ్ల ఆగస్టు 24 (నినాదం న్యూస్):**



చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రగ్యత స్కూల్‌లో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణాష్టమి వేడుకల సందర్భంగా విద్యార్థులు, చిన్నారులు కృష్ణుని, గోపికమ్మల వేషధారణలో అలరించారు. సున్నపు చరిత వేసిన గోపిక వేషధారణ పలువురుని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనిత్య మాట్లాడుతూ ప్రస్తుతం పాశ్చాత్య పోకడలతో భారత సంస్కృతికి విఘాతం కలుగుతుందన్నారు. శ్రీ కృష్ణ జన్మాష్టమి లాంటి ఆధ్యాత్మిక వేడుకలు భక్తి భావాన్ని పెంచి భావి తరాలకు మార్గదర్శకంగా ఉంటుందని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలకు చిన్నతనం నుండే సంస్కృతి, సంప్రదా యాలు, పురాణాలు చెప్పడం ద్వారా సృజనాత్మకత పెరిగి ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అభిప్రాయపడ్డారు. చిన్ని కృష్ణల సందడి, గోపికల కోలాటాలతో పాఠశాల ప్రాంగణం మార్మోగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది తదితరులు ఉన్నారు.





## బాటన్న నగర్ గ్రామాన్ని సందర్శించిన డీఎస్పీ

**ఆళ్లపల్లి ఆగస్టు 24 నినాదం న్యూస్**

మండల పరిధిలోని బాటన్న నగర్ అటవీ ప్రాంతంలోని గొత్తి కోయ గ్రామాన్ని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రబాబును, టేకులపల్లి సిఐ సురేష్ సందర్శించారు. తదనంతరం గ్రామస్తులతో వారు మాట్లాడుతూ అటవీ ప్రాంతాల్లో గడ్డి పెరిగి దోమలకు నివాసంగా మారుతుందని, దోమలు కుట్టడం ద్వారా విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని, సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలు సోకిన వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకొని మందులు వాడాలని, లేదంటే ప్రాణాల మీదికి వస్తుందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజానీకానికి పోలీసులు అండగా ఉంటారని, కొత్త వ్యక్తులు ఎవరైనా తారసపడితే వెంటనే స్థానిక పోలీస్ శాఖ సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎస్సై రతీస్, ఉపేందర్, పిఎస్ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కే.పి.ఆర్ గౌతమ్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**సత్తుపల్లి, ఆగస్టు 24 (నినాదం న్యూస్)**

స్థానిక కేపిఆర్ గౌతమ్ పాఠశాలలో శనివారం నాడు శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా పాఠశాల ఆవరణలో చిన్నారుల మధ్య శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు శ్రీకృష్ణ, గోపిక, రాధా వేషధారణలో ఎంతో చక్కగా ఆ పాత్రలను పోషించి నృత్యాలతో అలవించారు. అనంతరం ఉట్టి కొట్టి వారి ఉత్సాహహాన్ని కనబరిచారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ప్రసాద్ రెడ్డి, కరస్పాండెంట్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మదిన సందర్భంగా పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహించుకోవడం తల్లిదండ్రులు వారి పిల్లలను ఎంతో అందంగా అలంకరించి కార్యక్రమంలో భాగస్వాములు చేయడం సంతోషకరమని ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో మానసిక ఉత్తేజం కలిగి చదువులపై ఇంకా శ్రద్ధ పెరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కిరణ్ కుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా బౌరంపేట మాజీ సర్పంచ్ ఎస్.వి.కృష్ణారెడ్డి జయంతి వేడుకలు

**- నివాళులర్పించిన నర్సారెడ్డి భూపతిరెడ్డి**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 24 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బౌరంపేట్ మాజీ సర్పంచ్ కీర్తిశేషులు ఎస్వి కృష్ణార్డి జయంతి వేడుకలు కుటుంబ సభ్యులు ఆత్మీయులు అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ జెడ్పీ వైస్ ఛైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, బౌరంపేట్ మాజీ సర్పంచ్ మిద్దెల యాదిరెడ్డి, జిల్లా ఫిషెర్మెన్ కాంగ్రెస్ అధ్యక్షులు పోచి మహేశ్ ముదిరాజ్, దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతకింది సురేశ్,దుండిగల్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి ఆర్కల విజయ్ గౌడ్,మిద్దెల సీతారాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**యూత్ ఫర్ సేవా, స్టేట్ స్ట్రీట్ సేవా సంస్థ ఆధ్వర్యంలో**

## విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందజేత

**కొడంగల్ ఆగస్టు 24 (నినాదం న్యూస్)**

యూత్ ఫర్ సేవా, స్టేట్ స్ట్రీట్ స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో శనివారం బొంరాస్ పేట్ మండలంలోని నాందార్ పూర్ ప్రాథమికోన్నత పాఠశాల, దుద్యాల మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు,పెన్ను, పెన్సిల్, నోటు పుస్తకాలు అందించారు. తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్ మాట్లాడారు. యూత్ ఫర్ సేవా, స్టేట్ స్ట్రీట్ స్వచ్ఛంద సేవాసంస్థలు రాష్ట్ర వ్యాప్తంగా, కొడంగల్ నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే చాలా రకాల సేవలు అందించారనీ, వారి నిస్వార్థ సేవలకు అభినందనలు తెలిపారు. ఎంఈఓ రాంరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు ఇలాంటి సహకారం అందిచడం గొప్పవిషయమనీ, ప్రభుత్వ బడుల బలోపేతానికి దోహదపడుతుందనీ అన్నారు. సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాసులు ప్రారంభించేందుకు సహకరిస్తామని అన్నారు. అనంతరం గ్రామ ప్రజలతో మాట్లాడుతూ, గ్రామంలోని పరిస్థితులు, పాఠశాల బలోపేతానికి చేయాల్సిన కృషి తదితర అంశాలపై చర్చించారు. మరింత సహకారాన్ని అందించేందుకు కృషిచేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు హరీష్, కళ్యాణ్, స్వరూప, రుపాలి, విశాల్, గణేష్, సతీష్, శుభం, బరద్వాజ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు గౌరారం గోపాల్, చంద్రశేఖర్, అనిల్,మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ వెంకట్రాములు గౌడ్, మల్లికార్జున్, మల్లారెడ్డి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ పనులు పూర్తిచేయాలి

**- అభివృద్ధి పనులపై మేయర్ సమీక్ష**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 24 (నినాదం న్యూస్)**

పెండింగ్ పనులను సకాలంలో పూర్తి చేయాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం నాడు కమిషనర్ రామకృష్ణ రావు,మేనేజర్ పవన్ కుమార్‌తో కలిసి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆయా విభాగాల అధికారులతో అభివృద్ధి పనులు పెండింగ్లో అర్ధాంతరంగా నిలిచిపోయిన పనుల వివరాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పనులు, పెండిగ్ దశలో ఉన్న పలు నిర్మాణ అభివృద్ధి పనులు, అవసరమైన మౌలిక సదుపాయాల పనులు వంటి అంశాలపై మేయర్ సమీక్షించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ కార్పొరేషన్ 33 డివిజన్ల పరిధిలలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. పెండింగ్ దశలో ఉన్న పలు నిర్మాణ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. వర్షాకాలం దృష్ట్యా కార్పొరేషన్ పరిధిలో రోడ్లు,డ్రైనేజ్లు, ఎస్ఎన్డి పి నాలా వ్యవస్థ, ట్రాఫిక్ ఇబ్బందులు,రోడ్ ప్యాచ్ వర్క్స్ ,దోమల ఫాగింగ్, పెరిగిన చెట్లు,వాటి నిర్మూలన, విద్యుత్ తీగలు,స్తంభాలు,వరద,మురుగు నీటి తొలగింపు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. పురాతన నిర్మాణ సముదాయాల పట్ల అప్రమత్తత, డెంగ్యూ, మలేరియా వ్యాధుల పట్ల ప్రజలలో అవగాహన వంటి పలు కీలక అంశాలపై ఇంజినీరింగ్,టౌన్ ప్లానింగ్ ,శానిటేషన్,ఎలక్ట్రికల్, హార్టికల్చర్, మాన్సూన్ టీమ్,ఆయా విభాగాల అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సంభధిత అధికారులకు సూచించారు. సమావేశంలో కార్పొరేటర్ విజయ లక్ష్మి సుబ్బారావు, ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది,ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.



# సిపిఎస్ రద్దుకై ఐక్యంగా ఉద్యమిద్దాం

**- టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్. వెంకటరత్నం**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 నినాదం న్యూస్:**

రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు అమలు పరుస్తున్న సిపిఎస్‌ను వెంటనే రద్దు చేయాలని జాతీయ విద్యా విధానం 2020ని అమలు నిరాకరించాలని చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటరత్నం అన్నారు. శనివారం నాడు మోమిన్ పేట్ మండలంలోని వెల్చాల్, దుర్గంచెరువు, మొరంగపల్లి,కేజీబీవీ మోమిన్పేట్, ఏన్కతల, టేకులపల్లి, మేకవనంపల్లి, గోల్కొండ, రావులపల్లి, మోమిన్ పేట్ పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరళీకృత ఆర్థిక విధానాల పేరుతో అంతర్జాతీయ బడా వ్యాపారవేత్తల లావా పేక్ష కు పెద్ద పీట వేసే ప్రభుత్వ విధానమే సిపిఎస్ పెన్షన్ విధానం అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు సైతం గౌరవించకుండా ఉద్యోగుల రిటైర్మెంట్ లేదా అకాల మరణాంతరం వారి కుటుంబాలకు సంక్షేమ బాధ్యతల నుంచి పూర్తిగా వైదొలగే పెన్షన్ చెల్లింపు మార్కెట్ దయా దక్షిణాలపై వదిలేయడం అత్యంత గర్హనీయమని అన్నారు. దుర్ఘటనలు సందర్భంలోనూ నూతన పెన్షన్ విధానం సమాజా దృష్టి ఆకర్షించే అప్రమత్తం చేసిన ఆయా కుటుంబాల మాత్రం జీవితకాలం అష్ట కష్టాలు అనుభవించవలసి వస్తుంది బాసిన ఉద్యోగ కుటుంబాలకు ఆసరా లభించే పెన్షన్ బిక్ష కాదు ఉద్యోగులకు ఉద్యోగుల హక్కుగా ప్రకటించి పాత పెన్షన్ విధానం అమలు పరచాలని పేర్కొన్నారు. జాతీయ విద్యా విధానం 2020 పేరుతో విద్యా విధానాన్ని పూర్తిగా కార్పొరేటు శక్తులకు అప్పజెప్పే ప్రయత్నాన్ని ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు సమయ ప్రధాన కార్యదర్శి పరమేష్, నాయకులు వసంత్, అశోక్, వెంకటయ్య, సర్దార్, ప్రభయ్యా, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో కొలను హనుమంత రెడ్డి

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 24 (నినాదం న్యూస్)**





కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో శనివారం నాడు పలు ప్రాంతాలలో జరిగిన వివాహ వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి ఆశీస్సులు అందజేశారు. అందులో భాగంగా నిజాంపేట్ మున్సిపాల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ వాసులు వేణు ప్రసాద్ కుమార్తె వివాహంలో పాల్గొని నూతన వధూవరులని ఆశీర్వదించారు. అనంతరం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి బంధువుల వివాహ వేడుకలకు కొలను హనుమంత రెడ్డి పాల్గొని నూతన వధూవరులని ఆశీర్వదించారు. కుత్బు ల్లాపుర్ నియోజకవర్గం చమకురా ప్రభాకర్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకలలో మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం కొండల్ రెడ్డి కోడలు రమ్య రెడ్డి, వివాహ వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





# అజ్ఞాత వ్యక్తుల సమాచారం ఇవ్వండి : సీఐ

- ఆదివాసి గూడెంలో కార్డన్ సెర్చ్
- జీవితాలను బుగ్గి పాలు చేసుకోవద్దు
- ప్రభుత్వ పథకాలను పొందండి



**మణుగూరు ఆగస్టు 24( నినాదం న్యూస్)**

అజ్ఞాత వ్యక్తుల సమాచారం ఇవ్వాలని సిఐ సతీష్ కుమార్ సూచించారు. చత్తీస్గడ్ రాష్ట్రం నుంచి ఆదివాస వలస గిరిజనల గూడెం మణుగూరు మండలంలో సర్వాయి గుంపు దట్టమైన అడవి ప్రాంతంలో ఉంది. ఆదివాసి గ్రామాన్ని శనివారం మణుగూరు సిఐ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో స్పెషల్ పార్టీ గ్రే హౌండ్స్ పార్టీ పోలీస్ బలగాలతో ఆదివాసి గిరిజన గ్రామం సర్వాయి గుంపును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆదివాసి గూడెంలో అన్ని ఇండ్లల్లో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో బహిరంగ సమావేశం నిర్వహించారు. మీ గ్రామానికి అజ్ఞాత వ్యక్తులు అసాంఘిక శక్తులు వచ్చి ఎవరైనా కనిపిస్తే మాకు వెంటనే సమాచారం ఇవ్వాలని సీఐ గ్రామస్తులను హెచ్చరించారు. అటువంటి వ్యక్తులకు ఆశ్రయం కల్పించిన వాళ్లకి సహాయ సహకారములు అందించిన చట్టబరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ తెలిపారు. అసాంఘిక శక్తులకి ఆశ్రయం కల్పించి మీ జీవితాలను బుగ్గిపాలు చేసుకోవద్దని ఆయన సూచించారు.

ఆదివాసి గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని మీ పిల్లలకు మీకు అన్ని విధాల సహకరిస్తుందని ఇటువంటి పథకాలను మీరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గుర్తుతెలియని వ్యక్తులు మాటలు నమ్మి మోసపోవద్దని ఆ విధంగా మోసపోతే మీరు మీ పిల్లలకు దూరమైపోతారని హెచ్చరించారు. అసాంఘిక శక్తులుగా వచ్చి వాళ్ళు చెప్పే ఉపబోధలను నమ్మవద్దని నమ్మి మోస పోయి మీ కుటుంబాలు నాశనం చేసుకోవద్దని ఆయన పిలుపునిచ్చారు. ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే మణుగూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ఆ సమస్యలను ప్రభుత్వ పరంగా మీకు అన్ని సహాయ సహకారాలు అందిస్తామని ఆయన సూచించారు. అసాంఘిక శక్తుల ద్వారా అనేక ఇబ్బందులు ఎదుర్కొని చత్తీస్గడ్ రాష్ట్రం నుంచి తెలంగాణ రాష్ట్రానికి వలస వచ్చారని ఇప్పటికైనా మీ జీవితాల్లో ఆనందం మార్పు అవసరమని సీఐ స్పష్టం చేశారు. అటవీ ఉత్పత్తులతో చిరు వ్యాపారం చేయొచ్చని వాటి ద్వారా కూడా మీ కుటుంబ పోషణకి సంతోషంగా గడిచే అవకాశం ఉన్నట్లు ఆయన తెలిపారు. మళ్లీ చత్తీస్గడ్ రాష్ట్రం నుంచి వచ్చే అసాంఘిక శక్తులు మాటలు వింటే మీ జీవితాలు బుగ్గి పాలు అవుతాయని అని సందర్భంగా పేర్కొన్నారు.

# చోటా మోటా చాయ్ వాలాలు ఎక్కువ

**- కారేపల్లి కాంగ్రెస్‌లో వర్గాల ముసలం**
**- మండల కాంగ్రెస్‌లో లుకలుకలు సురువు**



**కారేపల్లి, ఆగస్టు 24 (నినాదం న్యూస్):**

కారేపల్లి మండలంలో సీనియర్లుగా చలామణి అవుతున్న వారిలో చోటామోటా, చాయ్ వాలా వాళ్లు ఎక్కువగా ఉన్నారని కాంగ్రెస్ అసమ్మతి నాయకులు అన్నారు. శనివారం కారేపల్లి ఫంక్షన్ హాల్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. పోలీస్ స్టేషన్‌తో పాటుగా మండల ఆఫీసులు మా అడ్డాలు అని తెలుపుతున్న నాయకులు ఎక్కువగా ఉన్నారని అన్నారు. కారేపల్లి రక్షణ విభాగంలో ఉన్న ఓ మండల అధికారిని మూడు లక్షలు ఇచ్చి తెచ్చుకున్నాము అని ఈ విషయాన్ని మరికొంతమంది నాయకులు బహిరంగంగా తెలుపుతున్నారని ఆరోపించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడిస్తామని శపథం చేసిన నాయకులు నేడు ఎమ్మెల్యే పక్కన చేరి వంత పాడుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ గెలిచి ఎనిమిది నెలలు అవుతున్న కనీసం మా గ్రామాల కోస్తే సమాచారమిచ్చిన దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. వలస నాయకులు ఎక్కువగా ఉన్నారని, తరువాత బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే మళ్లీ క్యూ కట్టి ఆ పార్టీలోకి వెళ్లే వాళ్లే ఉన్నారని ఎమ్మెల్యే, మంత్రులు గుర్తించాలని కోరారు. ఎమ్మెల్యే వెనుక కార్లు వేసుకొని తిరుగుతూ ముఖ్య నాయకులు మని తెలిపే వాళ్ళతోనే ముప్పు ఉంటుందన్న విషయాన్ని గమనించాలని తెలిపారు. పార్టీకి వ్యతిరేకం కాదని, కష్టపడ్డామని గుర్తించాలని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు, అధికారంలోని వచ్చిన తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సక్రమంగా లేకపోవడంతోనే ఇటువంటి పరిణామాలకు కారణమవుతున్నాయని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధరావత్ భద్రు నాయక్, పాటీ నరసయ్య, సట్టు వీరభద్రం, అనంతరామయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, గమిడి నరసింహారావు, రాందాస్, చాగంటి చిన్న, షబ్బీర్, ఈదర చలపతి, రాములు, పద్మ , ఆంకి, గాంధీ, భూక్యతార చంద్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మరు

**కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్**

**మహేశ్వరం, ఆగస్టు 24 (నినాదం న్యూస్)**



రాజకీయ లబ్ధి కోసమే రైతుల ధర్నాల పేరుతో కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్న బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మరు అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నాయణరెడ్డి యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలు రైతులను పట్టించుకోని కెసిఆర్ ప్రభుత్వం ఇప్పుడు వారిపై ధర్నాలు, రాస్తారోకోలు పేరిట నీరు కారుస్తున్నరాని అన్నారు. రాష్ట్రంలో అర్హులైన రైతులందరికీ రుణమాఫీని కల్పించిన రైతు బంధావుడు సీఎం రేవంత్ రెడ్డిపై అనవసరమైన ఆరోపణలను కల్వకుర్తిలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ మంత్రి కే.టి.ఆర్ చేవెళ్లలో ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందని తెలిపారు. ప్రజలకు, రైతులకు వాస్తవాలు ఏమిటో బాగా తెలుసునని చెప్పారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని అందించి బి.ఆర్.ఎస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమని ఆయన తెలిపారు.

## రాజకీయ కక్షతోనే పంచాయతీ కార్యదర్శి నాగరాజు అరెస్టు

**- ఆదివాసి సంఘాల జేఏసీ**

**ఆళ్లపల్లి ఆగస్టు 24 నినాదం న్యూస్**

రాజకీయ కక్షపూరితంగా పంచాయతీ కార్యదర్శి నాగరాజును లంచం తీసుకుంటున్నారని ఇరికించి అరెస్టు చేయించారని మండల కేంద్రంలోని శనివారం ఆదివాసి సంఘాల జేఏసీ తుడుం దెబ్బ నాయకులు నిరసన తెలిపారు. తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్లు కొడెం వెంకటేశ్వర్లు, ముక్తి రాజు మాట్లాడుతూ ఏసీబీ అధికారులు అవినీతి అధికారులను పట్టుకోవడంలో మేము కూడా సంతోషి స్తున్నాము అని, అలాగే అవినీతి చేయని ఆదివాసి ఉద్యోగి పంచాయతీ కార్యదర్శి నాగరాజును రాజకీయ కక్షపూరితంగా మధ్యలో ఉండి అనవసరంగా పంచాయతీ కార్యదర్శి నాగరాజు ఇరికించారని, దీనిపై ఏసీబీ అధికారులు పునరాలోచించి పూర్తి విచారణ జరిపి అతనికి అతని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసి ఉద్యోగులు మచ్చలేని ఉద్యోగులుగా ఉన్నారని ఎక్కడ కూడా లంచం తీసుకుంటూ ఆదివాసి ఉద్యోగులు దొరకలేదని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. పంచాయతీ కార్యదర్శి నాగరాజు పంచాయతీలో మంచి పనులు చేసి ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా రెండుసార్లు కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు పొందారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాజకీయ కోణంలో ఎక్కడైనా తప్పు జరిగి చేయని తప్పుకి పంచాయతీ కార్యదర్శి నాగరాజు బలి అయి ఉండొచ్చు కానీ ఏసీబీ అధికారులు మరొకసారి పునరాలోచించుకొని పూర్తి విచారణ జరిపి అతని అతని కుటుంబానికి న్యాయం చేయాలని వారు ఏసీబీ అధికారులని కోరారు. ఈనెల 21వ తేదీన మండల పరిషత్ కార్యాలయంపై ఏసీబీ దాడుల నేపథ్యంలో ఎంపీఓ శ్రీనివాసరావుతో పాటు పంచాయతీ కార్యదర్శి తాటి నాగరాజును ఏసీబీ అధికారులు అరెస్టు చేసిన సంగతి విధితమే. ఈ కార్యక్రమంలో ఆదివాసి ఐకాస రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ దొర, ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు ధారబోయిన రమేష్, ఆదివాసి మండలాధ్యక్షులు పాయం రమేష్, గుండాల మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, తుడుం దెబ్బ నాయకులు రామ్మూర్తి, కన్నయ్య ,రామయ్య, వాసం శ్రీకాంత్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.



## బీసీలు రిజర్వేషన్ల కోసం ఉద్యమించాలి

### -బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్



**కోదాడ,ఆగస్టు 24 (నినాదం న్యూస్):** బీసీలు రిజర్వేషన్ల కోసం ఉద్యమించాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ బీసీ మహిళా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు బచ్చురాజ్యం పిలుపునిచ్చారు ఈ సందర్భంగా అనంతగిరిలో జరిగిన బీసీ సంఘం సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 50% పైగా ఉన్న బీసీలకు 23% రిజర్వేషన్లే రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించి కుల గణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది అందువల్లనే బీసీలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడం వలన అధికారంలోకి వచ్చిందని ఇప్పుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉందని అన్నారు బీసీలకు విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు ఈ రిజర్వేషన్ల కోసం బీసీలు పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు కార్పొరేషన్ మంత్రి పదవులతోపాటు బీసీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలని మండలానికి ఒక గురుకులం ఏర్పాటు చేయాలని దాంతోపాటు నిరుద్యోగ యువతకు ఉపాదా అవకాశాలను ఉపాధి అవకాశాలను కల్పించాలని డిమాండ్ చేశారు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన విద్యార్థులు నిరుద్యోగ యువత కోసం ఉద్యోగాల భర్తీ చేయాలన్నారు ఈ కార్యక్రమంలో బిసి మహిళా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు బచ్చురాజ్యం బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ గౌడ్ బీసీ నాయకులు మేక నాగేశ్వరరావు సతీష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో కృష్ణాష్టమి వేడుకలు



**చింతపల్లి, ఆగస్టు 24 (నినాదం న్యూస్) :**
మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో కృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల వేషధారణలు చూపర్లను ఎంతో ఆకట్టుకున్నాయి. చిన్నారులు కళ్లెం చరణ్ శ్రీకృష్ణుని వేషధారణలో, పల్లోజు యశస్విని గోపిక వేషధారణలో ఎంతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు వనం పద్మావతి, హెల్పర్ పుల్లమ్మ, కళ్లెం ఎల్లమ్మ, గజ్జ సరిత, కళ్లెం మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు



**నూతనకల్ ఆగస్ట్ 24 (నినాదం న్యూస్):** హిందువులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగలను శ్రీకృష్ణ జన్మాష్టమి ఒకటి అలాంటి కృష్ణాష్టమిని నాగార్జున పాఠశాలలో జరుపుకోవడం ఆనంద దయకమని కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ అన్నారు. విద్యార్థులు కృష్ణుడు గోపికల వేషధారణలో ఆలరించారు. సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబెల వుట్టికొట్టే కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కృష్ణుడి వేషాధనలో చిన్నారి కృష్ణులు ఉట్టి కొట్టి తీరును అందరిని ఆలరించింది. ఉపాధ్యాయులు యాదగిరి గౌడ్, వీరన్న ,మతిన్ ,నవ్య ,రాజేశ్వరి, మౌనిక, సునీత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం పనుల పట్ల శ్రద్ధ వహించాలి

### -ఎమ్మెల్యే, బాలు నాయక్



**చింతపల్లి, ఆగస్టు 24 ( నినాదం న్యూస్)**
గ్రామాల్లో పారిశుద్ధ్యం పనుల పట్ల శ్రద్ధ వహించాలని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అధికారులను ఆదేశించారు.దేవరకొండ నియోజక వర్గంలోని నేరేడుగొమ్ము, దేవరకొండ, డిండి మండలాల పరిధిలో ఉన్న గ్రామాలలో మౌళిక సదుపాయాలు,గ్రామాల పారిశుద్ధ్యం పై శనివారం క్యాంప్ కార్యాలయంలో ఎంపిడిఓలు,పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో మురుగునీరు రోడ్డుపైకి రాకుండా, మురుగు కాల్వల్లో మురుగు నీరు సక్రమంగా వెళ్లేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.రోడ్లకిరువైపులా ఉన్న కంప చెట్లను తొలగించాలని చెప్పారు. శానిటేషన్ సిబ్బంది అందుబాటులో ఉండాలని, దోమల నివారణ కోసం ఫాగింగ్ చేపట్టాలని ఆదేశించారు.కురుస్తున్న వర్షాల కారణంగా దోమలు, అంటు వ్యాధులు,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాలలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు.పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పి డి. శేఖర్ రెడ్డి, డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,డిండి ఎంపీడీవో డానియెల్,దేవరకొండ ఎంపీడీవో నీలిమ,నేరెడుగొమ్ము ఎంపీడీవో ప్రవీణ్ శ్రీదర్,పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల భవనం, ఇంక్యుబేషన్ సెంటర్ ఫౌండేషన్ శిలా ఫలకం ఆవిష్కరణ

**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (నినాదం న్యూస్):**
మాణిక్య సంవత్సర ప్రారంభోత్సవ వేడుకల సందర్భంగా కిట్స్ వరంగల్ పూర్వ విద్యార్థులు అలమ్నై బిల్డింగ్ (ఇంక్యుబేషన్ సెంటర్) ని విరాళంగా అందించడం గొప్ప విషయం అని ఫార్మర్ రాజ్యసభ యం పి, చైర్మన్, కిట్స్ వరంగల్ కెప్టెన్ వి లక్ష్మీకాంత రావు వెల్లడించారు.మొదటి బ్యాచ్ (1980-84) 40 సంవత్సరాల ఉత్సవానికి రూబీ రీయూనియన్ సంబురాల సందర్భంగా కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్, వరంగల్ అలమ్నై అసోసియేషన్ (కిట్స్ వరంగల్ పూర్వ విద్యార్థుల సంఘం) వారు పూర్వ విద్యార్థుల భవనం (ఇంక్యుబేషన్ సెంటర్) ఫౌండేషన్ స్టోన్ ఫలకం ఆవిష్కరణ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఫార్మర్ రాజ్యసభ యం పి, చైర్మన్, కిట్స్ వరంగల్ కెప్టెన్ వి లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి నారాయణరెడ్డి, పూర్వ విద్యార్థుల భవనం (ఇంక్యుబేషన్ సెంటర్) నిర్మాణానికి వారు అందించిన సహకారాన్ని అభినందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మేనేజింగ్ డైరెక్టర్, ఇండియన్ ఏజెన్సీస్, ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాల సరఫరాదారులు నెరెళ్ల ధనుంజయ (గర్వించదగిన పూర్వ విద్యార్థి తండ్రి, దివంగత నెరెళ్ల నవీన్ చంద్ర), గౌరవ అతిథులు మేనేజింగ్ డైరెక్టర్ వసంత టూల్స్, క్రాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ మేనేజింగ్ డైరెక్టర్, కిట్స్వా -నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు అనుగు దయానంద్ రెడ్డి, సీనియర్ ప్రోగ్రామింగ్ మేనేజర్, అమెజాన్ కస్టమర్



సర్వీస్, సీటెల్, డబ్ల్యూ ఏ యూ ఎస్ ఎ, శివ చరణ్ సింగ్, ఫార్మర్ రాజ్యసభ యం పి, చైర్మన్, కిట్స్ వరంగల్ కెప్టెన్ వి లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ ప్రొ కె అశోక రెడ్డి, పూర్వ విద్యార్థుల భవనం యొక్క ఫౌండేషన్ ఫలకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఇండియన్ ఏజెన్సీస్,ఎలక్ట్రానిక్స్ అండ్ గృహోపకరణాల మేనేజింగ్ డైరెక్టర్ నేరెళ్ల ధనుంజయ మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సంఘాలు సపోర్టు సిస్టమ్స్, ఇంటర్న్‌షిప్‌ల ద్వారా ఉపాధికి సహాయం చేయడం, జాతీయ, అంతర్జాతీయ నైపుణ్యం, మెంటార్‌షిప్, స్కాలర్‌షిప్‌లు అందించడం ద్వారా నాలుగు మార్గాల ద్వారా సానుకూల ప్రభావాన్ని చూపుతున్నాయని ఉద్ఘాటించారు.కిట్స్ పూర్వ విద్యార్థుల బలం 20వేల విద్యార్థుల ప్రయోజనం కోసం ప్రపంచవ్యాప్తంగా బలమైన కనెక్షన్‌లను నిర్వహిస్తోంది. మంచి మనిషిగా ఉండాలంటే నిజాయితీగా, నైతికంగా వ్యాపారం చేయండి అని ముగించారు.ఈ ఫౌండేషన్ స్టోన్ ఆవిష్కరణ విషయంలో అతిథి వసంత టూల్స్, క్రాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ మేనేజింగ్ డైరెక్టర్, కిట్స్వా -నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు అనుగు దయానంద్ రెడ్డి, పూర్వ విద్యార్థుల భవనాన్ని విరాళంగా అందించారు. కిట్స్వా మాజీ అధ్యక్షులు,ఇంజనీర్ జలిగమ భీమ్ రావ్ 2లక్షల 50 వేల రూపాయలు,అమృత టూల్స్, క్రాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ మేనేజింగ్ డైరెక్టర్ సురేష్ రెడ్డి, కిట్స్ సంస్థ కోసం 25 లక్షల రూపాయలు విరాళంగా ఇచ్చారు. స్థిరమైన, బలమైన సంబంధాల కోసం మంచి వైఖరితో స్నేహాన్ని కొనసాగించాలని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా కిట్స్‌డబ్ల్యు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె అశోక రెడ్డి ప్రకారం పూర్వ విద్యార్థులు ఇంటరాక్టివ్ టెక్నికల్ సెషన్‌లు, సమస్యల పరిష్కార సామర్థ్యాలను మెరుగుపరచడానికి సెమినార్‌లు, స్టార్టప్‌ల రూపకల్పన కోసం వినూత్న ఆలోచనలను నిర్వహించడం ద్వారా విద్యార్థి సంఘానికి చురుకుగా మద్దతు ఇస్తున్నారు. ప్రోగ్రామ్ ప్రారంభం నుండి యూ జి,పి జి విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్‌మెంట్ అవకాశాలను మెరుగుపరచడానికి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడమని తెలిపారు.ఈ సందర్భంగా ఫార్మర్ రాజ్యసభ యం పి. చైర్మన్, కిట్స్ వరంగల్ కెప్టెన్ వి లక్ష్మీకాంత రావు 1980లో మొత్తం విద్యార్థుల్లో ఇంజినీరింగ్ రంగంలోకి వచ్చిన వారు పది శాతం మంది మాత్రమే ఉన్నారన్నారు. ఇతర అండర్ గ్రాడ్యుయేట్ కళాశాలలు లేనప్పుడు యాజమాన్యం కిట్స్ వరంగల్ స్థాపించి, తెలంగాణ ప్రాంతంలోని ప్రజలకు గొప్ప అవకాశాన్ని కల్పిస్తుంది. కిట్స్ కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, బలమైన పూర్వ విద్యార్థుల కారణంగా ఖ్యాతిని పొందింది.పూర్వ విద్యార్థులు తాజా ఆచరణాత్మక నైపుణ్యాలను పొందేందుకు కంట్రోల్ సిస్టమ్ ల్యాబ్ స్థాపించబడింది.అలమ్నై 1980-84 మొదటి బ్యాచ్ రూబీ రీయూనియన్ బ్యాచ్‌కి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కిట్స్ వరంగల్ యాజమాన్య సభ్యులు, మేనేజింగ్ డైరెక్టర్, అమృత టోల్స్ అండ్ క్రాఫ్ట్, హైదరాబాద్, సురేష్ రెడ్డి, హెడ్ సెంటర్ ఫర్ ఐ స్క్వేర్, ఆర్ఈ ప్రొఫెసర్ కె రాజనరేందర్ రెడ్డి, పంచాయత్ రాజ్ శాఖ రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే. సురేశ్ చందర్ రెడ్డి, రిటైర్డ్ సూపరింటెండెంట్ ఇంజనీర్లు, డి కమలాకర్ రావు, ఇంజనీర్ విజయ్ ప్రకాష్, భీమ్ రావు,డి ఆర్ డి ఓ విశిష్ట శాస్త్రవేత్త యుగంధర్, పారిశ్రామికవేత్త సత్య మోహన్, కిట్స్‌డబ్ల్యు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం కోమల్ రెడ్డి, డీన్ అకడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ ౘ వేణుమాధవ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ పి రమేష్ రెడ్డి, కిట్స్‌డబ్ల్యు అలమ్నై అఫైర్స్, ఎక్స్‌టర్నల్ రిలేషన్స్ ప్రొఫెసర్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ యం శ్రీకాంత్, అలమ్నై అఫైర్స్ ఫ్యాకల్టీ ఇన్‌ఛార్జ్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఓ ఆంజనేయులు పాల్గొన్నారు.

### వరంగల్ తూర్పులో

## మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు పర్యటన

**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (నినాదం న్యూస్):**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ తూర్పు నియోజకవర్గం లో వరంగల్ ప్రధాన తపాలా కార్యాలయం దగ్గర లో గల కృష్ణ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలను మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ఆకస్మాత్తుగా తనిఖీ చేశారు. పాఠశాలలోని అన్ని తరగతి గదులను పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడి వారి యొక్క సమస్యలను, పాఠశాలలో అందుతున్న సదుపాయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అన్ని సౌకర్యాలు కల్పించడంలో సఫలీకృతమైందని ఆయన తెలిపారు. పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఏమైనా ఇబ్బందులుంటే కాలేజీ యాజమాన్యం దృష్టికి తీసుకురావాలని, అలాంటప్పుడే వాటిని సులభంగా పరిష్కరించవచ్చునని, ప్రభుత్వ ఉపాధ్యాయులు అందుబాటులో ఉండి విద్యార్థిని, విద్యార్థులకు మెరుగైన చదువు అందించాలని, విద్యార్థినీ, విద్యార్థులతో ఉపాధ్యాయులు మర్యాదగా మెలగాలన్నారు.పాఠశాల ఆవరణ మొత్తం తిరిగి పరిశీలించి పాఠశాల ప్రాంగణం శుభ్రంగా ఉంచాలనీ తెలిపారు.అలాగే దూపకుంట లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించి, త్వరితగతంగా పనులను పూర్తి చేయాలని, పేదల కల సహకారం అయ్యేలా త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ సందర్శించడం చేస్తామని తెలియజేశారు.అనంతరం వరంగల్ తూర్పు నియోజకవర్గం ఓ సిటీలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ప్రజల నుంచి



విజ్ఞప్తులను వినతులను స్వీకరిస్తు ప్రజల సమస్యలను సావధానంగా వింటూ సంబంధిత శాఖల అధికారులతో అప్పటికప్పుడే ఫోన్ లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. దీర్ఘకాలంగా వేచి చూస్తున్న తమ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడంతో ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలకు ఎల్లవేళలా కొండా దంపతులు అందుబాటులో ఉంటారని ఏ సమస్యలున్నా ప్రజలు ఎలాంటి పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చునని కార్యకర్తలకు నాయకులకు ఏ ఆపద వచ్చిన కొండా దంపతులు కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు ప్రజలకు మరోసారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఆయుష్ మిషన్‌లో భాగంగా వృద్ధాప్య వైద్య శిబిరం

**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (నినాదం న్యూస్):**
జాతీయ ఆయుష్ మిషన్ లో భాగంగా ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్య బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక వృద్ధాప్య వైద్య శిబిరం వరంగల్ కాశిబుగ్గ లోని తిలక్ రోడ్ కెవిఎస్ ఫంక్షన్ హాలుయందు శనివారం ప్రత్యేక వైద్య శిబిరం వరంగల్ జిల్లా సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కోన్ రెడ్డి మల్లారెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి కార్పొరేటర్ గుండేటి నరేందర్ కుమార్ హాజరై రిబ్బన్ కట్ చేసి సమావేశం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యం పురాణ కాలము నుండి బహుళ ప్రచారంలో ఉన్నదని, దీర్ఘకాలిక వ్యాధులను నయం చేస్తాయని, ఆయుర్వేదిక్ మందులు నిదానంగా పనిచేస్తాయని, సైడ్ ఎఫెక్ట్ లేవని,అవగాహన కలగాలని కోరారు.200 మంది వృద్ధులకు వైద్య సేవలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేసినారు. వరంగల్ ప్రభుత్వ ఆయుర్వేదిక్ వైద్యశాల సూపరిండెంట్ జి పద్మావతి మాట్లాడుతూ అనంతలక్ష్మి ప్రభుత్వ ఆయుర్వేదిక్ వైద్యశాల యందు నిత్యం 300కు పైగా అవుట్ పేషెంట్స్ వైద్య సేవలు పొందుతున్నారని, ఉచిత%శీ%గా మందులు తీసుకుంటున్నారని,60మంది వరకు ఇన్ పేషెంట్స్ ఉన్నారని,వైద్యశాల యందు సీనియర్ వైద్యులు, వైద్య బృందం ఫార్మసిస్టులో ఇతర సిబ్బంది చక్కగా పనిచేస్తున్నారని,37 రకాల వ్యాధులకు మందులు ఉన్నాయని అన్నారు. సీనియర్ వైద్యులు



డాక్టర్హరికిషన్, డాక్టర్ వసంత, డాక్టర్ శ్వేత,డాక్టర్ జ్యోతి, డాక్టర్ కమల కుమారి, హౌస్ ప్రేజేసియాన్స్ డాక్టర్ ఐశ్వర్య, డాక్టర్ అంజలి, జాతీయ ఆయుష్ మిషన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రవణ్ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఫార్మసిస్టులు ఓదేలు, దయాకర్, అజర్ పాషా వృద్ధులకు మందులు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎన్ సదానందం, ఉపాధ్యక్షులు కందుల గోవర్ధన్, జాయింట్ సెక్రెటరీ గుర్రపు నరసింహ, రాములు, సలహాదారులు డాక్టర్ ఎ రాజేంద్రప్రసాద్, రాజమౌళి, సహాయ కార్యదర్శులు మంత్రి లింగమూర్తి, జోగి రెడ్డి, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 నినాదం న్యూస్ :**
రైతులు బ్యాంకుల ద్వారా తీసుకున్న ప్రతిరుణాన్ని మాఫీ చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్ డిమాండ్ చేశారు. భూపాల్ పల్లి లోని బానోత్ వాడి తండలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రెండు లక్షల లోపు రుణాలన్ని మాఫీ చేస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరారు. ప్రతి కుటుంబంలో ఒక్కరికి ఇద్దరికీ వ్యవసాయ బ్యాంకు రుణాలు ఉన్నాయని అట్టి రుణాన్ని పరిగణంలోకి తీసుకోవాలని, వర్ష భావ పరిస్థితుల వల్ల రైతులకు దిగుబడి రాక తీసుకున్న రుణాలు రెన్యువల్ చేసుకోపోగా వడ్డీ వడ్డీ పెరిగి మోయని భారంగా మారిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ రంగ బ్యాంకులు రెండు లక్షల లోపు రుణాలు మాత్రమే ఇచ్చారని అట్టి రుణాలు ప్రతి కుటుంబంలో రెండు మూడు ఉన్నాయని రైతు తీసుకున్న అసలు తో పాటు వడ్డీని కూడా మాఫీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. బ్యాంకు అధికారులు ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని మోసపూరితమైన మాటలు చెప్పడంతో రైతులు పంట వేసుకున్న పొలం, పత్తి వేసుకున్నా భూములకు గిరివి పెట్టి అధిక వడ్డీలతో అప్పు తెచ్చి బ్యాంకులలో రుణాలు కట్టారని, రుణాలు మాఫీ కాకపోవడంతో రైతులు



తీసుకున్న అప్పులు తీర్చే పరిస్థితిలో లేరని, గిరివి పెట్టిన భూములు తమకు చేజారే అవకాశం ఉందని రైతులు పేర్కొంటున్నారని పూల్ సింగ్ నాయక్ పేర్కొన్నారు. బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గట్ల రాజన్న మాట్లాడుతూ బ్యాంకు నుండి రుణం పొందిన ప్రతి పాసుబుక్కుకు రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అజ్మీర రాజు నాయక్, భూక్యా రామ్ లాల్ నాయక్, జర్పుల విజేందర్ నాయకులు ఉన్నారు.

## రాష్ట్ర ఉత్తమ డ్రైవర్‌గా వి.వి. రెడ్డి ఎంపిక

**చింతపల్లి, ఆగస్టు 24 (నినాదం న్యూస్):**
దేవరకొండ ఆర్టీసీ డిపోకు చెందిన టిమ్ డ్రైవర్ వడ్డపల్లి వెంకట్ రెడ్డి(వి.వి రెడ్డి)కి ప్రగతిచక్రం అవార్డులలో భాగంగా రాష్ట్ర ఉత్తమ డ్రైవర్ అవార్డు లభించిందని డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు తెలిపారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ బస్సు భవన్లో శనివారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ చేతుల మీదుగా అవార్డు



తో పాటు రూ. 51 వేల రూపాయల నగదు రివార్డు అందుకున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రైవేట్ హైర్ బస్సు డ్రైవర్ ఆర్.నెహ్రూకు రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంక్ తో అవార్డు లభించిందని తెలిపారు. దేవరకొండ డిపోకు రెండు ఉత్తమ రాష్ట్ర స్థాయి అవార్డులు రావడం సంతోషకరమని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ అవార్డు గ్రహీతలను ఆయన అభినందించారు.డిపో ఉద్యోగులు, సహచరులు హర్షం వ్యక్తం చేశారు.

## పట్టుబడిన మద్యం సీసాల ధ్వంసం



**నూతనకల్ ఆగస్టు 24 (నినాదం న్యూస్):**
నూతనకల్ పోలీస్ ఠాణా ఆవరణలో నమోదైన ఆబ్కారి కేసులలో శనివారం సూర్యాపేట ఎక్సైజ్ సూపరిడెంట్ లక్ష్మణ్ నాయక్ సమక్షంలో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న అక్రమంగా మద్యం బాటిళ్లను పోలీసులు నిర్వీర్యం చేశారు. ఈనాటి కార్యక్రమంలో సూర్యాపేట ఎక్సైజ్ సీఐ మల్లయ్య,స్థానిక ఎస్సై మహేంద్రనాథ్ ,పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభ కళాశాల ఆకస్మిక తనిఖీ



**చింతపల్లి, ఆగస్టు 24 (నినాదం న్యూస్):**
దేవరకొండ పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభా కళాశాలను(బాలికల) స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్లోని వసతుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకొన్నారు. విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఆయన వెంట చందంపేట మండల మాజీ జెడ్పిటిసి బుచ్చి లచ్చీ రాం నాయక్, యువజన విభాగ నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్ పాల్గొన్నారు.

## ఆదర్శలో అలరించిన కృష్ణాష్టమి వేడుకలు




**కాటారం ఆగస్టు 24 నినాదం న్యూస్ :**
కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ హై స్కూల్లో శనివారం నిర్వహించిన ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు చిన్నారులు గోపికలు, శ్రీకృష్ణుడి వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఉట్టి కొట్టి చిన్నారులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ జనగామ కృషిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్



**చింతపల్లి, ఆగస్టు 24 ( నినాదం న్యూస్):**
మండలంలోని లక్ష్మా నాయక్ తండా కు చెందిన రామావత్ భగ్గు నాయక్ ,మంగి ల కూతురు మౌనిక , అమర్నాధ్ ల వివాహ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి, సిరాజ్ ఖాన్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్, మల్లెపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి,హరి నాయక్ , షేక్ బాలేమియా,రామవత్ హనుమంతు,మోత్య, హనుమ, శ్రీను, హేము, గోపి, పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 15లోపు షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

- హామీ నిలబెట్టుకోకుంటే ఉద్యమం ఉధృతం చేస్తాం
- మామిడిపల్లి చౌరస్తాలో జాతీయ రహదారి నిర్బంధించిన రైతులు





**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 24 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీ విషయంలో ఉన్న షరతులు తొలగించాలని డిమాండ్ చేస్తూ రైతులు శనివారం ఆర్మూర్ లోని మామిడిపల్లి జాతీయ రహదారి దిగ్బంధించారు. రాజకీయ పార్టీలకతీతంగా రైతులు రుణమాఫీ కోసం షరతులు లేకుండా చేయాలని కోరుతూ 24న జాతీయ రహదారి దిగ్బందానికి పిలుపునిచ్చిన విషయం తెల్సిందే. అయితే పోలీసులు అనుమతి విషయంలో ఆంక్షలు విధించిన రైతులు పట్టించుకోలేదు. ఆర్మూర్ మండలం మామిడిపల్లి చౌరస్తాలో జాతీయ రహదారిపై బైటాయించారు. చైతన్యవంతులైన రైతులకు ప్రసిద్ధి చెందిన నిజామాబాద్ రూరల్, ఆర్మూర్, బాల్కొండకు చెందిన రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఎలాంటి షరతులు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు రుణమాఫీని సెప్టెంబర్ 15 వరకు చేయాలని అల్టీమేటం జారీ చేశారు. శాంతియుతంగా రైతు రుణమాఫీ పై పిలుపునిచ్చిన చలో ఆర్మూర్ కార్యక్రమంలో పాల్గొన్న 3000 మంది రైతులు ముక్తకంఠంతో రుణమాఫీ షరతులు లేకుండా చేయాలని నినదించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని, హిందూ దేవుళ్ళ పై చేసిన ప్రమాణాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నిలబెట్టుకోవాలని రైతుల డిమాండ్ చేశారు. తాము రైతు రుణమాఫీ చేయమని అడగలేదని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. ఆర్మూర్ గడ్డ ఉద్యమాలకు పుట్టినిల్లని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలబెట్టుకోకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని రైతులు హెచ్చరించారు. పోలీసులు అవాంచనీయ సంఘటనలు తలెత్తకుండా బందోబస్తు చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ జాం కాకుండా వాహనాలను దారి మళ్లించారు. నిజామాబాద్ రైతులు చేపట్టిన ధర్నాకు రాజకీయ పార్టీలు పూర్తి మద్దతు ఇచ్చిన విషయం తెల్సిందే. అక్కడికి వచ్చిన పార్టీల నాయకులను రైతులు రావొద్దని కోరారు. రైతుల ధర్నా వద్దకు వచ్చిన ఎమ్మెల్యేలు మాజీలను ఇది రాజకీయ వేదికగా ఉపయోగించుకోవద్దని అన్నారు. అయితే అక్కడికి వచ్చిన మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, సీనియర్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, జీవన్ రెడ్డిలు రైతుల రుణమాఫీ కొరకు వారు చేసే దీక్షకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.


## మంచి నీటి సరఫరాలో విద్యుత్ అవాంతరాలు లేకుండా చర్యలు



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ రాంపూర్,అండర్ రైల్వే గేట్ ప్రాంతాలలో నీటి సరఫరా అవరోధాల నియంత్రణకు జనరేటర్, సంపు ఏర్పాటు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.శనివారం 56 వ డివిజన్ పరిధి లో గల వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ తో పాటు ధర్మసాగర్ నుండి అండర్ రైల్వే గేట్, రాంపూర్ ప్రాంతాలకు నీరు అందించే 60 ఎం ఎల్ డి పైపు లైన్ కు గల సంపు ను భట్టుపల్లి, అమ్మవారిపేట ప్రాంతాల్లో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ అండర్ రైల్వే గేట్ ప్రాంతానికి నీరు అందించే ధర్మసాగర్ నుండి వచ్చే ప్రధాన పైప్ లైన్ వాల్వ్ ను పరిశీలించడం జరిగిందని, నీటి సరఫరా కొనసాగే సమయం లో కరెంట్ సరఫరా లో అంతరాయం వల్ల నీటి సరఫరా దీర్ఘ కాలం నిలిచిపోతుందని, ఇట్టి సమస్యను అధిగమించడానికి ధర్మసాగర్ ఫిల్టర్ బెడ్ లో ప్రత్యేకంగా జనరేటర్ ను ఏర్పాటు చేయాలని, ఇట్టి పైపు లైన్ పరిధి లోకి రాంపూర్ ప్రాంతం కూడా వస్తుందని, ఈ ప్రాంతం ఎత్తుగా ఉండడం వల్ల (నీటి సరఫరా లెవల్స్ అందక పోవడం వల్ల) రాంపూర్ 800 కే ఎల్ ట్యాంక్ వద్ద సంపు ఏర్పాటు చేసి అట్టి నీటిని మోటార్ల ద్వారా ఈ ఎస్ ఎల్ ఆర్ ల లోకి పంపి నీటి సరఫరా చేయడం ద్వారా అండర్ రైల్వే గేట్ ప్రాంతాలతో పాటు రాంపూర్ వాసులకు అందరికి ఇబ్బంది లేకుండా సమాంతరంగా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని మేయర్ అధికారులకు సూచించారు.వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ లో పర్యటించిన అనంతరం మేయర్ మాట్లాడుతూ పబ్లిక్ హెల్త్ శాఖ గతంలో ఈ ఫిల్టర్ బెడ్ యందు మిషన్ భగీరథ పనులు నిర్వహించే క్రమం లో ఉన్న సంప్ కు కనెక్షన్ ఇవ్వక నిరుపయోగంగా ఉన్నదని, ఆ సంప్ కు వెంటనే స్లాబ్ నిర్మించి మోటార్ ఏర్పాటుచేసి ఉపయోగంలోకి తేవడం ద్వారా ఖాజీపేట, గోపాల్ పూర్ ప్రాంతాల్లో నీటి సరఫరా మెరుగు పడుతుందని మేయర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్, ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, ఈ ఈ లు మహేందర్, శ్రీనివాస్, డిఈలు సంతోష్, సారంగం, రాజకుమార్, ఏ ఈలు మోజామిల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పశువుల దొడ్డిగా మారిన పల్లె ప్రకృతి వనం...?





- పల్లె ప్రకృతి వనం పై అధికారులకు పట్టింపేది
- లక్షలు పోసి నిర్మించిన పల్లె ప్రకృతి వనాలపై పర్యవేక్షణ కరువు
- ఆహ్లాదకరమైన వనాలు.. నేడు అడవులను తలపిస్తున్న వైనం

**కోదాడ,ఆగస్టు 24 (నినాదం న్యూస్):** రాజుల పైస రాళ్లపాలు అన్న చందంగా ప్రభుత్వ అధికారుల తీరు మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.పల్లెల్లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పల్లె ప్రకృతి వనాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. కానీ క్షేత్రస్థాయిలో పల్లె ప్రకృతి వనాల పరిస్థితి అధ్వానంగా కనిపిస్తోంది. ఏదో ఊరు చివరన హడావుడిగా ఏర్పాటు చేసి వదిలేయడంతో.. అప్పుడే మైదాన ప్రాంతాలుగా మారిపోయి కనిపిస్తున్నాయి. సరైన పర్యవేక్షణ లేకపోవడంతో పల్లె వనాలపై పట్టింపే లేకుండా పోతోంది. అనంతగిరి మండలం కిష్టాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం పశువుల దొడ్డిగా మారింది. అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో పల్లె ప్రకృతి వనం రూపు లేకుండా పోయింది.పల్లె ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం అందనంత దూరమవుతోంది. ఉపాధి హామీ నిధుల కింద ఒక్కో పల్లె ప్రకృతి వనానికి రూ. 6లక్షల నిధులు మంజూరు చేశారు. ఇప్పటి వరకు జిల్లాలో కోట్ల రూపాయల నిధులను ఖర్చు చేసినట్లు అధికారిక లెక్కల ప్రకారం తెలుస్తుంది. ప్రభుత్వం ఇన్ని కోట్ల రూపాయల నిధులతో పల్లె ప్రకృతి వనాలను నిర్మించిన వాటిని సంరక్షించుకోవడంలో అధికారులు చేస్తున్నటువంటి తప్పిదాలతో ప్రభుత్వం తాము అనుకోని లక్ష్యం నెరవేర లేకపోతుందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో పల్లె ప్రకృతి వనాలపై దృష్టి సారించి, మొక్కల సంరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు.

## ఘనంగా ట్రినిటి స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు





- గోపిక, కృష్ణుడి వేషధారణల్లో ఆకట్టుకున్న చిన్నారులు
- పాఠశాలల్లో ఉట్టికొట్టే కార్యక్రమాలు
- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

**చౌటుప్పల్ ఆగష్టు 24(నినాదం న్యూస్ ):** కృష్ణ జన్మాష్టమి వేడుకలు చౌటుప్పల్ పట్టణంలోని ట్రినిటీ స్కూల్‌లో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ట్రినీటి విద్యాసంస్థల చైర్మన్ కెవిబి కృష్ణారావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.వేడుకల్లో భాగంగా చిన్నారి విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలబాలికలు చిన్ని కృష్ణుడు, గోపిక, రాధల వేషధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు. రాధాకృష్ణుల జీవిత చరిత్రను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. వెన్నకుండలతో బాలబాలికల హడావుడి ముచ్చటగొలిపింది. పిల్లనగ్రోవితో చిన్నారులు ఆటా పాటలు అందరినీ అలరించాయి. పాఠశాలకు చెందిన ప్రీ ప్రైమరీ బాలికలు 552 మంది గోపికలుగా బాలురు 631 మంది కృష్ణుని పలు వేషధారణల్లో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ కృష్ణుడు గురువులకు జగత్తుకు మొత్తం గురువని అందుకే కృష్ణం వందే జగద్గురు అంటారు అని గురువు కావాలంటే పరిజ్ఞానం సంస్కారం ఉండాలని జగతికే గురువైన కృష్ణుని వద్ద నుంచి జ్ఞానాన్ని మనం పొందాలని వారు బోధించిన భగవద్గీత ఉత్తమమైన గ్రంథముగా వెలుగుతుందని దానిలోని జ్ఞానాన్ని సంస్కారాన్ని విద్యార్థులందరూ పొందాలని కోరుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు స్ఫూర్తిని పొంది జ్ఞాన విజ్ఞానాలను పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తులకు ఘన స్వాగతం



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 24 (నినాదం న్యూస్) :** రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సుజోయ్ పాల్, జె.శ్రీనివాస్ రావు శనివారం నిజామాబాద్ పర్యటనకు హాజరైన సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులు వారికి ఘన స్వాగతం పలికారు. జిల్లా కోర్టు భవన సముదాయంలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కాన్ఫరెన్స్ హాల్ లో మూడు రోజుల పాటు కొనసాగిన కమ్యూనిటీ మీడియేటర్ల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ముందుగా వారు స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం వద్దకు చేరుకుని, పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా జడ్జి సునీత కుంచాల, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఆయా శాఖల జిల్లా అధికారులు, న్యాయ శాఖ అధికారులు, న్యాయవాదులు, బార్ అసోసియేషన్ ప్రతినిధులు హైకోర్టు జడ్జీలను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా జడ్జి, కలెక్టర్ తో హైకోర్టు న్యాయమూర్తులతో భేటీ అయ్యారు.

## బదిలీపై వెళ్లిన తహసీల్దార్ విజయకుమార్



**చింతపల్లి, ఆగస్టు 24 (నినాదం న్యూస్) :** మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దారుగా పనిచేసిన పి .విజయ్ కుమార్ హైదరాబాదుకు బదిలీ అయ్యారు. తాసిల్దారుగా విజిలెన్స్ అధికారిగా ,ఉత్తమ సేవలు అందించిన ఆయనను హైడ్రా కు బదిలీ చేసినట్టు తెలుస్తోంది. ప్రస్తుత డిప్యూటీ తహసిల్దార్ అర్షద్ పూర్తి ఇన్చార్జి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన తాసిల్దార్ విజయ్ కుమార్ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అర్షద్, కంప్యూటర్ ఆపరేటర్ శివ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మండల స్థాయి క్రీడా పోటీలు



**చింతపల్లి, ఆగస్ట్ 24 (నినాదం న్యూస్) :** మండలంలోని కుర్మపల్లి గ్రామ ఉన్నత పాఠశాలలో ఈనెల 23 నుంచి నిర్వహించిన 68 వ ఎస్ జి ఎఫ్ ఐ మండల స్థాయి క్రీడా పోటీలు శనివారం ముగిశాయి. మండలంలోని వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థిని, విద్యార్థులు కోకో, వాలీబాల్, కబడ్డీ ,తదితర ఈవెంట్లలో పోటీలలో పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన జట్లకు మండల విద్యాధికారి గురువా రావు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పద్మాచారి, డివిజన్ ఆటల పోటీల ఇంచార్జి సౌజన్య, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ మల్లేష్ యాదవ్, కట్ట మహేష్, అనిత శ్రీశైలం, ఈరటి యాదయ్య , ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ నారాయణరెడ్డి,సూక్ష్మ కళాకారుడు ముంజంపల్లి విద్యాధర్, సంఘ సేవకుడు వారాల పెద్ద రామచంద్రయ్య యాదవ్, వివిధ పాఠశాల పి డి.లు, తదితరులు పాల్గొన్నారు. ఆటల పోటీల నిర్వాహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి పాఠశాల హెడ్మాస్టర్ పద్మాచారి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ గా ప్రో. డా.శివ ప్రసాద్



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 24 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ గా ప్రో. డా కే. శివ ప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఆఫ్ తెలంగాణ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ గా పని చేసిన అడిషన్ డిఎంఇ. ప్రో. డా. ఇందిరా గాంధి మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ గా బదిలీ చేశారు. ఆమె స్థానంలో నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో పని చేస్తున్న ప్రో. నాగ మోహన్ ఇంచార్జీగా వ్యవహరించారు. ప్రస్తుతం ప్రభుత్వ వైద్య కళాశాల నిజామాబాద్ లో సైకియాట్రి ప్రోఫేసర్ గా పని చేస్తున్న డాక్టర్ కే శివ ప్రసాద్ ను నియమించారు. నూతన ప్రిన్సిపాల్ శివ ప్రసాద్ త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు.

## అనన్య కుటుంబాన్ని పరామర్శించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 24 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ నగరంలోని ఆనంద్ నగర్ లో ఇటీవల మురుగు కాల్వలో పడి మృతిచెందిన అనన్య కుటుంబాన్ని శనివారం అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పరామర్శించారు. సంఘటనకు గల వివరాలు స్థానికులతో,అధికారులతో మాట్లాడి ఎమ్మెల్యే తెలుసుకున్నారు. అనంతరం ధన్ పాల్ మాట్లాడుతూ అనన్య మరణం చాలా బాధాకరమైందని తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటినుండి మునిసిపల్ కమీషనర్, అధికారులకు పలుమార్లు డ్రైనేజీలపై హెచ్చరించారు. నగరంలో లోతట్టు ప్రాంతాలలో డ్రైనేజీ, రోడ్స్, నాలా కబ్జాల సంబంధిత సమస్యలపై దృష్టి పెట్టాలని సూచించిన ఇప్పటివరకు పూర్తి స్థాయిలో పనులు జరగకపోవడం పై మండిపడ్డారు.

## అంతర్గత రోడ్ల నిర్మాణం, సీసీ డ్రైన్, రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హనుమకొండ లోని 5వ డివిజన్ కొత్తూరు జెండా లో రూ 40లక్షల తో అంతర్గత రోడ్ల నిర్మాణం, సీసీ డ్రైన్, రోడ్డు మరమ్మత్తుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి.స్థానిక కాలనీ వాసుల తో మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంలో ప్రజల సహకారం ఉండాలని, దూరదృష్టి తో రోడ్డు పనులకు అటకం లేకుండా చూడాలని తెలిపారు. శంకుస్థాపన చేసిన పనులను సకాలంలో పూర్తిచేయాలని, అధికారులకు సూచించారు.డివిజన్ లలో పాత పైపుల వలన త్రాగునీటి సమస్య ఉందని మహిళలు తెలియజేయడంతో వెంటనే స్పందించి మరమ్మత్తులకు నిధులను కేటాయించారు.అనంతరం డివిజన్ లో ఉన్న పోచమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, మాజీ కార్పొరేటర్ విద్యాసాగర్, నల్లబోలు సతీష్, డివిజన్ అధ్యక్షురాలు స్రవంతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్, నాయిని లక్ష్మారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు ముప్పిడి శ్రవణ్, సతీష్, కాలనీ అధ్యక్షులు రాజేశ్వర్ రావు, సురేష్, వేణు, రమేష్, వెంకటేశ్వర్లు, బంక రాకేష్, యూత్ నాయకులు రాకేష్, సత్యనారాయణ, ప్రశాంత్, శుభాష్, కాంగ్రెస్ పార్టీ సీనియయ్ నాయకులు, మహిళా నాయుకురాళ్లు, యువజన నాయకులు, కాలనీ వాసులు, అధికారులు పాల్గొన్నారు.

## జన సమర్ధ ప్రదేశాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

**-భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జన సమర్ధ ప్రదేశాల్లో తప్పక సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్, మెడికల్ కాలేజీ తో పాటు పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పి అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సీసీ కెమెరాలతో నేరాల అదుపుతో పాటు, నేరస్తులను గుర్తించేందుకు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో కమండ్ అండ్ కంట్రోల్ ద్వారా 24 గంటలు సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రజలు తమ ఇల్లు ,ఆఫీసు, ముఖ్య కార్యాలయాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఇలా చేయడం ద్వారా భద్రతా, నిఘా పెంచుకోవచ్చని ఎస్పి అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజల భాగస్వామ్యం అవరమని ఎస్పి పేర్కొన్నారు.

## తెలంగాణ ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో జంగా, శివసేన రెడ్డి, జితేందర్ రెడ్డిలకు ఘన సన్మానం



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 (నినాదం న్యూస్):** తెలంగాణ ఖో ఖో అసోసియేషన్ రాష్ట్ర, ఉమ్మడి వరంగల్ జిల్లా ఖో ఖో సంఘం అధ్యక్షులు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ సంఘం చైర్మన్ గా ఉన్నా జంగా రాఘవరెడ్డి ఇటీవల తెలంగాణ కో- ఆపరేటీవ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటేడ్ రాష్ట్ర చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్బంగా శనివారం హైదరాబాద్ బషీర్ బాగ్ లో గల పరిశ్రమ భవన్ లో తెలంగాణ ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జంగా రాఘవరెడ్డి ని, ప్రత్యేక ఆహ్వానితులు గా విచ్చేసిన తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి, ముఖ్య సలహాదారులు ఏ పీ జితేందర్ రెడ్డి గార్లను గణనంగా సన్మానించారు.
అనంతరం తెలంగాణ ఖో ఖో అసోసియేషన్ రాష్ట్ర వార్షిక సర్వసభ్య సమావేశ%శీ% నిర్వహించి 2024-25 సంవత్సరానికి గాను ఖో ఖో పోటీల నిర్వహణ కేటాయింపులు జరిపి జంగా రాఘవరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉమ్మడి పది జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు, జాతీయ, అంతర్జాతీయ రిఫరీలు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి వేడుకలు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 ( నినాదం న్యూస్) :** సూర్యాపేట పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణతో అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## అనన్య కుటుంబానికి నష్టపరిహారం చెల్లించండి

**-కలెక్టర్‌కు వినతి పత్రం అందించిన బీఆర్ఎస్ నాయకులు**



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 24 (నినాదం న్యూస్) :** చిన్నారి అనన్య కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని బీఆర్ఎస్ నగర అధ్యక్షులు సిర్ప రాజు శుక్రవారం కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ మూడు రోజుల క్రితం నిజామాబాద్ నగరంలోని ఆనంద్ నగర్ ప్రాంతంలో కాలువలో పడి మృతి చెందిన అనన్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## పరిసరాల పరిశుభ్రతపై సభ్యులకు అవగాహన



**జమ్మికుంట ఆగస్టు 23 (నినాదం న్యూస్):**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఎస్ హెచ్ జి సంఘ సభ్యులకు పరిసరాల పరిశుభ్రతపై మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి మహిళా ముందడుగు వేసి పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుతూ, వర్షాల వల్ల నీరు నిల్వ ఉన్న చోట ప్రతి శుక్ర, మంగళ వారాలలో డ్రై డే నిర్వహించి, మీ ఇంటితో చుట్టూ పక్కల ఇండ్లలో కూడా డ్రై డే చేయు విధంగా అవగాహన కల్పించాలన్నారు.నీరు నిల్వ ఉన్న చోట దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు పాటించాలని అన్నారు. వార్డులలో వచ్చే చెత్త బండికి తడి, పొడి చెత్తను వేరు చేసి వాహనాలకు అందించాలన్నారు. ప్రతి సంఘ సభ్యురాలు బ్యాంకు ద్వారా అందించే రుణాలతో ఆర్థిక ఎదుగుదలకు ఉపయోగించాలని కమీషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, సిఎల్ఆర్పీ జ్యోతి, ఆర్పీలు ఆర్షియా, షాహీనలతో పటు పలు సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విషజ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

### -కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్



**జమ్మికుంట ఆగస్టు 24 (నినాదం న్యూస్):**
వర్షాకాలంలో వచ్చే సీజనల్ గాజుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే కరీంనగర్ జిల్లాలో డెంగ్యూ,విష జ్వరాలు విపరీతంగా పెరుగుతున్నందున హుజురాబాద్ నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ దవాఖానలో ప్రజలకు కావాల్సిన అన్ని సౌకర్యాలను ప్రభుత్వ హాస్పిటల్స్ లో ఏర్పాటు చేసినట్లు నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ ఒక ప్రకటన లో తెలిపారు. హాస్పిటల్ కి వచ్చే రోగుల పట్ల సిబ్బంది వారికి కావలసిన సౌకర్యాలు మెరుగుపరిచి అప్రమత్తంగా ఉండాలని నియోజకవర్గంలోని ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లకు ఆయన సూచించారు.రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సౌకర్యాలు మెరుగుపరిచేందుకు జమ్మికుంట ఆసుపత్రికి రూ15 లక్షలు హుజురాబాద్ ఆసుపత్రికి రూ 15 లక్షలు కలిపి 30 లక్షలు ఇప్పటికే మంజూరు చేశామని,రాబోయే రోజుల్లో మరింత నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని తెలిపారు.విష జ్వరాలు అధికంగా వ్యాపిస్తున్నందున ప్రజలందరూ తమ ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ప్రభుత్వ దవాఖానకు వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఇప్పటికే ఆదేశించామని ఆయన చెప్పారు.

## ప్రభుత్వ అనుమతి లేకుండా,అమెరికాకు వెళ్లిన మేయర్ పై చర్యలు తీసుకోవాలి

### -కార్పొరేటర్ మెండి శ్రీలత చంద్రశేఖర్ (మార్వల్ )



**కరీంనగర్, ఆగస్టు 24(నినాదం న్యూస్ ):**
పాలనను విస్మరించి, ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా, ఇంచార్జి బాధ్యతలు అప్పగించకుండా వ్యక్తిగత పనులపై నెల రోజుల పాటు అమెరికాకు వెళ్లిన మేయర్ పై చర్యలు చేపట్టుట గురించి, శనివారం రోజున 44డివిజన్ కార్పొరేటర్ మెండి శ్రీలత చెంద్రశేఖర్ (మార్వల్) జిల్లా కలెక్టర్ ను కలిసి విజ్ఞప్తి చేశారు.కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ గా ఉన్న యాదగిరి సునీల్ రావు తన వ్యక్తిగత పనులపై అమెరికా పర్యటనకు వెళ్లారు. మున్సిపల్ నిబంధనల మేరకు మేయర్ విదేశాలకు వెళ్లాల్సి వస్తే ఖచ్చితంగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సిన అవసరం ఉంది. లేదా మేయర్ లేని సమయంలో ఇంచార్జి బాధ్యతలు అప్పగించడం ఆనవాయితీ. కానీ మేయర్ సునీల్ రావు ప్రభుత్వ అనుమతి తీసుకోకుండా, ఎవరకి ఇంచార్జి బాధ్యతలు అప్పగించకుండా పాలనను గాలికి వదిలేసి విదేశాలకు వెళ్లారు. మేయర్ రూ.65 వేలు గౌరవ వేతనం పొందుతున్నప్పుడు ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సింది.

## పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాల పంపిణీ



**మల్యాల, ఆగస్టు 24 ( నినాదం న్యూస్):**
మల్యాల మేజర్ గ్రామపంచాయతీ 16వ వార్డు మాజీ సభ్యురాలు గాండ్ల జ్యోతి పుట్టినరోజు సందర్భంగా గ్రామపంచాయతీ పారిశుద్ధ సిబ్బందికి నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతి తో పాటు మల్యాల సిఐ నీలం రవి విద్యుత్ కార్మిక సంఘం నాయకులు గాండ్ల ఆంజనేయులు పాల్గొన్నారు.

## ప్రతి సలహా, సూచన రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తాం

**జగిత్యాల ఆగస్టు 24 నినాదం న్యూస్ :**
నూతన ఆర్ ఓ ఆర్ చట్టం 2024 ముసాయిదాపై చర్చ వేదికలో ప్రతి ఒక్కరూ ఇచ్చిన సలహాలు, సూచనలు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. నూతన ఆర్ ఓ ఆర్ చట్టం 2024 ముసాయిదాపై చర్చవేదికను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో శనివారం నిర్వహించగా, కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేష్, రాజేశ్వర్ హాజరయ్యారు.
ఈ చర్చకు జిల్లాలోని రైతులు, రైతు సంఘం నాయకులు, రెవెన్యూ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు తరలి వచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. అందరి సలహాలు, సూచనల పై ఒక నివేదిక తయారు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు. అనంతరం సిరిసిల్ల ఆర్డీవో నూతన ఆర్ ఓ ఆర్ చట్టం 2024 ముసాయిదాలోని ప్రతి అంశాన్ని అందరికీ వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ముగ్గురు నిపుణులతో కమిటీ వేసిందని, దాదాపు 18 రాష్ట్రాల్లో అధ్యయనం చేసి, ఆరు నెలల్లోనే ఈ ముసాయిదాను తయారు చేసిందని తెలిపారు. భూ సమస్యలు రాకూడదనే ఉద్దేశ్యంతో చట్టం చేయనుందని పేర్కొన్నారు. దీనిపై ఇప్పటికే ఆన్లైన్లో సలహాలు, సూచనలు స్వీకరించిదని గుర్తు చేశారు.

# ఆనందోత్సహాల మధ్య అల్ఫోర్స్ ముందస్తు శ్రీకృష్ణాష్టమి ఉత్సవాలు

**కరీంనగర్,24(నినాదం న్యూస్ ):**
కృష్ణజన్మాష్టమి హిందు ఇతిహాసాలలో శ్రీమహావిష్ణు ఎనిమదవ అవతారం శ్రీకృష్ణుని జన్మదినమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో ముందస్తుగా ఆనందోత్సవాల మధ్య ప్రాంగణంలో నిర్వహించి నటువంటి ముందస్తు శ్రీకృష్ణాష్టమి ఉత్సవు ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీకృష్ణుని విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి దేదిప్యమానంగా వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ పండుగను వివిధ పేర్లతో జరుపుకుంటారని తెలుపుతూ ఈ పర్వదినాన భక్తులు మధ్యాహ్నం ఉపవాసం పాటించి మరియు సాయంకాలాన శ్రీకృష్ణున్ని చాలా గొప్పగా ఆరాధిస్తారని తెలుపుతూ శ్రావణమాసంలో లభించే వివిధ రకాల పండ్లు, అటుకులు, బెల్లం కలిపిన వెన్న, పెరుగు తదీతర ప్రసాదాలు స్వామి వారికి నైవేద్యంగా సమర్పించడంతో సుఖవంతమైన జీవితంతోపాటు శాంతి నెలకొంటుందని చెప్పారు.శ్రీకృష్ణుడి జన్మస్థలమైన మధురలో స్వామి వారికి ప్రీతి పాత్రమైన





బృందావనంలో ఆకాశమే హద్దుగా విద్యుత్ దీపకాంతుల మధ్య, సుగంద భరితమైన పుష్పాలతో, వల పంచామృతాలతో, సుగంధద్రవ్యాలతో అభిషేక కార్యక్రమాన్ని చాలా వేడుకగా నిర్వహించి వివిధ రకాల ప్రసాదాలను భక్తులకు పంపిని చేసి వారికి ఆశీస్సులు అందజేస్తారని చెప్పారు.పాఠశాలలో సైతం విద్యార్థులో భక్తిబావాన్ని పెంపొందించే విధంగా పలు కార్యక్రమాలను చేపటుతునట్లు తెలుపుతూ అందులో భాగంగానే నేడు శ్రీకృష్ణుని చరిత్ర తెలియజేయానికై పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించడం జరిగినదని చెప్పారు. సుమారు 200 మంది విద్యార్థులు శ్రీకృష్ణుని గోపికల వేషాధారణలతో విచ్చేసి పండుగ వాతవర్ణాన్ని రెట్టింపు చేశారు. విద్యార్థులు ప్రదర్శించినటువంటి జైశ్రీకృష్ణ జైశ్రీకృష్ణ, హరేకృష్ణ హరేకృష్ణ, మధురాదిపతే కృష్ణ తదితర నృత్య ప్రదర్శనలు చాలా ఆకట్టుకున్నాయి, ప్రత్యేకంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి శ్రీకృష్ణుని జన్మ వృతాంతం విరణ నూతన ఉత్సాహాన్ని నింపింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## కాకతీయ ఈ టెక్నో స్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

- విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు అందించడమే కాకతీయ లక్ష్యం
- కాకతీయ విద్యా సంస్థల చైర్మన్ ఆవిర్నేని సుధాకర్ రావు
- అలరించిన చిన్నారుల కృష్ణుడు, గోపికల వేశాధారణ




**జమ్మికుంట ఆగస్టు 24 (నినాదం న్యూస్):**
జమ్మికుంట పట్టణంలోని కాకతీయ ఈ టెక్నో స్టేట్, సిబిఎస్ఈ పాఠశాలలో శనివారం రానున్న కృష్ణాష్టమిని పురస్కరించుకొని ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ వేడుకలకు పిల్లలందరూ కృష్ణుడు, గోపికల వేషధారణతో అలరించారు. చిన్నారుల ఆటపాటలతో పాఠశాల మొత్తం సందడి నెలకొంది. దీనిలో భాగంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేసి పిల్లల చేత ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. పిల్లలందరికీ చిన్నతనం నుండే సంస్కృతీ సాంప్రదాయాలను అలవర్చి ప్రజలంతా సమానమనే భావన కలుగుతుందనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్%ఉ%చైర్మన్ ఆవిర్నేని సుధాకర్ రావు తెలిపారు. కాకతీయ విద్యాసంస్థల్లో విద్యార్థులకు విద్యతోపాటు వినోదం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను బయటకు తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఆయన విద్యార్థులకు తల్లిదండ్రులకు ముందస్తు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు సుధాకర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. కాకతీయ విద్యాసంస్థల్లో చదువుకున్న ప్రతి విద్యార్థికి మంచి భవిష్యత్తు ఉంటుందని విద్యతోపాటు క్రమశిక్షణను అందించడమే కాకతీయ స్కూల్స్ లక్ష్యమని ఆయన ఈ సందర్భంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి అనుభవజ్ఞులైన అర్హత కలిగిన అధ్యాపకులచే విద్యాబోధన చేయడం ఒక కాకతీయ విద్యా సంస్థలకు సాధ్యమని ఆయన మా ప్రతి విజయం వెనక మమ్మల్ని నమ్మి మా పాఠశాలకు తమ విద్యార్థులను పంపిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రోత్సాహం ఎంతగానో ఉందని ఆయన వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇప్పటివరకు అత్యుత్తమ ఫలితాలను అందిస్తున్నామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి




**మల్యాల ,ఆగస్టు 24 (నినాదం న్యూస్) :**
మల్యాల మండలంలోని మల్యాల ఎక్స్ రోడ్డు వద్ద ఉన్న ఆల్ఫోర్స్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో శ్రీకృష్ణుని విగ్రహానికి వేదమంత్రాల మధ్య ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ పాఠశాలల చైర్మన్ డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణాష్టమి యువతలో ఉత్సాహాన్ని నింపుతుందని, ఆనందోత్సవాల మధ్య భక్తి భావంతో కృష్ణాష్టమి వేడుకలు గ్రామ గ్రామాన ప్రజలు నిర్వహించుకుంటారని అన్నారు. శ్రీకృష్ణుడు జన్మించిన మన దేశంతో పాటు యావత్ ప్రపంచంలో కృష్ణాష్టమి వేడుకలను కోలాహలంగా నిర్వహించుకుంటారని, ఉత్సాహానికి, ఆప్యాయతకు మారుపేరుగా నిలుస్తున్న శ్రీ కృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కృష్ణునికి ఇష్టమైన రకారకాల నైవేద్యాలను కృష్ణునికి సమర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంద మంది చిన్నారులు శ్రీకృష్ణుని, గోపికల వేషధారణతో అలరించారు. ఈ సందర్భంగా నందగోపాల అంటూ చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శన ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పారమిత విద్యాసంస్థలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**కరీంనగర్, ఆగస్టు 24(నినాదం న్యూస్ ):**
స్థానిక నగరంలోని పారమిత విద్యాసంస్థలలో శ్రీ క్రిష్టాష్టమి వేడుకలు నయనానందకరంగా నిర్వహించారు.ఇట్టి వేడుకలను విద్యాసంస్థల డైరెక్టర్ అనూకర్ రావు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ వేడుకల్లో చిన్నారులు వేసిన గోపికలు చిన్ని కృష్ణుని వేషదారణలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణ ను తెచ్చాయి. వేడుకల్లో భాగంగా ఉట్టి కొట్టే కార్యక్రమంలో చిన్నారులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. విద్యార్థులచే నిర్వహించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను పాఠశాల చైర్మన్ డాఇ.ప్రసాద రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు అనూకర్ రావు,వియుయం. ప్రసాద్, రమణ, వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవితా ప్రసాద్, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పద్మశాలి చేనేత సహకార సంఘం అధ్యక్షులకు సన్మానం



**జమ్మికుంట, ఆగస్టు 24( నినాదం న్యూస్):**
ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం"అధ్యక్ష పదవి ఎన్నికలకు సంబంధించి"సహకరించిన చేనేత సహకార సంఘం అధ్యక్షులు ఎలిగేటి ఉపేందర్, ఉపాధ్యక్షులు వేముల యాదగిరి, కార్యాలయం మేనేజర్ నక్క వైకుంఠం, ఎలక్షన్ ఆఫీసర్ గా వ్యవహరించిన ఎలగందుల వెంకటేశ్వర్లు కి తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా శాలువా కప్పి సన్మానించారు.. ఈ కార్యక్రమానికి పద్మశాలి జిల్లా కన్వీనర్ అడిచర్ల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ..ఈ కార్యక్రమంలో రంగాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొక్కుల సమ్మయ్య, చెల్పూర్ గ్రామ సంఘం అధ్యక్షుడు ఆడెపు సమ్మయ్య, దేవయ్య , బింగి రాణి, కూరపాటి రామచంద్రం, బండి కోటేశ్వర్, మంతిని శ్రీహరి, తిరుపతి(గార్మెంట్), కుడికాల సాయి, ఇప్పలపల్లి చంద్రశేఖర్, పద్మశాలి కుల బాంధవులు చేనేత కార్మికులు పాల్గొన్నారు..

## కొండగట్టులో జిల్లా పౌరసరపరాలాధికారి పూజలు



**మల్యాల, ఆగస్టు 24(నినాదం న్యూస్) :**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిధానంలో సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి శనివారం పూజలు నిర్వహించారు. జగిత్యాల జిల్లా పౌరసరపాల అధికారిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఆయన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, శ్రీ స్వామివారి ప్రసాదాన్ని అందించి ఆశీర్వదించారు. ఆయన వెంట ఏ సి ఎస్ ఓ నిత్యానందం, డిప్యూటీ తహసిల్దార్ లు శ్రీనివాస్, వరప్రసాద్, స్వామి తదితరులు ఉన్నారు.

## సిఎంఎ లో 35 వ ర్యాంకు సాధించిన విద్యార్థి సముద్రాల విజయ్

### -జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చిన వికాస్
### -వికాస్ కు శుభాకాంక్షల వెల్లువ



**జమ్మికుంట, ఆగస్టు 24 (నినాదం న్యూస్) :**
హుజురాబాద్ పట్టణానికి చెందిన విద్యార్థి సముద్రాల వికాస్ సిఎంఎ పరీక్షల్లో జాతీయ స్థాయిలో 35 వ ర్యాంకు సాధించాడు. పట్టణానికి చెందిన ప్రయివేటు ఉద్యోగి సముద్రాల వేణుగోపాల్ రమాదేవి దంపతుల కుమారుడైన వికాస్ ఈ ఏడాది జులైలో జరిగిన చార్టెడ్ అకౌంటెన్సీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాడు. అలాగే కాస్ట్ మేనేజ్మెంట్ అకౌంట్ సి ఎం ఏ పరీక్షల్లో జాతీయ స్థాయిలో 35 వ ర్యాంకు సాధించాడు. దీనికి జాతీయ స్థాయిలో 16 వేల మందికి పైగా దరఖాస్తు చేసి పరీక్షలకు హాజరు కాగా వికాస్ 35వ ర్యాంకు సాధించి విజయ కేతనం ఎగరవేశాడు. వికాస్ తాత సముద్రాల సత్తయ్య, కనకలక్ష్మి దంపతులు స్థానిక మార్కెట్ రోడ్డులో కిరాణం దుకాణం నిర్వహిస్తున్నారు.

**మొదటి నుండి మెరిట్ విద్యార్థే...**
వికాస్ మొదటి నుండి విద్యలో రాణిస్తున్నాడు. చార్టెడ్ అకౌంటెంట్ కావాలని చిన్నప్పటి నుండి లక్ష్యంగా పెట్టుకున్నాడు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కూడా ఆ దిశగా ప్రోత్సహించారు. వికాస్ ఐదో తరగతి వరకు కరీంనగర్ లోని మణిదీప్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ లో, ఆరు నుండి పదో తరగతి వరకు కరీంనగర్ లోని ప్రభుత్వ సవరణ్ స్కూల్ లో, ఇంటర్ తెలంగాణ మోడల్ స్కూల్ కమ్ జూనియర్ కళాశాల తిమ్మాపూర్లో, సిఎ హైదరాబాద్ ఎస్సార్ నగర్ లోని లక్ష్య అకాడమీలో చదివాడు. విద్యలో, అకౌంటెన్సీలో మొదటి నుండి ఆసక్తితో చదివి ప్రతిభ కనబరుస్తూ వస్తున్నాడు. సిఎంఎ ద్వారా ప్రభుత్వ, ప్రయివేటు రంగాల్లోని ఉత్పాదకతను సంబంధించిన పరిశ్రమలు సంస్థల్లో మంచి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. భవిష్యత్లో సొంతంగా ఏదైనా సంస్థను స్థాపించి కొద్ది మందికి ఉపాధికల్పించాలనే లక్ష్యంతో వికాస్ పనిచేస్తున్నారు. తల్లిదండ్రుల, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం వల్లే తాను జాతీయ స్థాయిలో ర్యాంకు సాధించగలిగానని వికాస్ తెలిపాడు.

**అభినందనల వెల్లువ...**
హుజురాబాద్ కు చెందిన సముద్రాల వికాస్ సిఎంఎ పరీక్షల్లో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చి 35వ ర్యాంకు సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ గందె రాధికా శ్రీనివాస్, విశ్రాంత ఏంఈఓ ఆలేటి మదన్ మోహన్ రెడ్డి, కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య నర్సింహారెడ్డి, తాళ్లపల్లి శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు ఎస్ రాజేంద్ర ప్రసాద్, యంసాని శశిధర్, గంగిశెట్టి ప్రభాకర్, కొమురవెల్లి రఘువీర్, బీజేపీ పట్టణాధ్యక్షుడు గంగిశెట్టి రాజు, 1989 పూర్వ విద్యార్థులు, ప్రతినిధులు పోతిరెడ్డి రవీందర్, చలసాని వీరయ్యచౌదరి, నరహరి తిరుపతిరెడ్డి, నాగమల్ల శ్రీనివాస్, దేవోజుల శ్రీనివాస్, పరాంకుశం దిలీప్ కుమార్, రామక గోపిశర్మ, రావులకార్ వెంకటేష్ తదితరులు హర్షం వ్యక్తం చేసారు.

## బదిలీపై వెళ్తున్న ఏఈఓకు ఘన సన్మానం



**జమ్మికుంట, ఆగస్టు 24 (నినాదం న్యూస్) :**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట అగ్రికల్చర్ ఆఫీసర్ లక్ష్మణ్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొన్నగంటి సంపత్ కుమార్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఏ ఈ ఓ 8 సంవత్సరాలలో రైతులకు చేసిన సేవలను ఆయన కొనియాడారు .ఈ కార్యక్రమంలో సింగిల్ విండో సి ఈ ఓ జ్జా రవీందర్, డైరెక్టర్లు , రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ వార్డు సభ్యుని మృతి



**మల్యాల ,ఆగస్టు 24 (నినాదం న్యూస్) :**
మల్యాల మండల కేంద్రా నికి చెందిన మాజీ వార్డు సభ్యుడు, అంబేద్కర్ సం ఘం మల్యాల మండల నాయకుడు మల్యాల దేవయ్య అనారోగ్యంతో శనివారం జగిత్యాలలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యుల ద్వారా తెలిసింది. మల్యాల మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యునిగా పలుసార్లు ఎన్నికైన దేవయ్య మృతి పట్ల చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తన ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చారు. దేవయ్య మరణ వార్త తెలియగానే మల్యాలలోని దేవయ్య ఇంటికి వెళ్లి అతని మృతదేహానికి నివాళి అర్పించారు. దేవయ్య మరణానికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగం శ్రీనివాస్, బద్దం తిరుపతి రెడ్డి ఎండి అజహర్ , జనగాం శేఖర్ , దొంతరవేని శేఖర్, గుండేటి సంతోష్, గుడిసె రవి, మల్యాల గణేష్ ,చందు తదితరులు ఉన్నారు.



# క్యాప్సికంతో ఎన్ని లాభాలంటే?

## ఉబకాయాన్ని కరిగించే పోషకాలు ఎక్కువ

- లుటిన్, జియాక్సంతిన్ పోషకాలు పుష్కలం
- కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలోనూ కీలకపాత్ర

క్యాప్సికమ్‌లో విటమిన్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఐరన్ లోపాన్ని తగ్గిస్తుంది. రక్తహీనతను కూడా నిరోధిస్తుంది. బరువు తగ్గడానికి క్యాప్సికమ్ చక్కగా ఉపయోగపడుతుంది. క్యాప్సికమ్‌లో ఉబకాయాన్ని కరిగించే పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. క్యాప్సికంలో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలను తగ్గిస్తుంది.కంటి ఆరోగ్యానికి క్యాప్సికమ్ ఎక్కువగా పనిచేస్తుంది. క్యాప్సికమ్‌లో లుటిన్, జియాక్సంతిన్ పోషకాలు పుష్కలంగా ఉంటాయి. క్యాప్సికంలో ఉంటే బీటా కెరోటిన్ కళ్ళ ఆరోగ్యానికి చాలా మంచిది. కంటి చూపును మెరుగుపరచడమే కాకుండా అన్నిరకాల కంటి సమస్యలను తగ్గించేందుకు ఎంతగానో సహాయపడుతుంది. దీంతోపాటు రేచీకటి వంటి సమస్యలు రాకుండా చేస్తుంది.



క్యాప్సికం కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలోనూ కీలకపాత్ర పోషిస్తుంది. గుండె జబ్బులతో పాటు ఇతర సమస్యలతో బాధపడుతున్న వారు క్రమం తప్పకుండా క్యాప్సికం తమ ఆహారంలో చేర్చుకోవాలని చెబుతున్నారు. క్యాప్సికంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని కాపాడతాయి. చర్మంపై ముడతలు, మచ్చలు ఏర్పడకుండా శరీరాన్ని రక్షిస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. క్యాప్సికమ్‌లో క్యాప్సైసిన్ అనే పోషకం ఉంటుంది. ఇది చర్మాన్ని అనేక సమస్యల నుంచి రక్షిస్తుంది. క్యాప్సికమ్ చర్మ ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరుస్తుంది. క్యాప్సికమ్ లో యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి ఫంగల్ ఇన్ఫెక్షన్, బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్స్ ను నివారించడంలో సూపర్ గా సహాయపడుతాయి.

క్యాప్సికం లో ఉండే గుణాలు కీళ్ల నొప్పులను నియంత్రించేందుకు కూడా కీలక పాత్ర పోషిస్తాయి. ఇందులో ఉండే క్యాప్సైసిన్ యూరిక్ యాసిడ్ ను నియంత్రించేందుకు ఎంతగానో సహాయపడుతుంది. అంతేకాకుండా అనేక రకాల సమస్యలను తగ్గించేందుకు కీలక పాత్ర పోషిస్తుంది.

## అవని




### జాజికాయ నీళ్లు
# ఆరోగ్యానికి వరం..

జాజికాయ నీటిని ప్రతి రోజూ క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి. గ్లాసు జాజికాయ నీటితో జీర్ణక్రియ మెరుగుపడుతుంది.కడుపు అసౌకర్యం దూరం అవుతుంది. అలాగే, పంటి సంబంధించిన వ్యాధులు రాకుండా నివారిస్తుంది. పంటి నొప్పితో బాధపడే వారికి కూడా జాజికాయ మంచి ఔషధంగా పని చేస్తుంది. అంతేకాదు నోటి దుర్వాసనను కూడా పోగొడుతుంది.

జాజికాయతో నిద్రలేమి సమస్యకు కూడా పరిష్కారం దొరుకుతుంది. అధిక ఒత్తిడి, బిజీ లైఫ్ కారనంగా కారణంగా చాలా మందిని నిద్రలేమి ఇబ్బంది పెడుతుంది. అయితే జాజికాయను తీసుకోవటం వల్ల నిద్ర బాగా పడుతుందని నిపుణులు చెబుతున్నారు.జాజికాయలో ఉండే ఔషధగుణాలు గుండెకు కూడా మేలు చేస్తుంది. క్యాల్షియం పొటాషియం, మెగ్నీషియం పుష్కలంగా ఉండే జాజికాయ వినియోగంతో గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. గుండెకు సంబంధించిన ఇతర సమస్యలు రాకుండా నివారిస్తుంది. జాజికాయను డైట్ లో చేర్చుకోవడం వల్ల రక్తంలో షుగర్ లెవెల్ సదుపులో ఉంటాయి

జాజికాయలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ మైక్రో బ్యాక్టీరియాల్ గుణాలు పుష్కలంగా ఉండటం వల్ల ఇది చర్మంపై వచ్చే దురద, మంటను తగ్గిస్తుంది. జాజికాయ యాక్నే నిర్మూలించడానికి కూడా తోడ్పడుతుంది. ముఖంపై మచ్చలు గీతలు రాకుండా నివారిస్తుంది. జాజికాయలో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాల వల్ల మనకు ర్యూమటిజం వంటి ఎలాంటి ఆరోగ్య సమస్యలు కూడా రాకుండా ఉంటాయి. జాజికాయ మెదడు ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. ఇందులో ఉండే పొటాషియం, మెగ్నీషియం, ఐరన్ వల్ల ఆజ్ఞ పనితీరును మెరుగు చేస్తుంది. అధిక ఒత్తిడితో బాధపడేవారు క్రమం తప్పకుండా జాజికాయ నీటిని తీసుకోవడం వల్ల స్ట్రెస్ నుంచి ఉపశమనం లభిస్తుంది.

# మంచి నిద్రకు చిట్కాలు..



**అశ్వగంధ చూర్ణం**

అశ్వగంధ ఒత్తిడిని తగ్గిస్తుంది. అంతేకాకుండా దానివల్ల అనేక ఇతర ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అశ్వగంధ సహజంగా ట్రై ఎథిలిన్ గ్లైకాల్‌ను కలిగి ఉంటుంది. ఇది నిద్ర నాణ్యతను మెరుగుపర్చడంలో తోడ్పడుతుంది. మంచి నిద్ర కోసం మీరు పడుకోవడానికి 30 నిమిషాలు ముందు అశ్వగంధను తీసుకోవచ్చు.

**బాదాం జ్యూస్**

బాదాంలో ఫైబర్, మంచి కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. బాదాంలో మెగ్నీషియం ఉంటుంది. నిద్ర సహాయక కారకం అయిన మెలటోనిన్ నియంత్రణకు మెగ్నీషియం అవసరం. మెగ్నీషియం మీ కండరాలను కూడా సడలింపజేస్తుంది. ఫలితంగా నిద్ర బాగా పడుతుంది.

**జాజికాయ పాలు**

ఒక గ్లాసు పాలలో చిటికెడు జాజికాయ పొడి కలిపి తీసుకోవడంవల్ల నిద్ర మెరుగుపడుతుంది. పాలలో ట్రిప్టోఫాన్ ఉంటుంది. ఇది శరీరంలో సెరటోనిన్, మెలటోనిన్ స్థాయిలను పెంచడంలో సహాయపడుతుంది. ఈ రెండూ మంచి నిద్రకు తోడ్పడుతాయి.

**గుమ్మడి గింజలు**

గుమ్మడి గింజలను పెపిటాస్ అని కూడా అంటారు. వీటిలో ట్రిప్టోఫాన్‌తోపాటు జింక్ కూడా ఎక్కువగా ఉంటుంది. ఈ రెండూ సెరటోనిన్‌ను నిర్మించడంలో సహాయపడతాయి. సెరటోనిన్ నిద్రను మెరుగుపరుస్తుంది.

## నినాదం మార్కెట్ NINADAM MARKET

### కేవలం రూ.1037కే
# విమాన టికెట్

**ఎయిర్ ఇండియా బంపర్ ఆఫర్..**




**పండుగ సీజన్ ప్రారంభమైన వెంటనే, చాలా విమానయాన సంస్థలు చౌక టిక్కెట్లను ప్రకటిస్తున్నాయి. ఇప్పుడు ఈ ఎపిసోడ్‌లో ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ తన 'ఫ్లాష్ సేల్'ని ప్రకటించింది.ఈ ఫ్లాష్ సేల్‌లో ఎక్స్‌ప్రెస్ లైట్ ఛార్జీలు రూ.1037 నుండి ప్రారంభమవుతాయి. ఇది కాకుండా, ఎక్స్‌ప్రెస్ వాల్యూ ఛార్జీలు రూ. 1195 నుండి ప్రారంభమవుతాయి.**

ఢిల్లీ-జైపూర్, కోల్‌కతా-ఇంఫాల్, చెన్నై-భువనేశ్వర్ వంటి రూట్లలో గొప్ప ఆఫర్‌లు అందుబాటులో ఉన్నాయి. 32 దేశీయ గమ్యస్థానాల నెట్‌వర్క్‌లో ప్రత్యేక ఛార్జీలు అందించబడుతున్నాయి. మీరు భారతదేశంలోని 32 ప్రదేశాలకు టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు. అలాగే మీరు మూడు కిలోల లగేజీని కూడా తీసుకెళ్లవచ్చు

అన్ని కొత్త ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ బోయింగ్ 737-8 విమానాలపై ఎక్స్‌ప్రెస్ బిజ్ ఛార్జీలు అందుబాటులో ఉన్నాయి. ఈ విమానాలు 58-అంగుళాల సీట్ పిచ్‌తో కూడిన బిజినెస్ క్లాస్ వంటి సౌకర్యాలను కూడా అందిస్తాయి. ఇది కాకుండా, విద్యార్థులు, సీనియర్ సిటిజన్లు, చిన్న వ్యాపార యజమానులు, వైద్యులు, నర్సులు, సైనిక సిబ్బంది కూడా టిక్కెట్లపై డిస్కౌంట్ పొందవచ్చు. ఎయిర్‌లైన్ వెబ్‌సైట్‌లో మీరు గరిష్టంగా 8% %చీవఝజశీఱఅం% వరకు సంపాదించవచ్చు. అలాగే వ్యాపారం, ప్రైమ్ సీట్లపై 47% వరకు తగ్గింపు పొందవచ్చు.

రాబోయే దుర్గా పూజ పండుగ సందర్భంగా ఎయిర్ ఇండియా తాత్కాలికంగా కోల్‌కతాకు అదనపు విమానాలను ఏర్పాటు చేసింది. దీని కింద ఎయిర్ ఇండియా 20 సెప్టెంబర్ 2024 నుండి వచ్చే ఒక నెల పాటు బెంగళూరు-హైదరాబాద్ -కోల్‌కతాకు రోజువారీ, నాన్‌స్టాప్ విమానాలను నడుపుతుంది. 15 ఆగస్టు 2024 నుండి సెప్టెంబర్ 25 వరకు ఢిల్లీ నుండి కోల్‌కతాకు, ముంబై నుండి ఫ్రీక్వెన్సీని పెంచినట్లు ఎయిర్ ఇండియా తెలిపింది.

### ఈ వ్యాపారవేత్తకు
# సెబీ షాక్




**అనిల్ అంబానీపై కూడా నిషేధం**

**ఈ రోజుల్లో సెబీ చాలా వేగంగా చర్యలు తీసుకుంటోంది. అనిల్ అంబానీ తర్వాత, ఈ వ్యాపారవేత్త కూడా స్టాక్ మార్కెట్ నుండి చర్యలు ఎదుర్కొంటున్నారు. పెట్టుబడిదారులను మోసగించినందుకు రాజస్థాన్‌కు చెందిన డెబోక్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, దాని ప్రమోటర్లు, ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ముఖేష్ మన్వీర్ సింగ్‌ను సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (హజుదీ×) క్యాపిటల్ మార్కెట్ల నుండి నిషేధించింది.రెగ్యులేటర్ ప్రమోటర్లు కంపెనీ నుండి నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని సెబీ వెల్లడించింది.**

**ఎన్ని కోట్ల రూపాయల మోసం జరిగింది?**

వీరితో పాటు డెబాక్ ఇండస్ట్రీస్ (డిఐఎల్) ప్రమోటర్ సునీల్ కలోట్, ముఖేష్ మన్వీర్ సింగ్ భార్య ప్రియాంక శర్మపై కూడా సెక్యూరిటీ మార్కెట్ నుంచి నిషేధం విధించింది. ఇది కాకుండా ఈ ముగ్గురు వ్యక్తులు చేసిన మోసపూరిత కార్యకలాపాల ద్వారా సంపాదించిన మొత్తం రూ. 89.24 కోట్ల అక్రమ సంపాదనను కూడా రెగ్యులేటర్ స్వాధీనం చేసుకుంది. ఈ వ్యక్తులపై సెబీ ఆంక్షలు కూడా విధించింది. NSE-లిస్టెడ్ డెబోక్ ఇండస్ట్రీస్ ప్రధానంగా వ్యవసాయ పరికరాలు, హోటల్ సేవలు, మైనింగ్‌లో వ్యవహారాలు నిర్వహిస్తుంది.

**అనిల్ అంబానీపై కూడా నిషేధం**

ఇటీవల, మార్కెట్ రెగ్యులేటర్ సెబీ అనిల్ అంబానీ కంపెనీ రిలయన్స్ హోమ్ ఫైనాన్స్‌పై 6 లక్షల రూపాయల జరిమానా విధించింది. అలాగే ఈ కంపెనీపై 6 నెలల పాటు నిషేధం కూడా విధించింది. అంతేకాకుండా సెబీ అనిల్ అంబానీపై ఐదేళ్ల పాటు నిషేధం విధించింది. అనిల్ సహా 24 సంస్థలపై నిషేధం కూడా విధిస్తూ నిర్ణయం తీసుకుంది. సెబీ వారందరినీ సెక్యూరిటీల మార్కెట్ నుండి నిషేధించింది. దీంతో పాటు సెబీ రూ.25 కోట్ల పెనాల్టీని కూడా విధించింది. ఈ నిషేధం తర్వాత, అనిల్ అంబానీ ఇకపై సెక్యూరిటీ మార్కెట్‌లో పాల్గొనలేరు.

## మరో 150 నెక్సా ఔట్‌లెట్లు




**న్యూఢిల్లీ, ఆగస్టు 23:** కొనుగోలుదారులకు మరింత చేరువకావాలనే ఉద్దేశంతో మారుతి సుజుకీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి మరో 150 నెక్సా ఔట్‌లెట్లను తెరవబోతున్నట్లు ప్రకటించింది. వీటిలో అత్యధికంగా ద్వి, తృతీయ శ్రేణి నగరాలకు విస్తరించనున్నట్లు ప్రకటించింది. శుక్రవారం బెంగళూరులో తన 500వ ఔట్‌లెట్‌ను తెరిచింది. ఈ సందర్భంగా మారుతి సీనియర్ ఎగ్జిక్యూటివ్ అధికారి పార్థో బెనర్జీ మాట్లాడుతూ%ఔ%నెక్సా రిటైల్ స్టోర్లను వేగవంతంగా విస్తరిస్తున్నట్లు, ఇక నుంచి తృతీయ శ్రేణి నగరాలకు విస్తరించాలనుకుంటున్నట్లు చెప్పారు.

### మార్కెట్లోకి ఇన్ ఫినిక్స్
# 40 సిరీస్ ఫోన్లు..

**ఇవీ స్పెషిఫికేషన్స్..!**



**ప్రముఖ చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ ఇన్‌ఫినిక్స్ భారత్ మార్కెట్లోకి తన ఇన్‌ఫినిక్స్ నోట్ 40 సిరీస్ రేసింగ్ ఎడిషన్ ఫోన్‌ను శనివారం ఆవిష్కరించింది. గత ఏప్రిల్ నెలలోనే ఐక్యూ తన ఇన్‌ఫినిక్స్ నోట్ 40 ప్రో, ఇన్‌ఫినిక్స్ నోట్ 40ం ఫోన్లను తీసుకొచ్చింది. మీడియాటెక్ డైమెన్సిటీ 7020 ప్రాసెసర్ తో పని చేస్తోంది ఇన్‌ఫినిక్స్. 100 వాట్ల వైర్డ్ చార్జింగ్, 20వాట్ల వైర్ లెస్ చార్జింగ్ మద్దతుతో కూడిన బ్యాటరీ, 108 మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటుంది.**

ఇన్‌ఫినిక్స్ నోట్ 40 రేసింగ్ ఫోన్ 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.15,999, ఇన్‌ఫినిక్స్ నోట్ 40 ప్రోం రేసింగ్ ఎడిషన్ 12 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.18,999 పలుకుతుంది. ఈ ధరలు బ్యాంకు రాయితీలతో కలిపి వెల్లడించినట్లు తెలుస్తున్నది. ఈ నెల 26 నుంచి ఫ్లిప్ కార్ట్ ద్వారా రెండు ఫోన్లు విక్రయిస్తారు.ఇన్‌ఫినిక్స్ నోట్ 40 రేసింగ్ ఫోన్, ఇన్‌ఫినిక్స్ నోట్ 40 ప్రోం రేసింగ్ ఫోన్లు 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటు మద్దతుతోపాటు 6.78 అంగుళాల ఫుల్ హెచ్డీం (1080ఐ2436 పిక్సెల్స్) కర్వ్డ్ ఎల్టీపీఎస్ అమోలెడ్ స్క్రీన్ ఉంటుంది. 1300 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ కూడా ఉంటుంది.

మీడియాటెక్ డైమెన్సిటీ 7200 ఎస్వోసీ ప్రాసెసర్ తో వస్తున్న ఈ ఫోన్ లో పలు మెరుగైన ఫీచర్లు ఉన్నాయి. వీసీ కూలింగ్ టెక్నాలజీ 2.0తో 11 లేయర్ల హీట్ డిస్సిపాషన్ మెటీరియల్ ఉంటుంది. 108 మెగా పిక్సెల్ కెమెరా విత్ రెండు అన్ స్పెసిఫైడ్ సెన్సర్లు, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 32 మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. జేబీఎల్ ట్యూన్ చేసిన ద్యుయల్ స్పీకర్లు జత చేశారు. 5జీ, 4జీ ఎల్టీఈ, వై-ఫై, బ్లూటూత్, జీపీఎస్, ఎన్ఎఫ్ సీ, యూఎస్బీ టైప్ సీ పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటది.

ఇన్ ఫినిక్స్ నోట్ 40 రేసింగ్ ఎడిసన్ ఫోన్ 45వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో ఇన్ ఫినిక్స్ నోట్ 40 ప్రో ఫోన్ 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ.. ఇన్ ఫినిక్స్ నోట్ 40 ప్రో ం రేసింగ్ ఎడిసన్ ఫోన్ 100 వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 4600 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తున్నాయి. పవర్ మేనేజ్మెంట్ చీతా ఎక్స్1 చిప్ ఉంటుంది. రెండు మోడర్లు 20వాట్ల వైర్ లెస్ చార్జింగ్ మద్దతు కలిగి ఉండటంతోపాటు అథంటికేషన్ కోసం ఇన్ డిస్ ప్లే ఫింగర్ ప్రింట్ స్కానర్ ఉంటాయి.

## వివేకానంద పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు




**సుల్తానాబాద్, ఆగస్ట్ 24 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని వివేకనంద హైస్కూల్లో శనివారం ముందస్తుకృష్ణాష్టమి వేదు కలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్ని కృష్ణులు,ముద్దులొలికే గోపికలు వేషధార ణలో వచ్చిసాంస్కృతిక కార్యక్రమాలతో,ఆటపా టలతో అలరించారు.కోలాటం ఆడి ఉత్సాహభ రితంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే కార్యక్రమం ఆకట్టుకుంది. శ్రీకృష్ణాష్టమి పండుగ విశిష్టత గురించి చిన్నారులకు వివరిం చి, స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పా ఠశాల డైరెక్టర్ భూసారపు సుజాత రవీందర్, హె డ్ మాస్టర్ మధుసూదన్ రెడ్డి,అధ్యాపక బృందం పాల్గొన్నారు.అనంతరం చిన్నారుల కళ, నైపు ణ్యాలను ఉపాధ్యాయులు అభినందించారు.

## అంతరిక్ష దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు




**సుల్తానాబాద్,ఆగస్ట్ 24 (నినాదం న్యూస్):** జాతీయ అంతరిక్ష దినోత్సవ సందర్భంగా సుల్తా నాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీ వ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఇండియన్ పబ్లి క్ పాఠశాలలో శు క్రవారం విద్యార్థులకు క్విజ్ పో టీలు,అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా మాటేటి శ్రీనివాస్,క్లబ్ సభ్యు లు మాట్లాడుతూ చంద్రయా న్-3 విజయానికి గుర్తుగా ఆగస్టు 23వ తేదీని జాతీయ అంతరిక్ష దినోత్సవంగా జరుపుకుంటామన్నారు.ఇస్రో చం ద్రయాన్-3 అంతరిక్ష యాత్ర చేపట్టి ఆగస్టు 23 వ తేదీ ల్యాండర్‌ను చంద్రుడిపై దింపిందన్నారు. విద్యార్థులు సైన్స్ అండ్ టెక్నాలజీ రంగా లవైపు మొగ్గు చూపేలా ఉపాధ్యాయులు ప్రోత్సహిం చా లని,అంతరిక్ష పరిశోధన అభివృద్ధి మానవాళికి కలిగే ఉపయోగాలు తదితర విషయాలను వి ద్యార్థులకు వివరించడం జరిగిందన్నారు.అనం తరం పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు అంతరి క్షంపై చిత్రలేఖనం,క్విజ్ పోటీలు నిర్వహించి, గె లుపొందిన విద్యార్థులకు బహుమతులు అంద జేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ లయన్ వలస నీల య్య, కోఆర్డినేటర్లు జూలూరి అశోక్,కార్యదర్శి పిట్టల వెంకటేశం, రాయల్ల నవీన్,ఏనుగు నరేం దర్ రెడ్డి,నోముల వేణుగోపాల్,ఉపాధ్యాయు లు, పాఠశాల డైరెక్టర్ కృష్ణప్రియ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కష్టాల్లో ఉన్న స్నేహితుడికి బాల్య మిత్రుల భరోసా

### -పెరాలసిస్‌తో భాధపడుతున్న మిత్రుడికికు ఆర్థిక సహాయం అందించిన స్నేహితులు



**గోదావరిఖని ఆగస్టు 24 (నినాదం న్యూస్):** కష్టాల్లో ఉన్న స్నేహితుడికి బాల్య మిత్రులు భరోసా కల్పించారు. రామగుండం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ (1986- 87) సంవత్సరానికి చెందిన 10వ తరగతి స్నేహితులు పెరాలసిస్ వ్యాధితో బాధపడుతున్న తమ తోటి మిత్రుడు మొత్కూరి నాగెందర్ (సొన్నాయిల) కి వైద్య సహాయ నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందించారు..ఒక్క తల్లి కడుపులో పుట్టకపోయినా, ఒకే తరగతి గదిలో కలిసి కూర్చొని చదువుకున్న బాల్య మిత్రులంతా కలిసి వాళ్లలో ఎవరికి ఏ ఆపద వచ్చినా ఆదుకోవడంలో ముందుంటున్నారు. ఆస్ట్రేలియా నుండి వచ్చిన రాజబాబు, 10వేల రూపాయలు, ఒక క్వింటల్ బియ్యం, కందుల పోషం 2వేల రూపాయలు, డి.శ్రీనివాస్ 25 కిలోల బియ్యంను లింగాపూర్ లోని తన స్నేహితుడి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టాల్లో ఉన్న సమయంలో ఆదుకునే మిత్రులు అండగా ఉండడం ఎంతో భరోసాను కల్పిస్తుందని అన్నారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న తన స్నేహితుడికి దైర్యాన్ని కల్పించారు. ప్రతి ఒక్కరు కష్టాల్లో ఉన్న వారిని ఆదుకుని సహాయం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తూళ్ల రాజనర్సయ్య,కత్తెరమల్ల రమేష్,కందుల సత్యనారాయణ,రాపోలు రవిందర్ రావ్,సాదుల రమేష్,పానిగంటి సత్యనారాయణ,హఫీజ్,అర్శనపల్లి రాజయ్య,ఐతె సత్యనారాయణ, అబ్దుల్ తఖి,భూమేష్,సారయ్య,ఉప్పల్ రావ్,వెంకటేష్,శ్రీరాములు,గట్టయ్య తదితరులు పాల్గొన్నారు...

## శ్రీ చైతన్యలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



**సుల్తానాబాద్, ఆగస్ట్ 24 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య స్కూల్లో శనివారం ముందస్తు కృష్ణాష్టమి వేడుక లు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చి న్ని కృష్ణులు,ముద్దులొలికే గోపికలు వేషధారణ లో వచ్చి సాంస్కృతిక కార్యక్రమాలతో,ఆటపా ట లతో అలరించారు. సాంప్రదాయంలో భాగం గా కోలాటం ఆడి ఉత్సాహ భరితంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే కార్యక్ర మం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మమత, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన ఆర్.ఓ.ఆర్. చట్టం ముసాయిదాపై సూచనలు స్వీకరణ






**మంచిర్యాల టౌన్ ఆగష్టు 24 (నినాదం న్యూస్ ):** ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్.ఓ.ఆర్. చట్టం ముసాయిదాపై నిపుణులు, మేధావులు, విశ్రాంత రెవెన్యూ అధికారులు అందించిన సూచనలు, సలహాలు ప్రభుత్వానికి నివేదించి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నూతన ఆర్.ఓ.ఆర్. చట్టం ముసాయిదాపై విశ్రాంత రెవెన్యూ అధికారులు, విద్యావేత్తలు, న్యాయవాదులు, నిపుణులతో ఏర్పాటు చేసిన చర్చ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు రాములు, హరికృష్ణ, భూ సేకరణ ప్రత్యేక అధికారి చంద్రకళ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్. ఓ. ఆర్. ముసాయిదా బిల్లుపై నిపుణులు అందించిన ప్రతి సలహాను సి.సి.ఎల్.ఎ. కు నివేదించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారం కొరకు నూతన చట్టాన్ని రూపొందించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, దేశంలోని వివిధ రాష్ట్రాలలో అమలు జరుగుతున్న భూ రికార్డులు, నిర్వహణ పద్ధతులను పరిశీలించిన నిపుణుల బృందం నూతన ఆర్.ఓ.ఆర్. చట్టం ముసాయిదా బిల్లును రూపొందించిందని తెలిపారు. నూతన చట్టం రూపకల్పనలో ప్రజలను భాగస్వామ్యులను చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్చ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, భూ రికార్డుల నిర్వహణకు మెరుగ్గా ఉండే విధంగా ముసాయిదా బిల్లుపై రైతు సంఘాలు, మేధావులు, విద్యావేత్తలు, న్యాయవాదులు, ప్రజా ప్రతినిధులు, విశ్రాంత రెవెన్యూ ఉద్యోగులు తమ సలహాలు, సూచనలను వ్రాతపూర్వకంగా కలెక్టరేట్ కార్యాలయంలో అందించినట్లయితే వాటిని ఒక నివేదిక రూపంలో తయారుచేసి సి.సి.ఎల్.ఎ. కు అందిస్తామని తెలిపారు. ఈ క్రమంలో విశ్రాంత తహసిల్దార్లు, పలువురు మేధావులు, న్యాయవాదులు, రైతు సంఘాల నాయకులు తమ సలహాలను, సూచనలను వెల్లడించారు. భూ సేకరణలు, వ్యవసాయ భూమి, వ్యవసాయేతర భూములను గుర్తించి మండల రెవెన్యూ కార్యాలయ స్థాయి, రెవెన్యూ డివిజనల్ స్థాయిలలో పరిష్కరించే వాటిని త్వరగా పూర్తి చేయాలని, ఆంధ్రప్రదేశ్ పాస్ పుస్తకాలు ఉన్న రైతుల స్థానంలో తెలంగాణ పాస్ పుస్తకాలు ఇవ్వాలని, ధరణి పోర్టల్ పేరును భూదేవి / భూమాతగా మార్చాలని, నోషనల్ పట్టా సమస్యలు పరిష్కరించాలని, వ్యవసాయేతర భూముల కేసులకు సంబంధించి చెల్లించిన చలాన్ తిరిగి ఇవ్వడం, పట్టాదారు మృతి చెందినట్లయితే వారసత్వ భూముల బదలాయింపులో ప్రక్రియ వేగవంతం చేయడం, పోర్టల్ ఉపయోగించేందుకు ఒక ప్రత్యేక సాఫ్ట్ వేర్ ను రూపొందించడం, రెవెన్యూ కార్యాలయాలలో క్రమం తప్పకుండా ఆడిట్ ప్రక్రియ నిర్వహించడం చేయాలని సూచించారు. గ్రామాలలో ఆబాది భూముల రికార్డులను ఆధునీకరించడం, సాదా బైనమా, భూముల రిజిస్ట్రేషన్ రుసుము వసూలు చేయడం, అనుభవదారుడి కాలమ్ ఉండడం, అప్పీల్ అథారిటీ రాజస్వ మండల అధికారికి ఉండాలని, నూతన చట్టం అమలుకు ప్రతి గ్రామానికి రెవెన్యూ ఉద్యోగి ఉండే విధంగా చర్యలు తీసుకోవడం, భూ సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయిలో అప్పిలేట్ అథారిటీ ఉండేవిధంగా చర్యలు తీసుకోవడం, ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనుల హక్కులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చట్టాన్ని రూపొందించడంపై అభిప్రాయాలను వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన చట్టం ముసాయిదా బిల్లు పై అందించిన సూచనలు, సలహాలను పూర్తి వివరాలతో నివేదిక రూపొందించి ప్రభుత్వానికి నివేదించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.విశ్రాంత తహసిలా ్ద్రర్లు, రెవెన్యూ అధికారులు, న్యాయవాదులు,పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు





**మంథని ఆగస్టు 24 నినాదం న్యూస్ :** మంథని పట్టణంలోని కాకతీయ పాఠశాలలో శనివారం ముందస్తుగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉట్టి కొట్టి కృష్ణుని వేషధారణంలో ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి డైరెక్టర్ కిరణ్ రెడ్డి శ్రవణ్ రెడ్డి లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మంథని సర్కిల్‌లో పోలీస్ సిబ్బందితో కార్డెన్ సర్చ్



**మంథని ఆగస్టు 24 (నినాదం న్యూస్):** మంథని మండలంలోని ఏగ్లాస్పూర్ గ్రామంలో మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ %దీ% రాజ, మంథని ఎస్సై %ణ% రమేష్ రామగిరి ఎస్సై చంద్ర కుమార్ ఆధ్వర్యంలో మంథని సర్కిల్లోని పోలీస్ సిబ్బందితో శనివారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ప్రజలతో సమావేశం నిర్వహించి గ్రామంలోని స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా సరైన పత్రాలు లేనటువంటి ద్విచక్ర వాహనాలను గుర్తించి వాటిపైన చాలాన్లు వేశారు. ఈ సందర్భంగా సిఐ రాజు గౌడ్ మాట్లాడుతూ గ్రామంలోని యువత గంజాయి మత్తు పదార్థాల వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని వాటి వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు . గంజాయి మత్తు పదార్థాలు ఎవరైనా సేవించిన విక్రయించిన వారి వివరాలను పోలీసు వారికి చేరవేయాలన్నారు. గ్రామంలోని యువకులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థిని విద్యార్థులు ఎటువంటి గొడవలలో తలదూర్చకూడదని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని వివిధ గవర్నమెంట్ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వచ్చినందున చదువుకున్న యువత పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు.మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చిన వారిపైన కూడా కఠినమైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు.అంతేకాకుండా సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించడం జరిగింది. మీకు తెలియని ఏదైనా ఫోన్ నెంబర్ నుండి కాల్స్ కానీ మెసేజ్ కానీ వచ్చి మిమ్మల్ని ఏవైనా ప్రలోభాలకు గురి చేసిన వెంటనే మీరు 1930 నెంబర్ కు కాల్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు.సోషల్ మీడియాను వేదికగా చేసుకొని ఎవరైనా అనుచిత పోస్టులు పెట్టిన అట్టి వారి పైన చట్టరీత్యా చర్యలు ఉంటాయన్నారు. గ్రామంలో ఎవరైనా అసాంఘిక చర్యలకు పాల్పడిన వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.


# సైబర్ నేరాలపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలి

### -బెల్లంపల్లి ఎసిపి ఎ.రవికుమార్



**బెల్లంపల్లి ఆగస్టు 24 (నినాదం న్యూస్):** గంజాయి,మాదకద్రవ్యా లు,కొత్త చట్టాలపై ప్రతి విద్యార్థి పూర్తి అవగాహన కలిగి ఉండాలని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ సూచించారు.సైబర్ నేరాలపై పట్టణంలోని సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్,డిసిపి ఏ భాస్కర్ ఆదేశాల మేరకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎసిపి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు చెడు అలవాట్లకు బానిసలై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు.గంజాయి,ఇతర మాదకద్రవ్యాలపై అవగాహన ప్రతి ఒక్కరికి అవసరమని,గంజాయి,మాదకద్రవ్యాలు,సిగరెట్,గుట్కా,ఆల్కహాల్ వంటి చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా ఉండాలని వాటికి ఆకర్షితులు అయి జీవితాలు నాశనం చేసు కొనవద్దని ఆయన అన్నారు.పట్టణంలో ఎవరైనా గంజాయి అమ్మినా,తాగినా తమ దృష్టికి తేవాలని,గంజాయి మహమ్మారి నిర్మూలనలో అందరు తమ వంతు కృషి చేయాలని కోరారు.అదేవిధంగా విద్యార్థిని,విద్యార్థులు భారత ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థులంతా స్నేహపూర్వక%శీ%గా ఉండాలని కోరారు.ఈ అవగాహన కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సిఐ అఫ్జలుద్దిన్,టూ టౌన్ ఎస్ఐ మహేందర్ విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే సమాజంలో గౌరవం గుర్తింపు



**మంచిర్యాల టౌన్ ఆగష్టు 24 (నినాదం న్యూస్ ):** ప్రభుత్వం తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం-హైదరాబాద్ ద్వారా దూర విద్యా విధానంలో ఎస్. ఎస్. సి., ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్) కోర్సు 2024-25 అందించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. నియత పద్ధతిలో ఆర్థిక, సామాజిక కారణాలతో చదువు కొనసాగించలేక మధ్యలో మానివేసిన వారికి, ఉపాధి కోసం పనిచేస్తూ తీరిక వేయడంలో చదువుకోవాలనుకునే వారికి, అట్టడుగు వర్గాల మహిళలకు, చిన్న ఉద్యోగస్తులకు నాణ్యమైన అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ఓపెన్ స్కూల్ ద్వారా కోర్సులను అందిస్తుందని తెలిపారు. 14 సంవత్సరాల వయసు నుండి వివిధ కారణాలతో 10వ తరగతి విద్యకు దూరమైన, మధ్యలో బడి మానివేసిన వారు, 10వ తరగతిలో అనుత్తీర్ణులైన వారు, 15 సంవత్సరాల వయసు నుండి వివిధ కారణాలతో జూనియర్ కళాశాల విద్యకు దూరమైన వారు, 10వ తరగతిలో ఉత్తీర్ణులైన యువతి యువకులు ఓపెన్ స్కూల్ ద్వారా అడ్మిషన్ పొంది చదువుకోవచ్చని తెలిపారు. ఈ క్రమంలో అక్టోబర్ 3వ తేదీ వరకు ఆన్ లైన్ లో %ఱఱఫ.వశ్రీఖఅస్త్రఖఋశీజూవఅఎప్త్రశీశ్రీ.శీతీస్త్ర% వెబ్ సైట్ ద్వారా నమోదు చేసుకుని అడ్మిషన్ పొందాలని తెలిపారు. విద్యాభ్యాసం రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కు అని, జ్ఞానం, జీవన నైపుణ్యాలను అందించే విద్య అందరికీ ఉపయోగపడుతుందని అన్నారు. ఇంటి బాధ్యతలు, ఉద్యోగాలకు ఏమాత్రం ఆటంకం కలగకుండా సెలవు దినాలలో మాత్రమే ముఖాముఖి తరగతులు అధ్యయన కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని, అందరికీ అందుబాటులో విద్య అనే నినాదాన్ని అనుసరించి అభ్యాసకులకు పూర్తి స్వేచ్ఛను, కోర్సులు ఎంపికలు పెసలు బాటను కల్పిస్తూ విద్యను అందించడంలో తనదైన పాత్ర పోషిస్తూ తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ద్వారా ఎంతోమంది ఉద్యోగ అవకాశాలను పొందడం జరిగిందని తెలిపారు. పాఠశాల, కళాశాల విద్యకు దూరమైన వారు, చదవాలనే కోరిక తపన కలిగిన యువతీ యువకులు, కార్యాలయాలలో పనిచేసే ఉద్యోగస్తులు, వారి చదువులు కొనసాగించుటకు మంచి అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు.

## ఆపదలో ఉన్న కుటుంబానికి చేయూత



**బెల్లంపల్లి ఆగస్టు 24 (నినాదం న్యూస్):** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో బెల్లంపల్లి మండలం పెరకపల్లి గ్రామానికి చెందిన జంగపల్లి స్వామి అనే వ్యక్తికి జనహిత సభ్యులు11వేల రూపాయల చెక్ ని వైద్య ఖర్చుల కొరకు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతు బెల్లంపల్లి మండలం పెరకపల్లి గ్రామానికి చెందిన జంగపల్లి స్వామి భవన నిర్మాణ కార్మికునిగా పని చేస్తు తన కుటుంబాన్ని పోషించుకునేవాడని పనిలో ప్రమాదం జరిగి కాలు విరిగి నడవలేని పరిస్థితిలో ఉండి వైద్య ఖర్చులు,కుటుంబ పోషణ భారంగా మారడంతో జనహిత సేవా సమితిని సహాయం కోరడంతో దాతల సహకారంతో మానవతా మూర్తులు ద్వారా సమీకరించిన నగదును అతనికి అందజేసినట్లు తెలిపారు.ఒక కుటుంబం ఆపదలో ఉందని తెలియజేయగానే దాయార్థ హృదయంతో సహాయం అందించి సహకరించిన దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్,కోశాధికారి కొడిపెల్లి గిరిప్రసాద్,కార్యవర్గ సభ్యులు బియ్యాల గణేష్,గోపే స్వామి,బొలిశెట్టి సుధాకర్,నలిమెల వెంకటేష్,మోటపలుకుల అజయ్ పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కార్మికురాలిపై దాడి హేయమైన చర్య




**బెల్లంపల్లి ఆగస్టు 24(నినాదం న్యూస్):** గోదావరిఖని ప్రాంతంలో సింగరేణి కార్మికురాలుగా పనిచేస్తున్న ఓ మహిళపై ఏఐటియూసి నాయకుడు ఎల్లయ్య అతని అనుచరులు అసభ్య పదజాలంతో దూషించి,ఆమెపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బెల్లంపల్లి పట్టణానికి చెందిన హెచ్ఎంఎస్ నాయకులు మహమ్మద్ గౌస్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఒక దళిత మహిళా కార్మికురాలు అని కూడా చూడకుండా ఏఐటియూసి నాయకులు ఆమెపై ఇష్టారితిన దాడి చేయడం సిగ్గుచేటు అన్నారు.జరిగిన దాడి ఘటనపై స్పందించి,దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని సింగరేణి అధికారులను కోరిన హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ పై అసత్య ఆరోపణలు చేయడం ఏఐటియుసి నాయకుల అహంకార పూరిత దోరణి కనబరుస్తుందన్నారు.ఏఐటియుసి నాయకులు అధికార అహంకారంతో ప్రవర్తిస్తున్నారని,హెచ్ఎంఎస్ యూనియన్ ఎల్లప్పుడు బాధిత సింగరేణి కార్మికుల పక్షాన పోరాడుతుందని అన్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత సింగరేణి అధికారులు,పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**మంచిర్యాల టౌన్ ఆగష్టు 24 (నినాదం న్యూస్):** వర్షాకాలం అయినందున విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు పోటు రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లాలోని షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో వసతి గృహాల నిర్వహణపై సంక్షేమ అధికారులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలోని 17 ప్రీ మెట్రిక్, 8 పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వసతి గృహాలు పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించాలని, జ్వరాల బారిన పడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, వారికి ప్రత్యేక భోజనం అందించి ప్రత్యేక గదిలో ఉంచి ఎప్పటికప్పుడు సరైన వైద్య సేవలు, మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ సిబ్బందితో సమన్వయం చేసుకొని వసతి గృహాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని, కాచి చల్లార్చి వడపోసిన శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వసతి గృహ రికార్డులను ఎప్పటికప్పుడు పూర్తి చేసుకోవాలని, ఉన్నతాధికారులు ఆకస్మికంగా సందర్శించినప్పుడు ఖచ్చితంగా అందుబాటులో ఉండాలని తెలిపారు. వసతి గృహ సంక్షేమాధికారులు స్థానికంగా అందుబాటులో ఉండాలని, స్థానికతను పాటించని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల
# శ్రద్ధ వహించాలి...

### జడ్జి దుర్గం గణేష్

**మెడ్ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం**




**సుల్తానాబాద్, ఆగస్ట్ 24 (నినాదం న్యూస్):** ప్రతిఒక్కరూ తమ ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించా లని సుల్తానాబాద్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. శనివారం స్థానిక కోర్టు బార్ అసోసియేషన్ కార్యాలయంలో కరీంనగర్ ఫార్చ్యూన్ మెడ్ కేర్ హాస్పిటల్ చే ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంను జడ్జి గణేష్ ప్రారంభించారు.స్థానిక పార్చ్యూన్ మెడ్ కేర్ వైద్యులు అబ్దుల్ రహమాన్,సింధూ రాజ్, సతీష్ రెడ్డిలు న్యాయ వాదులకు,కోర్టు సిబ్బంది,పోలీస్ సిబ్బందితోపాటు సుమారు 150 మందికి బి.పి.,షుగర్, ఇసీజీ, 2డి ఏకో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ తమ ఆహారం విషయంలో అలవాట్లు శ్రద్ధ వహించాలని, వయసు మీరిన వారికి మితా హారం శ్రేయస్కరం అని అన్నారు. వ్యాయామం ద్వారాఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేష న్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు,ప్రధాన కార్య దర్శి జోగుల రమేష్, హెల్త్ క్యాంప్ ఇంచార్జ్ గజ వెల్లి గణేష్, న్యాయవాదులు ఆవుల లక్ష్మి రా జం, భూసారపూ బాలకిషన్ ప్రసాద్,మాదూరి ఆంజనేయులు,వోడ్నాల రవీందర్, ఆకారపు స రోత్తం రెడ్డి,అవునూరి సత్యనారాయణ, బోయినీ భూమయ్య,నేరెళ్ళ శంకరయ్య,సామల రా జేంద్ర ప్రసాద్‌లతోపాటు మెడ్ కేర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు మేలు చేయడానికే
# నూతన రెవెన్యూ చట్టం

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, ఆగస్టు 24(నినాదం న్యూస్):** శనివారం కలెక్టరేట్ ఆడిటోరియం లో రెవెన్యూ చట్టం -2024ముసాయిదా చర్చా వేదిక కార్యక్రమానికి కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.కొత్త ఆర్ఓఆర్ చట్టంపై సలహాలు, సూచనల స్వీకరణలో భాగంగా ఆయా వర్గాల ప్రతినిధులు తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం తీసుకురానున్న కొత్త రెవెన్యూ చట్టం పేదలు, రైతులకు మేలు చేసే విధంగా ఉంది అన్నారు . సేవలు సులభంగా, వేగంగా అందడంతో పాటు రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందని, ఒకరిద్దరి అవసరాలకు కాకుండా భవిష్యత్తు తరాలకూ ఉపయోగపడేలా రికార్డ్ ఆఫ్ రైట్స్ ఆర్‌వోఆర్ చట్టం-2024 ముసాయిదా ఉందని అన్నారు. మారుతున్న పరిస్థితులు, పెరుగుతున్న అవసరాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా దీని రూపకల్పన జరిగిందని అన్నారు.. కొత్త చట్టంలో అధికారాల వికేంద్రీకరణ కారణంగా ప్రజలకు గ్రామ, మండల స్థాయిలోనే సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. క్షేత్రస్థాయిలో భూ పరిపాలన వ్యవస్థలను బలోపేతం చేస్తూ రైతుల సమస్యలను పరిష్కరించేం దుకు కొత్త చట్టం అవసరమైందని వివరించారు. ఈ చట్టం లో 20 సెక్షన్ లు ఉన్నాయి అని వివరించారు. ప్రభుత్వం కొత్త చట్టం ముసాయిదాను అందరికీ అందుబాటులో ఉంచింద న్నారు. చర్చ కార్యక్రమంలో పాల్గొన్న వారి అభిప్రాయాలను డ్రాఫ్ట్ రూపంలో నివేదికను తయారు చేసి ప్రభుత్వానికి పంపిస్తామని కలెక్టర్ తెలిపారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయంలో రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని , నూతన చట్టాన్ని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్ మాట్లాడుతూ ఆగస్టు 2 నుండి 23 వరకు సిసిఎల్ఏ వెబ్ సైట్ లో అభ్యంతరాల స్వీకరణలకు తమ అభిప్రాయాలను పోస్ట్ ద్వారా గాని వెబ్ సైట్ లో గాని ధరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించిందని తెలిపారు. జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు భూమికి ఒక నంబర్ ఉండాలన్న ఉద్దేశ్యంతో భూధార్ ను ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న కొందరు ఈ ఆర్. ఓ. ఆర్.-2024 చట్టంపై ఈ క్రింది విధంగా తమ అభిప్రాయాలను వివరించారు. రిటైర్డ్ రెవెన్యూ అధికారి మనోహర్ మాట్లాడుతూ గ్రామ స్థాయి రికార్డు లన్నింటిని డిజిటల్ రూపం లో భద్ర పరచాలని సూచించారు. క్వాలిటీ విలెజ్ అడ్మినిస్ట్రేషన్ నిర్వహించాలి అని అన్నారు. భూమి సంబంధం సమస్యలను చత్తిస్ ఘర్ రాష్ట్రం లో అమలు చేస్తున్న విధానాలు ఉపయోగం ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ , ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్,డిఆర్ఓ పవన్ కుమార్ ఆర్డీఓలు మహేశ్వర్, రమేష్, రెవెన్యూ జిల్లా టీఎన్జీఓ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి రిటైర్డ్ రెవిన్యూ అధికారులు అంజయ్య కేశవలు,న్యాయవాదులు, విద్యావేత్తలు, గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధి పనులు గడవులో పూర్తి చేయాలి

**అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ శ్రీహర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు24( నినాదం):** జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. జిల్లా కలెక్టరేట్ లో శనివారం పంచాయతీరాజ్, రోడ్లు భవనాలు, టిఎస్ఎంఐడిసి శాఖల కింద చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి పై కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో అభివృద్ధి పనుల ప్రగతి గురించి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన 20 ఆరోగ్య కేంద్ర భవనాల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేసి బిల్లులు పూర్తి స్థాయిలో చెల్లించేలా చూడాలన్నారు. నియోజకవర్గం అభివృద్ధి నిధులు, ప్రత్యేక అభివృద్ధి నిధులు డిఎంఎఫ్టి కింద చేపట్టిన రోడ్లు, డ్రైన్లు భవనాలు నిర్మాణ పనులు పూర్తిచేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న 10 కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, ఇతర ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు మరమ్మతు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్యరోగ్య శాఖ పరిధిలో చేపట్టిన ఆసుపత్రి నిర్మాణ పనులు సకాలంలో పూర్తి కావాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి క్రింద చేపట్టిన అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, పంచాయతీ రాజ్ ఈఈ గిరిష్ బాబు, ఆర్ అండ్ బి ఈఈ భావ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అర్చకులకు ప్రతి నెల వేతనం అందజేస్తాం..



**మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రి రమా సురేష్ రెడ్డి**

**మంథని ఆగస్టు 24( నినాదం న్యూస్):** కన్నాల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో పనిచేస్తున్న అర్చకులకు శనివారం ఖర్చుల నిమిత్తం 9వేల రూపాయలు చైర్ పర్సన్ పెండ్రి రమా సురేష్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లుడుతూ మా కుటుంబ సభ్యులు మస్కుల నారాయణ రెడ్డి, వారి కుమారుడు శ్రావణ్ రెడ్డి సహకారముతో ప్రతి నెల 9వేల రూపాయలు ఆలయ అర్చకులకు వచ్చే విధంగా సహాయం అందిస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ తెలిపారు. అనంతరం మంథని మున్సిపల్ పాలకవర్గ కుటుంబ సభ్యులు తో కలిసి పూజలు నిర్వహించి ఆలయ పరిసరాల్లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముస్కులా సురేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సీపతి బాణయ్య గుండా విజయలక్ష్మి పాపారావు, కుర్ర లింగయ్య,కొట్టె పద్మ రమేష్, వి.కె రవి, వేముల లక్ష్మి సమ్మయ్య గార్లు, భక్తులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




సినిమా నినాదం

# ఆగ్రా సన్నివేశాలు వైరల్

### కామెంట్స్‌పై నొచ్చుకున్న రుహానీ

రుహానీ శర్మ నటించిన 'ఆగ్రా'లోని కొన్ని సన్నివేశాలు నెట్టింట వైరల్ కావడంపె ఆమె అసహనం వ్యక్తంచేశారు. ఈ సినిమా కథ ఎన్నో అవార్డులను గెలుచుకుందని.. దాన్ని పట్టించుకోకుండా తన సన్నివేశాలను వైరల్ చేయడంపై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రుహానీ నటించిన 'ఆగ్రా' గతేడాది విడుదలైంది. తాజాగా ఈ సినిమా ఓటీటీలోకి వచ్చింది. దీంతో కొందరు ఇందులోని బోల్డ్ సన్నివేశాలను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. రుహానీ ప్రైవేట్ వీడియోస్ అంటూ వాటిని వైరల్ చేస్తున్నారు. దీనిపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ లేఖను విడుదల చేశారు. ఆగ్రా'లోని సన్నివేశాలు లీక్ అయినప్పటినుంచి నేను ఎంతో నిరుత్సాహంగా ఉన్నాను. నా బాధను వివరించడానికి నిరుత్సాహం అనేది కూడా చిన్నమాటే. కన్నీళ్లను అర్థం చేసుకోకుండా కొందరు దాని గురించి తప్పుగా మాట్లాడుతున్నారు. కొన్ని సన్నివేశాల ఆధారంగా సినిమాపై ఓ నిర్ణయానికి రాకూడదు. అది సరైన పద్ధతి కాదు. ఈ చిత్రాన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ 2023లో ప్రదర్శించారు. చిత్ర బృందానికి దక్కిన గౌరవం అది. ఈ సినిమా అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంది. ఇంత గొప్ప ప్రాజెక్ట్‌లో వర్క్ చేసినందుకు నాకెంతో గర్వంగా ఉంది. ఈ సినిమా శైలిని అందరూ గుర్తించాలని కోరుతున్నాను. కళ ఎప్పుడూ సులభంగా, సౌకర్యవంతంగా ఉండదు. ఎన్నో భావోద్వేగాలతో ముడిపడి ఉంటుంది. కళాకారుల శ్రమను వృథా చేయకండి. సినిమా గొప్పతనాన్ని అర్థం చేసుకోండి' అని ఆ లేఖలో పేర్కొన్నారు.

# చిత్రపరిశ్రమలో క్యాస్ట్ కౌచింగ్

**జస్టిస్ హేమ కమిటీ రిపోర్టుతో ప్రకంపలు**

**నివేదికతో ఖంగుతిన్న నేచురల్ స్టార్ నాని**

మలయాళ చిత్ర పరిశ్రమపై జస్టిస్ హేమ కమిటీ ఇచ్చిన రిపోర్ట్ సంచలనంగా మారిన సంగతి తెలిసిందే! దీనిని ఉద్దేశించి నేచురల్ స్టార్ నాని కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ నివేదికలో విషయాలు తెలుసుకుని ఎంతో బాధపడినట్లు నాని వెల్లడించారు.



'హేమ కమిటీ ఇచ్చిన నివేదికలో విషయాలు తెలుసుకుని షాక్ అయ్యాను. నా సెట్స్‌లో లేదా చుట్టుపక్కల ఇలాంటి సంఘటనలు జరగడం నేను ఎప్పుడూ చూడలేదు. మెయిన్ స్ట్రీమ్ మూవీస్‌కు సంబంధించి ఇలాంటివి జరగవని నేను అనుకుంటున్నా. భారీ చిత్రాలను తెరకెక్కించడం కోసం ప్రతి ఒక్కరూ శ్రమిస్తుంటారు. నా చుట్టూ ఉన్నవాళ్లు కాస్త జాగ్రత్తగా ఉండి ఉండొచ్చు. అందుకే నా లొకేషన్స్‌లో ఇలాంటి సంఘటనలు జరిగినట్లు ఎప్పుడూ నా దృష్టికి రాలేదు. కాబట్టి, ఈ నివేదిక గురించి చదివినప్పుడు.. 'ఇలా ఎక్కడ జరుగుతుంది' అని షాకయ్యా. మలయాళ చిత్ర పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందికర పరిస్థితుల గురించి జస్టిస్ హేమ కమిటీ రిపోర్ట్ సిద్ధం చేసిన విషయం తెలిసిందే. కోలీవుడ్‌లోనూ కాస్టింగ్ కౌచ్ ఉందని యువ నటి సనమ్‌శెట్టి పేర్కొన్నారు. వేధింపులకు పాల్పడిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా కేవలం నివేదికల మీద నివేదికలు విడుదల చేసినంత మాత్రాన ఉపయోగం లేదని బాలీవుడ్ నటి తనూశ్రీ దత్తా అన్నారు. 'కమిటీతో నేను మాట్లాడాను. మలయాళ చిత్ర పరిశ్రమలో మాత్రమే ఈ కమిటీని ఏర్పాటుచేశారు. ఇప్పుడు అందరూ మా చిత్ర పరిశ్రమలో ఇలా జరుగుతుందని మాట్లాడుతుంటే నేను ఈ పరిశ్రమలో వ్యక్తినే కాబట్టి నాకెంతో బాధగా ఉంది. ఇలాంటి వాటికి పాల్పడిన వారికి తప్పక శిక్ష పడాలని టోవినో అన్నారు.

## 29న సరిపోదా శనివారం

**సెన్సార్ పూర్తి చేసుకున్నట్లు ప్రకటన**



నాని కథానాయకుడిగా వస్తున్న తాజా చిత్రం 'సరిపోదా శనివారం' .. నాని 31గా వస్తున్న ఈ సినిమాకు వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తుండగా.. నాని సరసన ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తుంది. తమిళ నటుడు ఎస్‌జే సూర్య కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఆగష్టు 29న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే వరుసగా మూవీ ప్రమోషన్స్ చేస్తుంది. ఈ చిత్రం సెన్సార్ పనులు పూర్తి చేసుకున్నట్లు నాని సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. ఈ సందర్భంగా ఒక వీడియోను కూడా వదిలాడు. 'సరిపోదా శనివారం' సెన్సార్ కంప్లీట్ అయ్యింది.

## అర్షద్ వార్సీ వ్యాఖ్యలకు స్పందించిన నాగ్ అశ్విన్



బాలీవుడ్ నటుడు అర్షద్ వార్సీ వ్యాఖ్యలపై కల్కి దర్శకుడు నాగ్ అశ్విన్ స్పందించారు. 'కల్కి' సినిమాలో ఓ సన్నివేశాన్ని పోస్ట్ చేసిన నెటిజన్.. ఈ ఒక్క సీన్ బాలీవుడ్ ఇండస్ట్రీ మొత్తంతో సమానం అని క్యాప్షన్ పెట్టారు. ఈ పోస్ట్‌పై నాగ్‌అశ్విన్ స్పందిస్తూ.. టాలీవుడ్, బాలీవుడ్ అని విడదీసి మాట్లాడొద్దన్నారు. 'నార్త్-సౌత్, టాలీవుడ్ వెర్సస్ బాలీవుడ్.. ఇలా పోలుస్తూ వెనక్కి వెళ్లొద్దు. మనమందరం ఒక ఇండస్ట్రీకి చెందినవాళ్లమే. అర్షద్ కొంచెం హుందాగా మాట్లాడాల్సింది. అయినా ఫర్వాలేదు. మేము అతడి పిల్లల కోసం 'కల్కి' బుజ్జి బొమ్మలు పంపిస్తాం. ప్రభాస్‌పై అర్షద్ వార్సీ చేసిన కామెంట్స్ తీవ్ర చర్చనీయాంశంగా మారుతున్నాయి. వీటిని ఖండిస్తూ పలువురు సెలబ్రిటీలు సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు బాలీవుడ్ మూవీ అండ్ టీవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌కు లేఖ రాశారు. అర్షద్ చేసిన వ్యాఖ్యలు ప్రభాస్‌ని తక్కువ చేసేలా, వ్యతిరేకతకు కారణమయ్యేలా ఉన్నాయి. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా ఆయనకు సూచనలు చేస్తారని ఆశిస్తున్నాం. మనమంతా ఒకే కుటుంబంలో భాగమని,ఈ ఐక్యతని కాపాడుకుందాం అంటూ అసోసియేషన్ అధ్యక్షురాలు పూనమ్ ధిల్లాన్‌కు రాసిన లేఖలో విష్ణు పేర్కొన్నారు.

## ఆస్పత్రి నుంచి రవితేజ డిశ్చార్జ్



మాస్ మహారాజ రవితేజ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. తన క్షేమాన్ని ఆకాంక్షిస్తూ మెసేజ్‌లు చేసిన వారందరికి ధన్యవాదాలు అంటూ రవితేజ రాసుకోచ్చాడు. రవితేజ 67 ప్రాజెక్ట్ షూటింగ్ సమయంలో రవితేజకు ప్రమాదం జరుగగా.. అతడి కుడిచేతికి గాయం అయ్యింది. షూటింగ్ అనంతరం ఈ గాయం ఎక్కువ కావడం వలన చిత్రబృందం ఆయనను ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ఆరు వారాల పాటు రెస్ట్ తీసుకోవాలని సూచించారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741